జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం





రంగారెడ్డి | శుక్రవారం 24 జనవరి 2025 | సంపుటి : 17 | సంచిక : 296 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from: GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

## రెండు రాష్ట్రాల మధ్య
# మళ్లీ జగడం

- తెలుగు రాష్ట్రాల మధ్య నీళ్ల పంచాయతీపై సుప్రీంకోర్టుకు ఏపీ ప్రభుత్వం
- తెలుగు రాష్ట్రాల మధ్య కేంద్రం పెద్దన్న పాత్రను పోషిస్తోంది
- కృష్ణా ట్రిబ్యునల్‌పై సుప్రీంకోర్టులో ఫిబ్రవరి 13న విచారణ జరగనుంది.
- 2023 అక్టోబర్ 23వ తేదీన విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌పై బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది.





## రాహుల్ గాంధీకి అస్వస్థత

- నేడు ఢిల్లీ ఎన్నికల ప్రచారాన్ని రద్దు చేసుకున్న రాహుల్
- వైద్యుల సూచన మేరకు ప్రచారాన్ని రద్దు చేసుకున్నారన్న ఢిల్లీ కాంగ్రెస్ చీఫ్
- రేపు ఎన్నికల ర్యాలీలో పాల్గొంటారని వెల్లడి



## ఏసీబీని రంగంలోకి దించండి నిజాలు నిగ్గు తేల్చండి


- అదానీపై చర్యలకు భయపడుతున్నారనేది నిజం
- చంద్రబాబుపై షర్మిల ఫైర్
- అదానీపై చర్యలకు చంద్రబాబుకు కచ్చితమైన సమాచారం కావాలంట అని షర్మిల ఎద్దేవా
- అమెరికా దర్యాప్తు సంస్థ ఎఫ్బీఐ స్పష్టంగా రిపోర్ట్ ఇచ్చిందని వ్యాఖ్య
- తక్షణమే ఏసీబీని రంగంలోకి దించాలని డిమాండ్

విజయవాడ

గౌతమ్ అదానీపై చర్యలకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కచ్చితమైన సమాచారం కావాలట అని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల విమర్శించారు. సమాచారం ఉంటేనే చర్యలు తీసుకుంటారట అని ఎద్దేవా చేశారు. బాబు గారి మాటలు ఈ దశాబ్దపు అతి పెద్ద జోక్ అని అన్నారు. నాడు ప్రతిపక్షంలో ఉండగా ఏ సమాచారంతో విద్యుత్ - మిగతా3లో

# పెట్టుబడులకు ఆహ్వానం!

- దావోస్‌లో బిజీబిజీగా గడిపిన సీఎం చంద్రబాబు అండ్ టీమ్..
- తన అనుభవ సారాన్నంతా ఒడబోసి.. దావోస్ వేదికపై ఏపీ సీఎం చంద్రబాబు ఉనికిని చాటుకుంటున్నారు
- తనేంటో ప్రూవ్ చేసుకుంటూ ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ని పెంచే ప్రయత్నం చేశారు.
- అంతర్జాతీయ కంపెనీలతోపాటు ప్రవాస భారతీయ పారిశ్రామికవేత్తలతో కూడా సమావేశమవుతున్నారు.
- జన్మభూమి కోసం తోడ్పడాలని ప్రవాసులను కోరారు.



దావోస్

ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచడం, రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా సాగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బృందం పర్యటన విజయవంతంగా ముగిసింది. నాలుగు రోజుల్లో ప్రముఖ సంస్థల అధినేతలు, సీఈవోలు, పలు దేశాల ప్రతినిధులతో చర్చలు జరిపింది ఏపీ ప్రభుత్వం. ఆనాటి ఆ జ్ఞాపకాలెంత మధురం అంటూ 30 ఏళ్ల ఫ్లాష్‌బ్యాక్‌లోకెళ్లారు ఏపీ సీఎం చంద్రబాబు. అంతేకాదు.. సడన్‌గా ప్రజెంట్ టెన్స్‌లోకొచ్చి.. మై ఏపీ.. మై అమరావతి.. మై విజన్.. అనే స్లోగన్‌తో మెరుపుకలల సాకారం కోసం శ్రమిస్తున్నారు. టోటల్‌గా.. మధురస్మృతులు, బంగారు భవితకు సంబంధించి అమూల్యమైన భరోసాలతో పండగలా సాగింది చంద్రబాబు దావోస్ టూర్. దావోస్ పర్యటనలో వేర్వేరు రంగాలకు - మిగతా3లో



## కుంభమేళాలో 10 కోట్లకు పైగా భక్తుల పుణ్యస్నానాలు

- నేడు.. మధ్యాహ్నం వరకు 30 లక్షల మంది పుణ్యస్నానాలు ఆచరించినట్లు వెల్లడి
- మకర సంక్రాంతి రోజున 3.5 కోట్ల భక్తుల పుణ్యస్నాలు
- కుంభమేళాకు 45 కోట్ల మంది భక్తులు వస్తారని ప్రభుత్వం అంచనా

# ఏపీ-సింగపూర్ సంబంధాల బలోపేతం కావాలి

### సింగపూర్ దౌత్యాధికారులతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమావేశం



అమరావతి

సింగపూర్ దౌత్యాధికారులతో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గురువారం సమావేశమయ్యారు. సింగపూర్ కాన్సుల్ జనరల్ ఎడ్గార్ పాంగ్, కాన్సుల్ వైష్ణవి వాసుదేవన్ తో ఆయన భేటీ అయ్యారు. మంగళగిరి క్యాంపు కార్యాలయానికి వచ్చిన వారు.. పవన్ కళ్యాణ్ తో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో ఇరు దేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాలు, ప్రజల సహకార, సంయుక్త అభివృద్ధి, అవకాశాలను అన్వేషించే మార్గాలు తదితర అంశాలపై చర్చించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో భేటీ అనంతరం.. సింగపూర్ దౌత్య కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. తమకు ఘనమైన ఆతిథ్యం ఇచ్చినందుకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని పేర్కొంది.సింగపూర్-ఆంధ్రప్రదేశ్ మధ్య సుదీర్ఘ మైత్రి ఉందని పేర్కొంది. ఏపీ-సింగపూర్ సంబంధాల బలోపేతం దిశగా ఈ భేటీ జరగడం అభినందనీయమని సింగపూర్ కాన్సుల్ జనరల్ ఎడ్గార్ పాంగ్ తెలిపారు.



## రాజీ లేని నేతాజీ

- అభివృద్ధి చెందిన భారతదేశం కోసం ప్రజలు ఐక్యంగా ఉండాలి
- దేశాన్ని బలహీనపరిచేందుకు, ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నిస్తున్న శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలి సుభాష్ చంద్రబోస్ జయంతిని దేశవ్యాప్తంగా పరాక్రమ్ దివస్‌గా కూడా పిలుస్తారు
- భారతదేశ స్వాతంత్ర్యానికి ముఖ్యమైన కృషి చేసిన సుభాష్ చంద్రబోస్ జీవితం, వారసత్వం వేడుకగా దీనిని జరుపుకుంటారు.
- అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడానికి మనమందరం మన సౌకర్యాల నుండి బయటపడాలి

# కమలం... ఎవరి పరం


- పురందేశ్వరి స్థానంలో మరొకరికి అవకాశం కల్పిస్తారని ప్రచారం
- బీజేపీ అధ్యక్ష పీఠంపై కన్నేసిన వారిలో విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే, మాజీ కేంద్ర మంత్రి సుజనా చౌదరి, ప్రస్తుతం ఏపీ క్యాబినెట్‌లో ఉన్న సత్యకుమార్ యాదవ్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి.
- పీ బీజేపీ అధ్యక్ష పదవి కోసం సుజనా చౌదరి కొన్ని రోజులుగా ప్రయత్నాలు




విజయవాడ

ఏపీ బీజేపీలో జిల్లా అధ్యక్షుల ఎంపిక పూర్తి కావడంతో రాష్ట్ర పార్టీ బాధ్యతలు ఎవరికి దక్కుతాయనే దానిపై విస్తృతంగా చర్చ జరుగుతోంది. పురందేశ్వరి స్థానంలో మరొకరికి అవకాశం కల్పిస్తారని ప్రచారం జరుగుతున్నా ఆమెను కొనసాగించ అవకాశాలు లేకపోలేదని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి.బీజేపీ అధ్యక్ష పీఠంపై కన్నేసిన వారిలో విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే, మాజీ కేంద్ర మంత్రి సుజనా చౌదరి, ప్రస్తుతం ఏపీ క్యాబినెట్‌లో ఉన్న సత్యకుమార్ యాదవ్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఏపీ బీజేపీ అధ్యక్ష పదవి కోసం సుజనా చౌదరి కొన్ని రోజులుగా ప్రయత్నాలు చేస్తున్నారు. కేంద్ర మంత్రిగా పనిచేసిన సుజనా చౌదరి విజయవాడ ఎంపీగా - మిగతా3లో

# రెండు రాష్ట్రాల మధ్య మళ్లీ జగడం



**ఢిల్లీ:** తెలుగు రాష్ట్రాల మధ్య నదీజలాల పంపిణీపై వివాదాలు తలెత్తుతూనే ఉన్నాయి. ప్రధానంగా కృష్ణా నది జలాల వాటాపై ఇబ్బందులు ఎక్కువగానే ఉన్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య కేంద్రం పెద్దన్న పాత్రను పోషిస్తోంది. అయితే జల జగడంపై మరోసారి సుప్రీంకోర్టు తలుపును ఏపీ ప్రభుత్వం తట్టింది. కృష్ణా ట్రిబ్యునల్‌పై సుప్రీంకోర్టులో ఫిబ్రవరి 13న విచారణ జరగనుంది. కృష్ణా ట్రైబ్యునల్ నీటి పంపకాల వ్యవహారంపై సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వం మెన్షన్ చేసింది. ట్రైబ్యునల్ ముందు దాఖలైన రెండు రిఫరెన్స్‌ల విచారణ వ్యవహారంపై సుప్రీంకోర్టును ఏపీ ప్రభుత్వం ఆశ్రయించింది. 2023 అక్టోబర్ 23వ తేదీన విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌పై బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది.

విభజన చట్టం ప్రకారం నీటి వాటాల పంపకంపై రెండు రిఫరెన్స్‌లను ట్రైబ్యునల్‌లో రెండు తెలుగు రాష్ట్రాలు దాఖలు చేశాయి. మహారాష్ట్ర, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ మధ్య నీటి పంపకాలు చేస్తూ... ఇప్పటికే బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ తీర్పు వెలువరించింది. 2014లో రాష్ట్ర విభజన తర్వాత తలెత్తిన కృష్ణా నదీ నీటి పంపకాలపై ట్రైబ్యునల్‌ను తెలంగాణ ప్రభుత్వం ఆశ్రయించింది. కృష్ణానది తమ భూభాగంలోనే ఎక్కువ ప్రవహిస్తుంది కాబట్టి... రాష్ట్ర విభజన చట్టం ప్రకారం తమకు 70 శాతం నీటి వాటా ఉండాలని... లేనిపక్షంలో రెండు రాష్ట్రాలకు 50 శాతం చొప్పున నీటిని పంపిణీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది. ఈ వ్యవహారంపై ట్రైబ్యునల్ తేల్చక ముందే... 2023 అక్టోబర్ 10న కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం ఏపీ, తెలంగాణ మధ్యనే నీటి పంపకాలను తేల్చాలని, దానిపైనే విచారణ చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ... సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వం పిటిషన్‌ను దాఖలు చేసింది. తమ ముందు ఉన్న రెండు రిఫరెన్స్‌లలో... 2023లో కేంద్రం విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ రిఫరెన్స్ పైనే ముందుగా విచారణ చేపడుతామని ఈనెల 16న కృష్ణా ట్రైబ్యునల్ తేల్చి చెప్పింది. ట్రైబ్యునల్ తీసుకున్న నిర్ణయాన్ని సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వం ప్రస్తావించింది. ఫిబ్రవరి 19న ట్రైబ్యునల్ రెండు రిఫరెన్స్‌లనే విచారణకు తీసుకుంటామని చెప్పిన విషయాన్నిసుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లింది. తమ పిటిషన్‌పై త్వరగా విచారణ చేపట్టాలని ఏపీ న్యాయవాదులు కోరారు. ఏపీ ప్రభుత్వం ప్రస్తావనను పరిగణనలోకి జస్టిస్ సూర్యకాంత్ , జస్టిస్ కోటేశ్వర్ సింగ్‌ల ధర్మాసనం తీసుకుంది. ఫిబ్రవరి 13న మధ్యాహ్నం 2గంటలకు తదుపరి విచారణను చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు ప్రకటించింది

# రాజీ లేని నేతాజీ



**న్యూఢిల్లీ :** తాజీ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా పరాక్రమ్ దివస్ నిర్వహిస్తున్నారు. సుభాస్ చంద్రబోస్ జయంతి సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ గురువారం ఆయనకు నివాళులర్పించారు. అభివృద్ధి చెందిన భారతదేశం కోసం ప్రజలు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. దేశాన్ని బలహీనపరిచేందుకు, ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నిస్తున్న శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలని సూచించారు. సుభాష్ చంద్రబోస్ జయంతిని దేశవ్యాప్తంగా పరాక్రమ్ దివస్‌గా కూడా పిలుస్తారు. భారతదేశ స్వాతంత్ర్యానికి ముఖ్యమైన కృషి చేసిన సుభాష్ చంద్రబోస్ జీవితం, వారసత్వం వేడుకగా దీనిని జరుపు కుంటారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా, దేశం మొత్తం ఆయనను గౌరవప్రదంగా స్మరించుకుంటుంది. నేతాజీకి గౌరవపూర్వకంగా నివాళులర్పిస్తున్నానని ప్రధాని మోదీ అన్నారు. నేతాజీని స్మరించుకుంటూ ప్రధాన మంత్రి, "ఆయన ఎప్పుడూ సుఖవంతమైన జీవితంలో చిక్కుకోలేదు. అదేవిధంగా, అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడానికి మనమందరం మన సౌకర్యాల నుండి బయటపడాలి. ప్రపంచ స్థాయిలో మనల్ని మనం అత్యుత్తమంగా తీర్చిదిద్దు కోవాలి. దేశప్రజలు శ్రేష్ఠతను ఎన్నుకోవాలి. పాండిత్యంపై దృష్టి పెట్టాలి. దేశంలోని స్వరాజ్య సాధన కోసం బోస్ పూర్తిగా దృష్టి కేంద్రీకరించారని, ఇందుకోసం వివిధ వర్గాల ప్రజలు ఆయనతో ఐక్యమయ్యారని చెప్పారు. ఇప్పుడు మనం అభివృద్ధి చెందిన భారతదేశం కోసం ఐక్యంగా ఉండాలని ప్రధాని మోదీ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. భారతదేశ ఐక్యత కోసం ప్రజలు బోస్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని నరేంద్ర మోదీ అన్నారు. దేశాన్ని నిర్వీర్యం చేసి ఐక్యతను విచ్ఛిన్నం చేయాలనుకునే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. తొలిసారిగా త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించిన నేల అండమాన్. ఇక్కడే తొలిసారి నేతాజీ త్రివర్ణ పతాకం ఎగరేశారని తెలిపారు ప్రధాని మోదీ. ఇవాళ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా..పరాక్రమ్ దివస్‌గా జరుపుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా అండమాన్ దీవులకు బోస్ పేరు పెట్టడం, ఇండియా గేట్ వద్ద ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం, ఆయన జయంతిని 'పరాక్రమ్ దివస్'గా జరుపుకోవడం తదితర కార్యక్రమాలను ఆయన ప్రభుత్వ హయాంలో ప్రధాని ప్రస్తావించారు. భారతదేశ వారసత్వం గురించి బోస్ గర్వపడుతున్నారని ఆయన అన్నారు.నేతాజీ జయంతి సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలో వివిధ పాఠశాలలకు చెంది విద్యార్థులతో ప్రధాని మోదీ ముచ్చటించారు. నేతాజీ గొప్పతనం గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ నేతాజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఓల్డ్ పార్లమెంట్ హౌస్ సెంట్రల్ హాల్‌లో వివిధ పాఠశాల విద్యార్థులతో ప్రధాని నరేంద్ర మోదీ సమావేశమై దేశ భవిష్యత్తు గురించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రధాని మోదీ విద్యార్థులతో సమావేశమైన 3.27 నిమిషాల వీడియోను కూడా పంచుకున్నారు. ఈ సందర్భంగా, 2047 నాటికి మీ లక్ష్యం ఏమిటని ప్రధాని మోదీ విద్యార్థులను అడిగారు. దానిపై పిల్లలు దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలని చెప్పారు. 2047 నాటికి మా తరం పూర్తిగా సిద్ధమవుతుందని పిల్లలు చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చి 100 ఏళ్లు పూర్తవుతా యన్నారు. అక్కడికి వచ్చిన విద్యార్థినులతో సంభాషిస్తున్న సందర్భంగా ప్రధాని మోదీ ఉదయం వారు ఇంటి నుంచి ఎన్ని గంటలకు బయలుదేరి ఇక్కడికి వచ్చారని అడిగారు. లంచ్ బాక్స్ తీసుకురాలేదా అని, కార్యక్రమం తర్వాత భోజనం ఎలాగా అంటూ ప్రధాని మోదీ నవ్వుతూ పలకరించారు. ఈ రోజు ఎందుకు ప్రత్యేకమైన రోజు అని బాలికలను ప్రధాని మోదీ ప్రశ్నించారు. ఆయన ఎక్కడ జన్మించారని ప్రధాని ఆరా తీశారు. నేతాజీ ఒడిశాలోని కటక్‌లో పుట్టారని విద్యార్థినులు తెలిపారు. ఒడిశాలోని కటక్‌లో ఓ పెద్ద ఫంక్షన్ జరుగుతోందని మోదీ స్వయంగా చెప్పారు. "తుమ్ ముఝే ఖూన్ దో, మైన్ తుమ్హే ఆజాదీ దూంగా!" "నాకు రక్తం ఇవ్వండి, నేను మీకు స్వేచ్ఛ ఇస్తాను" అనే బోస్ నినాదం గురించి ఆయన విద్యార్థులతో మాట్లాడారు. ప్రధానమంత్రి సూర్యోదయ యోజన గురించి విద్యార్థులకు వివరించారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని 2021లో ప్రతి సంవత్సరం జనవరి 23న శౌర్య దినోత్సవంగా జరుపుకోవాలని కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రకటించింది.

## భాగమతి నుంచి బాలాసోర్ వరకు..

# దేశాన్ని కుదిపేసిన రైలు ప్రమాదాలు ఇవే!




గత కొంతకాలంగా రైలు ప్రమాదాలు ప్రయాణికులను కలవరానికి గురి చేస్తున్నాయి. గత కొద్దిరోజులుగా రైళ్లు పట్టాలు తప్పడం.. మంటలు చెలరేగడం వంటి ఘటనలు చోటు చేసుకుంటున్న విషయం తెలిసిందే. అయితే, బుధవారం ఉత్తరప్రదేశ్‌లోని లక్నో నుంచి మహారాష్ట్రలోని ముంబయికి వెళ్తున్న పుష్పక్ ఎక్స్‌ప్రెస్ రైలు జల్గావ్ సమీపంలో ప్రమాదానికి గురైంది. రైలు పచోరా పర్ధాడే స్టేషన్ సమయంలో మంటలు చెలరేగాయని ప్రచారం జరిగింది.

ఆ తర్వాత పలువురు ప్రయాణికులు రైలు నుంచి దూకేశారు. ఓ వైపు రైలు వెళ్తున్న సమయంలోనే కొందరు ప్రయాణికులు దూకడంతో పక్క ట్రాక్‌పై నుంచి వెళ్తున్న కర్నాటక ఎక్స్‌ప్రెస్ వెళ్లడంతో ఢీకొనడంతో పలువురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో దాదాపు 13 మంది వరకు దుర్మరణం పాలవగా.. పలువురు గాయపడ్డారు. గతంలోనూ పలు ఘోర రైలు ప్రమాదాలు జరిగిన విషయం తెలిసిందే. గత కొన్ని సంవత్సరాల్లో జరిగిన రైలు ప్రమాదాలను ఒకసారి పరిశీలిద్దాం..!

6 జూన్ 1981 రోజున బిహార్‌లో ఘోర రైలు ప్రమాదం జరిగింది. రైలు వంతెన దాటుతుండగా భాగమతి నదిలో పడిపోయింది. ఈ ప్రమాదంలో 750 మంది దుర్మరణం చెందారు.

20 ఆగస్టు 1995 రోజున ఫిరోజాబాద్ సమీపంలో కాళింది ఎక్స్‌ప్రెస్‌ను పురుషోత్తం ఎక్స్‌ప్రెస్ ఢీ కొట్టింది. ఈ ఘటనలో 305 మంది ప్రయాణికులు చనిపోయారు.

26 నవంబర్ 1998 రోజున జమ్మూతావి ఎక్స్‌ప్రెస్ రైలు పంజాబ్‌లోని ఖన్నా వద్ద పట్టాలు తప్పి ఫ్రాంటియర్ గోల్డెన్ టెంపుల్ మెయిల్ మూడు కోచ్‌లను ఢీకొట్టింది. ఈ ఘటనలో 212 మంది మృతి చెందారు.

2 ఆగస్టు 1999 రోజున కతిహార్ డివిజన్‌లోని గైసల్ రైల్వే స్టేషన్‌లో బ్రహ్మపుత్ర మెయిల్.. స్టేషనరీ అవధ్ అస్సాం ఎక్స్‌ప్రెస్‌ను ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో 285 మంది మృతి చెందగా, 300 మంది గాయపడ్డారు.

20 నవంబర్ 2016 రోజున ఇండోర్ రాజేంద్ర నగర్ ఎక్స్‌ప్రెస్ 14 కోచ్‌లు పుఖ్రాయన్ వద్ద పట్టాలు తప్పింది. ఈ ఘోర ప్రమాదంలో 152 మంది ప్రాణాలు కోల్పోయారు. 260 మంది గాయపడ్డారు.

9 నవంబర్ 2002న రఫీగంజ్ వద్ద ధావే నదిపై వంతెనపై హౌరా రాజధాని ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పిన ఘటనలో 140 మంది చనిపోయారు.

23 డిసెంబర్ 1964 రోజున తుఫాను కారణంగా రామేశ్వరం వద్ద పంబన్ ధనుష్కోడి ప్యాసింజర్ రైలు కొట్టుకుపోవడంతో 126 మంది ప్రయాణికులు మరణించారు.

28 మే 2010న ముంబయికి వెళ్తున్న రైలు ఝర్‌గ్రామ్ సమీపంలో పట్టాలు తప్పింది. అదే సమయంలో ఎదురుగా వస్తున్న గూడ్స్ రైలు ఢీకొట్టడంతో 148 మంది చనిపోయారు.

13 జనవరి 2022 రోజున పశ్చిమ బెంగాల్లోని జాల్పాయ్‌గురిలోని దోమోహని వద్ద రైలు ప్రమాదం చోటు చేసుకుంది. గౌహతి-బికనీర్ రైలు ఐదు నుంచి ఆరుకోచ్‌లు పట్టాలు తప్పడంతో తొమ్మిది మంది చనిపోయారు.

2 జూన్ 2023 రోజున ఒడిశాలోని బాలాసోర్ వద్ద ఘోర ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. బెంగళూరు-హౌరా సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, షాలిమార్-చెన్నై సెంట్రల్ కోరమండల్ ఎక్స్‌ప్రెస్, గూడ్స్ రైళ్లు ప్రమాదం బారినపడ్డాయి. ఈ ఘటనలో 233 మంది మృతి చెందగా.. 900 మందికిపైగా గాయపడ్డారు. స్వాతంత్ర్యం జరిగిన అత్యంత ఘోర రైలు ప్రమాదాల్లో ఒకటి.

29 అక్టోబర్ 2023 రోజున ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం జిల్లాలో ఘోర రైలు ప్రమాదం జరిగింది. కొత్తవలస స్టేషన్ సమీపంలో రెండు ప్యాసింజర్ రైళ్లు ఢీకొన్నాయి. ఈ ఘటనలో 14 మంది మృతి చెందగా, 50 మంది గాయపడ్డారు.

17 జూన్ 2024 రోజున జూన్ 17న, పశ్చిమ బెంగాల్లోని డార్జిలింగ్ జిల్లాలోని రంగపాణి రైల్వే స్టేషన్ సమీపంలో కాంచనజంగా ఎక్స్‌ప్రెస్‌ను గూడ్స్ రైలు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 10 మంది మృతి చెందారు. సిగ్నల్ వ్యవస్థలో లోపం ఇతర కారణాలతో ప్రమాదం జరిగినట్లు విచారణలో తేలింది.

## రాహుల్ గాంధీకి అస్వస్థత



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అస్వస్థతకు గురయ్యారు. అనారోగ్య కారణాలతో ఆయన నేడు ఢిల్లీ ఎన్నికల ప్రచారాన్ని కూడా రద్దు చేసుకున్నారు. ఢిల్లీలోని ముస్తఫాబాద్ లో రాహుల్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించాల్సి ఉంది. అయితే వైద్యుల సూచనల మేరకు రాహుల్ ఎన్నికల ప్రచారాన్ని రద్దు చేసుకున్నారని కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్ తెలిపారు. రేపు షెడ్యూల్ ప్రకారం మాదిపూర్ లో ఎన్నికల ర్యాలీ జరుగుతుందని చెప్పారు. భారీ బహిరంగసభలో ఆయన ప్రసంగించే అవకాశం ఉందని తెలిపారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో తాము ఏ పార్టీకి మద్దతు ఇవ్వడం లేదని... ఒంటరిగానే పోటీ చేస్తున్నామని చెప్పారు. రిపబ్లిక్ డే తర్వాత రాహుల్, ప్రియాంక సహా ఇతర నేతలు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేస్తారని తెలిపారు.

## ముంబై పాఠశాలకు బాంబు బెదిరింపులు



దేశ ఆర్థిక రాజధాని ముంబైలోని ఓ పాఠశాలకు బాంబు బెదిరింపులు కలకలం రేపాయి. నగరంలోని జోగేశ్వరి – ఓషివారా ప్రాంతంలో గల పాఠశాల ఆవరణలో బాంబు పెట్టామంటూ ఇవాళ బెదిరింపు మెయిల్ వచ్చింది. బెదిరింపు మెయిల్‌తో వెంటనే అప్రమత్తమైన పాఠశాల యాజమాన్యం పోలీసులకు సమాచారం అందించింది. రంగంలోకి దిగిన పోలీసులు బాంబ్ స్క్వాడ్ డాగ్ స్క్వాడ్ బృందంతో పాఠశాలకు చేరుకుని విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. అయితే, ఈ సోదాల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. బెదిరింపు మెయిల్‌ను పంపిన వ్యక్తి అందులో అఫ్జల్ గ్యాంగ్ పేరును ప్రస్తావించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.

## కుంభమేళాలో 10 కోట్లకు పైగా భక్తుల పుణ్యస్నానాలు



ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌లో జరుగుతోన్న కుంభమేళాలో ఇప్పటి వరకు 10 కోట్లమంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. ప్రపంచ అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుకకు దేశవిదేశాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు. ఈ మేరకు యూపీ ప్రభుత్వం ప్రకటించింది. గురువారం మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగిన పుణ్యస్నానాలపై ప్రభుత్వం ప్రకటనను విడుదల చేసింది. గురువారం రోజున మధ్యాహ్నం వరకు 30 లక్షల మంది పుణ్యస్నానాలు ఆచరించినట్లు తెలిపింది. మకర సంక్రాంతి రోజు దాదాపు 3.5 కోట్ల మంది త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారని, 1.7 కోట్ల మంది పౌష్ పౌర్ణిమ వేడుకల్లో పాల్గొన్నట్లు తెలిపింది. పండుగల వేళల్లో భక్తులు భారీగా తరలి వస్తుండటంతో పుణ్యస్నానాలు ఆచరించే ప్రదేశంలో భక్తుల సంఖ్యపై ప్రభుత్వం పరిమితులు విధించింది. మిగిలిన రోజుల్లో ఎలాంటి ఆంక్షలు అమల్లో ఉండవని వెల్లడించింది. కుంభమేళాకు ఈసారి 45 కోట్ల మంది భక్తులు వస్తారని ప్రభుత్వం అంచనా వేసింది. ఇప్పటి వరకు 10 కోట్లకు పైగా భక్తులు వచ్చారు. జనవరి 13న ప్రారంభమైన కుంభమేళా ఫిబ్రవరి 26 వరకు జరగనుంది.

## ఐఫోన్ పర్ఫార్మెన్స్‌లో సమస్యలు.. యాపిల్ సంస్థకు కేంద్రం నోటీసులు



**న్యూఢిల్లీ:** యాపిల్ సంస్థకు ఇవాళ కేంద్రం నోటీసులు ఇచ్చింది. వినియోగదారుల రక్షణకు చెందిన సీసీపీఏ ఆ నోటీసుల్ని రిలీజ్ చేసినట్లు కేంద్ర వినియోగ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. ఐఓఎస్ 18ం సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ వల్ల.. ఐఫోన్లలో సమస్యలు వస్తున్నాయని, దీనిపై వివరణ ఇవ్వాలని కోరుతూ కేంద్ర అథారిటీ యాపిల్ సంస్థకు నోటీసులు జారీ చేసింది. వినియోగదారుల ఫిర్యాదులను పరిశీలించిన తర్వాత.. సీసీపీఏ ద్వారా యాపిల్ సంస్థకు తమ శాఖ నోటీసులు ఇచ్చినట్లు మంత్రి చెప్పారు. తన సోషల్ మీడియా పోస్టులో మంత్రి ఈ విషయాన్ని వెల్లడించారు. సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ వల్ల ఉత్పన్నం అవుతున్న టెక్నికల్ సమస్యల గురించి యాపిల్ సంస్థ వివరణ ఇవ్వాల్సి ఉంటుంది. ఐఫోన్ల పర్ఫార్మెన్స్‌పై నేషనల్ కన్స్యూమర్ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదులు అందినట్లు మంత్రి చెప్పారు. తాజా నోటీసులతో భారత్‌లో వ్యాపారాలు నిర్వహిస్తున్న మేటి టెక్నాలజీ సంస్థలపై ప్రభుత్వం నిఘా పెట్టినట్లు అంచనా వేస్తున్నారు.

# పెట్టుబడులకు ఆహ్వానం!

-మొదటిపేజీ తరువాయి

చెందిన దాదాపు 15 వాణిజ్య సంస్థల అధిపతులతో ఏపీ సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ఏపీలో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను వివరించారు. రాష్ట్రానికి వచ్చి అనుకూలతలను ప్రత్యక్షంగా పరిశీలించాలని ఆహ్వానించారు. దీంతో పలు ప్రముఖ సంస్థలు రాష్ట్రంలో తమ ప్రాజెక్టులను నెలకొల్పేందుకు ఆసక్తి కనబరిచాయి.

దావోస్ పర్యటనలో స్విస్‌మెన్, ఓర్లికాన్, ఆంగ్స్ట్ ఫిస్టర్, స్విస్ టెక్స్‌టైల్స్ సీఈవోలతో సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు. సీఐఐ ప్రత్యేక సెషన్‌లో గ్రీన్ ఇండస్ట్రియలైజేషన్‌పై ప్రసంగించారు. రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌కు గ్లోబల్ హబ్‌గా మార్చబోతున్నామన్నారు. సిస్కో, ఎల్జీ కెమ్ , కార్ల్స్‌బెర్గ్ గ్రూప్, ఆర్సెల్లార్ మిట్టల్ ప్రాజెక్టు, వెల్‌స్పన్ వెల్‌స్పన్ చైర్మన్ బీకే గోయింకాతో పెట్టుబడులపై చంద్రబాబు బృందం చర్చలు జరిపింది. సర్వర్ల కోసం సొంత చిప్‌లను రూపొందిస్తున్న గూగుల్ విశాఖలో డిజైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్‌ను కోరారు.

అలాగే, మలేషియాకు చెందిన ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్



కంపెనీ పెట్రోనాస్ ప్రెసిడెంట్, గ్రూప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ముహమ్మద్ తౌఫిక్‌తోనూ సీఎం చంద్రబాబు చర్చలు జరిపారు. పెప్సీకో ఇంటర్నేషనల్ బెవరేజస్ సీఈవో యూజీన్ విల్లెంసెన్, పెప్సీకో ఫౌండేషన్ చైర్మన్ స్టీఫెన్ కెహూతో భేటీ అయ్యారు. బహ్రెయిన్ ప్రైమ్ మినిస్టర్ కార్యాలయం ప్రతినిధి హమద్ అల్ మహ్మూద్, ముంతాలకత్ సీఈవో అబ్దుల్లా బిన్ ఖలీఫా అల్ ఖలీఫాతో సమావేశమై రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పాలసీలను వివరించారు.

ఆంధ్రప్రదేశ్‌ను ఆరోగ్య, విద్య, ఆవిష్కరణల కేంద్రంగా మార్చేందుకు సహకరించాలని మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకులు, బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ ఫౌండర్ బిల్ గేట్స్‌ను సీఎం చంద్రబాబు కోరారు. ఫుడ్, హోమ్ కేర్, బ్యూటీ, పర్సనల్ కేర్ సంబంధిత ఉత్పత్తులకు పేరున్న సంస్థ యూనిలీవర్ చీఫ్ సప్లై చైన్ ఆఫీసర్ విల్లెం ఉజ్జెన్‌తో చర్చలు జరిపారు. ఏపీలో రూ. 330 కోట్లతో పామాయిల్ ఇండస్ట్రీ ఏర్పాటు చేయాలని భావిస్తున్న యూనిలీవర్‌ను బ్యూటీ పోర్ట్‌ఫోలియోకు సంబంధించి టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు విశాఖపట్నం అనుకూలంగా ఉంటుందన్నారు. దావోస్‌లో కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్‌తో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏపీకి త్వరలోనే గుడ్‌న్యూస్ వస్తుందన్నారు. విశాఖ లాంటి నగరాల్లో కార్యకలాపాలు ప్రారంభించాలని.. అలాగే విజయవాడ, తిరుపతిలోనూ సౌకర్యాలు ఉన్నాయన్నారు. ఐటీ మంత్రి నారా లోకేష్ ముఖ్యమంత్రికి వెన్నుదన్నుగా ఉంటూ పారిశ్రామికవేత్తలతో వరుస భేటీలు నిర్వహిస్తున్నారు. ఒకేరోజు.. హిటాచీ ఇండియా ఎండీ భరత్ కౌశల్‌తో, %ఔబిజూా% గ్లోబల్ చైర్మన్ జాన్ డ్రూతో, %ఔజుఖీ% హెల్త్ కేర్ హెడ్ శ్యామ్ బిషన్‌తో, టెమాసెక్ హోల్డింగ్స్ ఇండియా హెడ్ రవి లాంబాతో వన్‌టువన్ మీటింగ్స్‌లో పాల్గొన్నారు లోకేష్. ఆంధ్రప్రదేశ్‌లోని డేటా సెంటర్లలో పెట్టుబడులు పెట్టాలని, విశాఖ, తిరుపతిలో కమర్షియల్ స్పేస్ ఏర్పాటు చేయాలని కోరారు.

# ఏసీబీని రంగంలోకి దించండి.. నిజాలు నిగ్గు తేల్చండి


-మొదటిపేజీ తరువాయి

ఒప్పందాలపై కోర్టుకి వెళ్ళారు? అదానీతో చేసుకున్న ఒప్పందాల్లో అవినీతి దాగి ఉందని ఎందుకు అన్నారు? అదానీ పవర్ ఎక్కువ రేటు పెట్టి కొనడంతో రాష్ట్ర ప్రజలపై లక్ష కోట్ల రూపాయలు భారం పడిందని ఎందుకు చెప్పారు? తాడేపల్లి ప్యాలెస్ వేదికగా రాష్ట్రాన్ని అదానీకి దోచి పెడుతున్నారు అని ఎందుకు ఆరోపణలు చేశారు? అని ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుపై మరోసారి విరుచుకుపడ్డారు ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి గురువారం మీడియాతో మాట్లాడుతూ... "అదానీపై చర్యలకు తీసుకునేందుకు చంద్రబాబుకు కచ్చితమైన సమాచారం కావాట.. సమాచారం ఉంటే చర్యలు తీసుకుంటారట. బాబు మాటలు ఈ దశాబ్ధపు అతి పెద్ద జోక్" అంటూ వ్యాఖ్యలు చేశారు. నాడు ప్రతిపక్షంలో ఉండగా ఏ సమాచారంతో విద్యుత్ ఒప్పందాలపై కోర్టుకు వెళ్ళారని ప్రశ్నించారు. అదానీతో చేసుకున్న ఒప్పందాల్లో అవినీతి దాగి ఉందని ఎందుకు అన్నారని అడిగారు.

అదానీ పవర్ ఎక్కువ రేటు పెట్టి కొనడంతో రాష్ట్ర ప్రజలపై లక్ష కోట్ల రూపాయలు భారం పడిందని ఎందుకు చెప్పారని.. తాడేపల్లి ప్యాలెస్ వేదికగా రాష్ట్రాన్ని అదానీకి దోచి పెడుతున్నారు అని ఎందుకు ఆరోపణలు చేశారంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రతిపక్షంలో ఉండగా అదానీ మీకు శత్రువని.. అధికార పక్షంగా అదే అదానీ మిత్రుడయ్యారని విమర్శించారు. గత ప్రభుత్వం సెకీతో చేసుకున్న ఒప్పందంలో అవినీతి జరిగిందని ఆరోపించారు. అదానీ పవర్ తో చేసుకున్న అగ్రిమెంట్ వెనుక స్వయంగా మాజీ ముఖ్యమంత్రి రూ.17వందల కోట్లు ముడుపులు తీసుకున్నారని అమెరికన్






దర్యాప్తు సంస్థ ఎఫ్‌బీఐ స్పష్టంగా రిపోర్ట్ ఇచ్చిందన్నారు. అమెరికన్ కోర్టుల్లో అదానీపై కేసులు కూడా పెట్టారని తెలిపారు. ఇంత తతంగం నడుస్తుంటే, అన్ని ఆధారాలు కళ్ళముందు కనిపిస్తుంటే, అదానీ మోసానికి రాష్ట్రమే అడ్డాగా మారితే, మాజీ ముఖ్యమంత్రి నేరుగా అవినీతిలో భాగంగా ఉంటే, కచ్చిత సమాచారం కావాలని చంద్రబాబు గారు అడగటం రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నట్లే అంటూ మండిపడ్డారు. అధికారం దగ్గర పెట్టుకుని నిజాలు నిగ్గు తేల్చాల్సిన బాధ్యతను మరిచారన్నారు. కనీసం ఒప్పందాల్లో ఏం జరిగిందో తేల్చడానికి ఏసీబీని కూడా రంగంలోకి దించకపోవడం అదానీని కాపాడుతున్నారు అనే దానికి నిదర్శనమన్నారు. అదానీపై చర్యలకు భయపడుతున్నారు అనేది నిజమన్నారు. ప్రధాని మోదీ డైరెక్షన్‌లో విషయాన్ని పక్కదారి పట్టించారనేది వాస్తవమన్నారు. "అదానీతో మీకు కూడా రహస్య అజెండా లేకపోతే, రాష్ట్ర ప్రజల శ్రేయస్సు మీకు ముఖ్యం అనుకుంటే, లక్ష కోట్ల రూపాయలు భారం పడే అదానీ విద్యుత్ ఒప్పందాలను వెంటనే రద్దు చేయండి. అదానీ వ్యవహారంపై ఏసీబీని రంగంలోకి దించండి. నిజానిజాలు ఏంటో నిగ్గు తేల్చండి" అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబును కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందని వైఎస్ షర్మిలా రెడ్డి పేర్కొన్నారు.

# అమరావతి నిర్మాణంపై కూటమి ఫోకస్

**విజయవాడ :** అమరావతి రాజధాని నిర్మాణం పై కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది. కేంద్ర ప్రభుత్వం సైతం ప్రత్యేకంగా దృష్టి సారించింది. నిధుల విడుదలకు ముందుకు వచ్చింది. బడ్జెట్లో 15 వేల కోట్ల రూపాయల సాయం ప్రకటించింది. ప్రపంచ బ్యాంకు తోపాటు ఏసియన్ డెవలప్మెంట్ బ్యాంకు ద్వారా ఈ నిధులు అందించేందుకు నిర్ణయించింది. తొలి విడతగా మూడు వేల కోట్లు విడుదలకు ప్రపంచ బ్యాంకు అంగీకరిస్తూ లేఖ రాసింది. మరి కొద్ది రోజుల్లో పనుల ప్రారంభానికి అన్ని రకాల కసరత్తు చేస్తోంది కూటమి ప్రభుత్వం. సరిగ్గా ఇటువంటి సమయంలోనే హడ్కో ఇవాళ అమరావతి రాజధాని నిర్మాణానికి రుణం మంజూరు విషయమై కీలక నిర్ణయం తీసుకుంది. హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ( హడ్కో) ఈరోజు ముంబైలో సమావేశం అయింది. సంబంధిత బోర్డు సమావేశంలో అమరావతికి 11 వేల కోట్ల రూపాయల రుణం మంజూరు చేయాలని డిసైడ్ అయ్యింది. సంప్రదింపులు తర్వాత హడ్కో రుణం ఇచ్చేందుకు ముందుకు వచ్చినట్లు మంత్రి నారాయణ ప్రకటించారు.

అమరావతి రాజధాని నిర్మాణం ఎక్కడ నిలిచిపోయిందో.. అక్కడి నుంచి ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇంకోవైపు భారీగా నిధులు సమకూరుతున్నాయి. ప్రపంచ బ్యాంకుతో పాటు ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంక్ కేంద్ర ప్రభుత్వ గ్యారంటీతో 15 వేల కోట్ల రుణం ఇచ్చేందుకు అంగీకరించాయి. రాజధాని ప్రాంతంలో పర్యటించిన ప్రపంచ బ్యాంకు బృందం ప్రతినిధులు స్థానికంగా ఉన్న పరిస్థితులను అధ్యయనం చేశాయి. రుణం ఇచ్చేందుకు అంగీకారం తెలిపాయి. ప్రపంచ బ్యాంకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో.. మిగతా ఆర్థిక సంస్థలు సైతం సాయం ఇచ్చేందుకు ముందుకు వస్తున్నాయి.గత అనుభవాల దృష్ట్యా.. వీలైనంత త్వరగా అమరావతి రాజధాని నిర్మాణ పనులు పూర్తి చేయాలని కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. కేంద్ర ప్రభుత్వం సైతం రోడ్డు, రైల్వే ప్రాజెక్టులను మంజూరు చేసింది. అమరావతి తో అనుసంధానిస్తూ కీలక ప్రాజెక్టుల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఒకవైపు అమరావతి రాజధాని నిర్మాణ పనులతో పాటు.. కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులను సైతం పూర్తి చేయాలని నిర్ణయించింది. ఏకకాలంలో పనులు పూర్తి



చేయడం ద్వారా వీలైనంత త్వరగా అమరావతి రాజధాని ఏపీ ప్రజలకు అందుబాటులోకి రానుంది.ప్రైవేటు సంస్థలు సైతం అమరావతిలోప్రైవేటు సంస్థల ఏర్పాటు సైతం చురుగ్గా చేపట్టాలని ప్రభుత్వం సంకల్పంతో ఉంది. గతంలో చాలా సంస్థలు తమ కార్యకలాపాలను మొదలు పెట్టేందుకు సిద్ధపడ్డాయి. కానీ అప్పట్లో వైసీపీ సర్కార్ అమరావతి రాజధాని నిర్మాణాన్ని నిలిపివేయడంతో వెనక్కి తగ్గాయి. ఇప్పుడు కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి రాజధాని నిర్మాణ పనులకు అడుగులు పడుతున్నాయి. దీంతో సదరు సంస్థలు సైతం తమకు కేటాయించిన స్థలాల్లో నిర్మాణాలు చేపట్టేందుకు సిద్ధపడుతున్నాయి. మొత్తానికైతే అమరావతి రాజధానికి ఒక మహర్దశ వచ్చినట్టే.

అమరావతి మినహా.. రిజిస్ట్రేషన్లు పెంపు

ఏపీలో ఫిబ్రవరి 1 నుంచి భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచుతున్నట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఛార్జీల పెంపుపై ప్రభుత్వం కసరత్తు ప్రారంభించినట్లు తెలుస్తోంది.ఏపీలో ఫిబ్రవరి 1 నుంచి భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచుతున్నట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రకటించిన విషయం తెలిసిందే. గ్రోత్ సెంటర్ల ఆధారంగా 0-20 శాతం రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరగనున్నాయి. ఛార్జీల పెంపుపై ప్రభుత్వం కసరత్తు ప్రారంభించినట్లు సమాచారం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ భూముల రిజిస్ట్రేషన్ విలువ పెంపుపై చర్చ జరుగుతుంది. జనవరి 1 నుంచి రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరుగుతాయనే ప్రచారం కూడా జరిగింది. అయితే దీనిపై రెవెన్యూ మంత్రి అనగాని స్పష్టత ఇస్తూ..ఫిబ్రవరి నుంచి కొత్త రిజిస్ట్రేషన్ ఛార్జీలు అమలవుతాయని చెప్పారు. అమరావతి ప్రాంతంలో భూముల రిజిస్ట్రేషన్ విలువ పెంపుపై మినహాయింపు ఇవ్వాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉందని సమాచారం. భూముల మార్కెట్ విలువ, రిజిస్ట్రేషన్ బుక్ విలువ మధ్య ఎక్కువ తేడా ఉందని ప్రభుత్వం గుర్తించింది. రిజిస్ట్రేషన్ బుక్ విలువ పెంచి రిజిస్ట్రేషన్ రేట్లు నిర్ణయించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తుందని సమాచారం. వ్యవసాయ భూములను రియల్ ఎస్టేట్, ఇతర అవసరాల కోసం అభివృద్ధి చేసేందుకు నిబంధనలు సులభతరం చేయనున్నారు. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి భూముల రిజిస్ట్రేషన్ విలువ పెంచే విధంగా ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంపుపై త్వరలో సీఎం చంద్రబాబు స్పష్టత ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. అధికారుల కసరత్తు పూర్తికాకపోతే ఛార్జీల పెంపు మరికొన్ని రోజులు ఆలస్యం అయ్యే ఛాన్స్ ఉంది. రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో భూమి విలువ కంటే రిజిస్ట్రేషన్ విలువలో వ్యత్యాసాలు ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. వీటిని సరిచేయాలని నిర్ణయించింది. ఇందులో మార్పుల కారణంగా భూముల రిజిస్ట్రేషన్ విలువలు పెరిగే చోట సగటున 0 శాతం నుంచి 20 శాతం వరకు పెంపుదల ఉంటుంది. పలు ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ ఛార్జీలు తగ్గే అవకాశం కూడా ఉంది.

## ఏసీబీని రంగంలోకి దించండి.. నిజాలు నిగ్గు తేల్చండి

-మొదటిపేజీ తరువాయి

ఒప్పందాలపై కోర్టుకి వెళ్ళారు? అదానీతో చేసుకున్న ఒప్పందాల్లో అవినీతి దాగి ఉందని ఎందుకు అన్నారు? అదానీ పవర్ ఎక్కువ రేటు పెట్టి కొనడంతో రాష్ట్ర ప్రజలపై లక్ష కోట్ల రూపాయలు భారం పడిందని ఎందుకు చెప్పారు? తాడేపల్లి ప్యాలెస్ వేదికగా రాష్ట్రాన్ని అదానీకి దోచి పెడుతున్నారు అని ఎందుకు ఆరోపణలు చేశారు? అని ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుపై మరోసారి విరుచుకుపడ్డారు ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి గురువారం మీడియాతో మాట్లాడుతూ... "అదానీపై చర్యలకు తీసుకునేందుకు చంద్రబాబుకు కచ్చితమైన సమాచారం కావాట.. సమాచారం ఉంటే చర్యలు తీసుకుంటారట. బాబు మాటలు ఈ దశాబ్ధపు అతి పెద్ద జోక్" అంటూ వ్యాఖ్యలు చేశారు. నాడు ప్రతిపక్షంలో ఉండగా ఏ సమాచారంతో విద్యుత్ ఒప్పందాలపై కోర్టుకు వెళ్ళారని ప్రశ్నించారు. అదానీతో చేసుకున్న ఒప్పందాల్లో అవినీతి దాగి ఉందని ఎందుకు అన్నారని అడిగారు.

అదానీ పవర్ ఎక్కువ రేటు పెట్టి కొనడంతో రాష్ట్ర ప్రజలపై లక్ష కోట్ల రూపాయలు భారం పడిందని ఎందుకు చెప్పారని.. తాడేపల్లి ప్యాలెస్ వేదికగా రాష్ట్రాన్ని అదానీకి దోచి పెడుతున్నారు అని ఎందుకు ఆరోపణలు చేశారంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రతిపక్షంలో ఉండగా అదానీ మీకు శత్రువని.. అధికార పక్షంగా అదే అదానీ మిత్రుడయ్యారని విమర్శించారు. గత ప్రభుత్వం సెకీతో చేసుకున్న ఒప్పందంలో అవినీతి జరిగిందని ఆరోపించారు. అదానీ పవర్ తో చేసుకున్న అగ్రిమెంట్ వెనుక స్వయంగా మాజీ ముఖ్యమంత్రి రూ.17వందల కోట్లు ముడుపులు తీసుకున్నారని అమెరికన్ దర్యాప్తు సంస్థ ఎఫ్‌బీఐ స్పష్టంగా రిపోర్ట్ ఇచ్చిందన్నారు. అమెరికన్ కోర్టుల్లో అదానీపై కేసులు కూడా పెట్టారని తెలిపారు. ఇంత తతంగం నడుస్తుంటే, అన్ని ఆధారాలు కళ్ళముందు కనిపిస్తుంటే, అదానీ మోసానికి రాష్ట్రమే అడ్డాగా మారితే, మాజీ ముఖ్యమంత్రి నేరుగా అవినీతిలో భాగంగా ఉంటే, కచ్చిత సమాచారం కావాలని చంద్రబాబు గారు అడగటం రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నట్లే అంటూ మండిపడ్డారు. అధికారం దగ్గర పెట్టుకుని నిజాలు నిగ్గు తేల్చాల్సిన బాధ్యతను మరిచారన్నారు. కనీసం ఒప్పందాల్లో ఏం జరిగిందో తేల్చడానికి ఏసీబీని కూడా రంగంలోకి దించకపోవడం అదానీని కాపాడుతున్నారు అనే దానికి నిదర్శనమన్నారు. అదానీపై చర్యలకు భయపడుతున్నారు అనేది నిజమన్నారు. ప్రధాని మోదీ డైరెక్షన్‌లో విషయాన్ని పక్కదారి పట్టించారనేది వాస్తవమన్నారు. "అదానీతో మీకు కూడా రహస్య అజెండా లేకపోతే, రాష్ట్ర ప్రజల శ్రేయస్సు మీకు ముఖ్యం అనుకుంటే, లక్ష కోట్ల రూపాయలు భారం పడే అదానీ విద్యుత్ ఒప్పందాలను వెంటనే రద్దు చేయండి. అదానీ వ్యవహారంపై ఏసీబీని రంగంలోకి దించండి. నిజానిజాలు ఏంటో నిగ్గు తేల్చండి" అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబును కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందని వైఎస్ షర్మిలా రెడ్డి పేర్కొన్నారు.

## కమలం... ఎవరి పరం...

-మొదటిపేజీ తరువాయి

పోటీ చేయాలని భావించినా ఆయన చివరకు పశ్చిమ ఎమ్మెల్యే టిక్కెట్‌తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఆ తర్వాత మంత్రి వర్గంలో కూడా చోటు దక్కలేదు. బీజేపీ తరపున సత్య కుమార్ యాదవ్‌కు క్యాబినెట్‌లో చోటు దక్కింది.ఏపీలో సొంతంగా ఎదిగేందుకు ప్రయత్నిస్తున్న బీజేపీ గత పదేళ్లుగా రకరకాల ప్రయోగాలు చేసింది. తొలుత కాపు సామాజిక వర్గాన్ని దరి చేర్చుకుంటే బీజేపీకి రాజకీయంగా కలిసి వస్తుందని ఆ పార్టీ భావించింది. అందులో భాగంగా సోము వీర్రాజు, కన్నా లక్ష్మీనారాయణలకు అధ్యక్ష బాధ్యతలు దక్కాయి. సామాజిక సమీకరణల్లో బీజేపీ ప్లాన్ పెద్దగా వర్కౌట్ కాకపోవడంతో చివరకు పురందేశ్వరికి అధ్యక్ష బాధ్యతలు దక్కాయి.పురందేశ్వరి సారథ్యంలోనే సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. గత ఎన్నికల్లో టీడీపీతో బీజేపీ జట్టు కట్టడంలో పురందేశ్వరి ప్రయత్నాలు కొంత మేరకు ఉన్నాయి. ఆ తర్వాత టీడీపీ, జనసేన, బీజేపీలు కలిసి ఎన్నికల్లో పోటి చేయడం, సార్వత్రిక ఎన్నికల్లో కూటమి పార్టీలు ఘన విజయం సాధించడం తెలిసిందే. పురంధేశ్వరి తర్వాత ఆ పార్టీ అధ్యక్ష పగ్గాలు ఎవరికి దక్కుతాయనే చర్చ కొంత కాలంగా బీజేపీలో సాగుతోంది. ఈ క్రమంలో రెండ్రోజుల క్రితం అన్ని జిల్లాల్లో అధ్యక్ష ఎన్నికలు కొలిక్కి రావడంతో రాష్ట్ర పార్టీ అధ్యక్ష బాధ్యతలు ఎవరికి దక్కుతాయనే చర్చ మొదలైంది.ప్రస్తుతం పార్టీ అధ్యక్షురాలిగా ఉన్న పురందేశ్వరి 2023 జూలైలో ఈ బాధ్యతలు చేపట్టారు. నెలాఖరులోగా కొత్త జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోవాల్సి ఉంటుంది. నెలాఖరులోగా ఏపీ కొత్త అధ్యక్షుడిని నియమిస్తారని ఆ పార్టీలో ప్రచారం జరుగుతోంది. పురంధేశ్వరిని కొనసాగిస్తారనే వాదనలు కూడా ఉన్నాయి. విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి, మంత్రి సత్యకుమార్ యాదవ్, డాక్టర్ పార్థసారథి, మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్‌తో పాటు రేసులో మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి పేరు కూడాఉంది.ప్రస్తుతం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో నిమగ్నమైన ఉన్న ఆ పార్టీ అగ్రనేతలు కొత్త అధ్యక్షుడి నియామకంపై అభిప్రాయాలు తెలపాలని రాష్ట్ర పార్టీ నేతలకు సూచించినట్టు చెబుతున్నారు. ఈ క్రమంలో ఎవరికి వారు తమ ప్రయత్నాలు చేసుకుంటున్నారు. సోము వీర్రాజు వంటి నేతలు కూడా ఢిల్లీలో తన ప్రయత్నాల్లో ఉన్నారు. ఏపీలో సొంతంగా ఎదగాలని కొన్నేళ్లుగా ప్రయత్నిస్తోన్న బీజేపీ ఈసారి ఎవరికి ఛాన్స్ ఇస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

## జీవీఎల్ గాయాబ్....

**గుంటూరు :** జీవీఎల్ నరసింహారావు.. ఐదేళ్ల క్రితం వరకు ఆయనెవరో తెలియదు. ఉత్తరప్రదేశ్ నుంచి రాజ్యసభ నామినేట్ అయి విశాఖలో తిష్టవేసి రాజకీయాలు చేస్తూ ఒక్కసారిగా లైమ్‌లైట్‌లోకి వచ్చేశారు. ప్రెస్‌మీట్లు పెట్టి స్టేట్‌మెంట్లు ఇస్తూ తెగ హడావుడి చేసేవారు. ఇప్పుడు ఆయన రాజ్యసభ పదవీ కాలం ముగిసింది. మాజీ ఎంపీ అయిపోయారు జీవీఎల్.దాంతో ఒక్కసారిగా ఆయన సైలెంట్ అయిపోయారు. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి పత్తా లేకుండా పోయారు జీవీఎల్. బీజేపీ కార్యక్రమాల్లో గానీ, ఇటు కూటమి యాక్టివిటీలో కానీ కనిపించడం లేదు. చివరకు ప్రధాని మోదీ విశాఖ పర్యటనకు వచ్చినా ఆయనకు పెద్దగా ప్రాధాన్యత లేకుండా పోయింది. వైసీపీ హయాంలో మోదీ విశాఖకు వస్తే జీవీఎల్ తెగ హడావుడి చేసేవారు. ప్రధాని ప్రసంగాన్ని కూడా ఆయనే తెలుగులోకి అనువాదం చేశారు. ఇటీవల మోదీ విశాఖ టూర్‌కు వస్తే జీవీఎల్ కానరాకపోగా, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రధాని స్పీచ్‌ను తెలుగులోకి అనువదించారు.పండుగ సందర్భంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించి విశాఖ ప్రజలను జీవీఎల్ ఆహ్వానించారు. ఆంధ్రా యూనివర్సిటీ గ్రౌండ్స్ లో సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా కార్యక్రమాలు ఏర్పాటు చేసి మళ్లీ తెరమీదకు వచ్చే ప్రయత్నం స్టార్ట్ చేశారు. రాజ్యసభ సభ్యుడిగా ఉన్నప్పుడు కూడా ఎన్నికలకు ముందు జీవీఎల్ ఇదే వేదికగా సంక్రాంతి సంబరాలతో హడావుడి చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల నుంచి చందాలు తెచ్చి పండుగ పేరుతో ఆర్భాటం చేశారటన్న టాక్ కూడా ఉంది.ఎన్నికల ముందు కనుమరుగైన జీవీఎల్ మళ్లీ సంక్రాంతి సంబరాలతో ప్రత్యక్షం కావడం టాపిక్ మారింది. దాదాపుగా ఏడాది తర్వాత విశాఖలో సంక్రాంతి సెలబ్రేషన్స్‌తో ఆయన రీఎంట్రీ ఇవ్వడం వెనుక కారణమేంటన్న దానిపై ఆరా తీస్తున్నాయి రాజకీయ వర్గాలు. ఎలాంటి రాజకీయ ప్రయోజనం లేకుండా సంబరాలు ఎందుకు నిర్వహిస్తారన్న చర్చ జరుగుతోంది.అయితే ఇందుకు బలమైన కారణమే ఉందట. ఎన్నికలకు ముందు ప్రజల్ని ఆకర్షించేందుకు వేడుకలు చేసి, ఇప్పుడు చేయకపోతే రాజకీయ అవకాశవాది అనే ముద్ర పడే ప్రమాదం ఉందని భావించి ఈ సారి కూడా వేడుకలు చేసి ఉంటారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఉనికి చాటుకోవడం కోసం ఇలాంటి ట్రిక్స్ చేయడం షరా మామూలేనని బీజేపీ వర్గాలు కూడా లైట్ తీసుకుంటున్నాయట.యూపీ కోటాలో రాజ్యసభకు నామినేట్ అయిన జీవీఎల్ నరసింహారావు..ఆ తర్వాత విశాఖలో నివాసం ఏర్పాటు చేసుకుని, ఆఫీసు పెట్టి యాక్టివిటీ నడిపించారు. గత ఎన్నికల్లో బీజేపీ తరుపున విశాఖ ఎంపీగా పోటీ చేయాలని ఉవ్విళ్లూరారట. టీడీపీ, జనసేన జతకట్టినా విశాఖ ఎంపీ టికెట్ తనకే వస్తుందంటూ గ్రౌండ్ వర్క్ కూడా చేశారు.కుల సంఘాల నేతలతో సమావేశాలు పెట్టి, బీసీ కోటా కోసం వారిని ఢిల్లీకి తీసుకువెళ్లడంతో పాటు, రైల్వే సంబంధిత ఇష్యూస్‌పై అధికారులతో సంప్రదింపులు, కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం, కేంద్రం నుంచి నిధులు తెస్తానంటూ హడావుడి చేశారు. కూటమిలో టీడీపీ నుంచి విశాఖ ఎంపీ అభ్యర్థిగా భరత్ పేరు ఖరారైనా సరే టికెట్ తనకే వస్తుందంటూ విశాఖలో స్వాగత ర్యాలీలు కూడా చేయించుకున్నారు. కానీ చివరకు జీవీఎల్‌కు ఆశాభంగం తప్పలేదు.

## సంపాదకీయం

# మహిళా ప్రగతే దేశసౌభాగ్యం

జాతీయ బాలికా దినోత్సవం ప్రతి సంవత్సరం జనవరి 24న నిర్వహించబడుతుంది. సమాజంలో బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల మొదలైన అంశాలపై ఈ బాలికా దినోత్సవం రోజున అవగాహన కల్పిస్తారు. బాలికలపట్ల వివక్ష, అసమానత, చిన్నచూపు, లైంగిక వేదింపులు, అత్యాచారాల నుండి రక్షించడానికి కుటుంబం, మిత్రులు, సమాజం సన్నద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా వుంది. ఆడపిల్ల అనగానే సమాజంలో చిన్నచూపు చూస్తున్నారు. అంతేకాకుండా కడుపులో బిడ్డ ఆడపిల్ల అని తెలియగానే భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారు. పుట్టిన తరువాత అనేక ఆంక్షలు విధిస్తున్నారు. వాటిని నిర్మూలించి ఆడపిల్లలపై ప్రత్యేక దృష్టిసారించే దిశగా భారత ప్రభుత్వం 'నేషనల్ గర్ల్స్ డెవలప్మెంట్ మిషన్' పేరుతో ఒక కార్యక్రమం రూపొందించింది. అందులో భాగంగా 2008లో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంతో జాతీయ బాలికా దినోత్సవంను ప్రారంభించడం జరిగింది. సమాజంలో బాలికలు ఎదుర్కొన్న సమస్యలు గురించి ప్రజలలో అవగాహన పెంచడానికి జరుపు కుంటారు. బాలిక శిశువు గురించి అసమానత్వం, విద్య, పోషణ, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, గౌరవం, బాల్య వివాహంల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. బాలికల రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం 'నేషనల్ గర్ల్స్ డెవలప్మెంట్ మిషన్' పేరుతో ఓ కార్యక్రమం తెచ్చింది. బాలికల సంపూర్ణ ఎదుగుదల కోసం రకరకాల సదుపాయాలు కల్పిస్తోంది. వాటిలో భాగమే జాతీయ బాలికా దినోత్సవం. 2008 నుంచీ దీన్ని ఏటా నిర్వహిస్తోంది. సమాజంలో బాలికల సంరక్షణ, వాళ్ల హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల అంశాలపై ఈ రోజున అవగాహన కల్పిస్తోంది. తద్వారా బాలికల చదువు, పెంపకంపై మరిన్ని జాగ్రత్తలు తీసుకునేలా చేస్తున్నారు. సమాజంలో మహిళల హోదాను ప్రోత్సహించటానికి జరుపుకుంటారు. బాలికలు సాధారణంగా వారి జీవితంలో ఎదుర్కొనే వివిధ రకాల సాంఘిక వివక్ష, లైంగిక దోపిడీని నివారించడం అత్యవసరం. సమాజంలో మహిళల ప్రాదాన్యత, భాగస్వామ్యం గురించి అవగాహన పెంచడానికి, ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు, వివిధ రాజకీయ, సామాజిక, స్వచ్ఛంద సంస్థలు బాధ్యులు, సమాన విద్య, ప్రాథమిక స్వేచ్ఛ కోసం వివిధ కార్యక్రమాల ద్వారా వివరించడం జరుగుతుంది. బాలికల కంటే అబ్బాయిలకే ఎక్కువ ప్రాధాన్యత అధికంగా ఇవ్వడం సర్వత్రా వ్యక్తమవు తున్నది. ఇటీవల కాలంలో ఆడపిల్లగా పుట్టడం, పుట్టినా సురక్షితంగా మనుగడ సాగించడమే దుర్భరమైన దురవస్థ ఉంది. చైనా మొదలు అమెరికాతో సహా ఆధునికత వైపు అడుగులు వేస్తున్న భారత్‌లోనూ అమ్మాయిలపట్ల వివక్ష ఉంటుందని గ్లోబల్ ఎర్లీ అడలసెంట్ స్టడీ పేరిట నిర్వహించిన ఒక అధ్యయనంలో భాగంగా... అమ్మాయిలు పదహారేళ్ల వయసుకు చేరుకున్నప్పటికీ మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తేలింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ, జాన్‌హాఫ్‌కిన్స్ బ్లూమ్ బెర్గ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ కిడ్స్ సంయుక్తంగా 15 దేశాల్లో నిర్వహించిన సర్వేలో అమ్మాయిలు శారీరకంగా బలహీనులనే విషయం... చిన్న వయసులోనే ముద్ర పడేలా చేయడంలో తల్లిదండ్రులు, బంధువులు, మిత్రులు, టీచర్లు కీలకపాత్ర పోషిస్తున్నట్టు తేలింది. చిన్నారులపై లైంగిక వేధింపులు నేడు మహిళా సంఘాలు, ప్రభుత్వ యంత్రాంగం నిత్యం ఎన్నో చర్యలు తీసుకుంటున్నా మైనర్లపై అత్యాచారాలు ఆగడంలేదు. సమాజంలో అమ్మాయిలు, మహిళలకు రక్షణ కరువ వుతున్నది. ఎంతోమంది ఆడ పిల్లలు ఈ లోకంలో అడుగుపెట్టక ముందే బలవంతపు మరణాలకు బలవు తున్నారు. ఆధునిక పరిజ్ఞానం ఎంత పెరిగినా మానవతా విలువలు మాత్రం పెరగడం లేదు. దానికి నిదర్శనం భ్రూణ హత్యలు. గర్భస్త శిశువుల లింగ నిర్ధారణను నిషేధించి తద్వారా ఆడపిల్లల భ్రూణ హత్యలు నివారణ కోసం 1994లోనే చట్టం తెచ్చినా అది ఏనాడూ పకడ్బందీగా అమలైన జాడలు లేవు. దేశంలో నానాటికీ అడపిల్లల సంఖ్య తగ్గిపోతూ, కొనసాగితే చాలా సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందనేది కాదన లేని వాస్తవం. ఇదే కాక ప్రపంచంలో జరుగుతున్న బాల్య వివాహాల్లో 40% పైగా భారతదేశం లోనే జరుగుతున్నాయని ఇటీవలే యూనిసెఫ్ గణాంకాలను వెల్లడించింది. బాలికల ఉన్నత విద్య మరో సమస్యగా మారింది, ఇప్పటికి అధిక రాష్ట్రాల్లో 40%నికి పైగా పదో తరగతి కంటే ముందే బడి మాని వేస్తున్నారు. ప్రభుత్వాలు ఎన్ని కార్యక్రమాలు చేసినా ఎన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా, ఉన్నత విద్యలో డ్రాపౌట్స్ తగ్గడంలేదు. బాల్య వివాహం కారణంగా రాష్ట్రంలోని 28 శాతం మంది బాలికలకు పద్దెనిమిది సంవత్సరంలోపే వివాహాలు చేస్తున్నారు. యునెస్కో వెలువరించిన ప్రపంచ విద్య నివేదిక ప్రకారం భారత దేశంలో వయోజన నిరక్షరాస్యులలో మహిళలు 68 శాతం వున్నారు. పంతొమ్మిది ఏళ్లు నిండక ముందే దాంపత్య జీవితంలో అడుగు పెడుతున్నారు. బాలికల సంఖ్య 41 శాతం అని జనగణనలో తేలింది. బాల్య వివాహాలు, పాఠశాలలు చేరువ, అందుబాటులో పూర్తి స్థాయిలో లేకపోవడం, బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్ల కొరత, లైంగిక విచక్షణ వంటి సమస్యలు భారతావనిలో బాలిక విద్యకు శాపంగా పరిణ మించింది. పోషకాహార లోపం కారణంగా రక్తహీనతతో బాధపడుతున్న బాలికల సంఖ్య దేశంలో దాదాపు డెబ్బై శాతం అన్న అంచనాలు తీవ్రంగా కలవర పరుస్తున్నాయి. మహిళా కార్మికశక్తి, వారి ఆదాయం, అక్షరాస్యాత స్థాయి, జననాల విషయం, తదితర అంశాల్లో అధమస్థాయిలో వున్న 20 దేశాల్లో మన దేశం ఒకటి కావడం ఆందోళనకర అంశం. మహిళలు పురుషులకన్నా ఎందులోనూ తక్కువ కాదు. ఆడపిల్లలు ప్రతి రంగంలో, చదువులో మొదలుకుని ఆటల దాకా, రాణిస్తున్నారు. పురుషులతో పోటీ పడుతున్నారు. బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలియ చేయడమే కాకుండా, ఆ సమస్యలు పరిష్కరించ బడినప్పుడు జరిగే పరిణామాల గురించి కూడా అవగాహన పెంచడానికి ఈ దినోత్సవం ఉపయోగ పడుతున్నది. ఆడపిల్లలకి తప్పనిసరి అవసరమైన భద్రత, సాంకేతిక విజ్ఞానాన్ని సేవల్ని అందుబాటులో వుంచాలి. బాలికలను విద్యావంతులను చేసి, బాల్య వివాహాలు తగ్గించడంలో, విద్యను అభ్యసించిన బాలికలు అధిక వేతనాలతో ఉద్యోగాలు పొందడంలో మార్గదర్శకంగా నిలవడం ద్వారా మహిళత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి కూడా సహాయపడుతున్నది. ప్రపంచ వ్యాప్తంగా బాల్య వివాహాల్లో నలభై శాతంకి పైగా భారత్‌లోనే జరుగుతున్నాయన్న చేదు నిజాన్ని యునిసెఫ్ స్పష్టం చేసింది. సమాజంలో చైతన్యం నింపాలంటే ముందు మహిళ జాగృతం కావాలి. స్త్రీ కళ్లు తెరిస్తే కుటుంబం, దానితో పాటు గ్రామం, రాష్ట్రం, దేశం పురోగతి బాట పడతాయి' అని భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ గతంలో చేసిన వ్యాఖ్యలు గుర్తుంచుకోవాలి. కౌమారదశలో ఆడపిల్లలు, యువతులు ఎదుర్కొనే వివిధ రకాల హింసను అంతం చేయాలి. బాలికలు వారి చట్టపరమైన హక్కులు మరియు జీవిత వాస్తవాలను గురించి తెలుసు కోవాలి. వారు మంచి విద్య, పోషణ, ఆరోగ్య సంరక్షణ హక్కులను కలిగి ఉంటారని అవగాహన కల్పించాలి. గృహ హింస చట్టం 2009, చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ 2006 నిషేధించడం మరియు కట్న నిషేధ చట్టం 2006 వంటి చట్టాల గురించి వారి సరైన హక్కులు పొందడానికి మరియు జీవితంలో అన్ని సవాళ్లను ఎదురుకొని ముందుకు వెళ్ళాలి.

# ప్రజాస్వామ్యానికి రాజ్యాంగమే కరదీపిక




భారత రాజ్యాంగం ద్వారా భారత దేశానికి గణతంత్ర ప్రతిపత్తి వచ్చింది. 1950 జనవరి 26 న భారత రాజ్యాంగాన్ని అమలు పరిచిన తరువాత స్వతంత్ర భారతదేశం సర్వసత్తాక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించింది. ప్రతి సంవత్సరం భారత రాజ్యాంగ అమలు దినమైన. జనవరి 26 రోజును గణతంత్ర దినంగా జరుపు కుంటారు. పొట్టకూటికోసం, వ్యాపారం పేరుతో, మన దేశంలో అడుగు పెట్టిన శ్వేత జాతీయులు, చివరకు మన దేశాన్ని, రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యంలో భాగంగా చేసుకోగా, సుదీర్ఘకాలం పరాయి పాలనలో మగ్గిన దేశం భారతదేశం. ఎందరో స్వాతంత్ర్య సమర యోధుల త్యాగ ఫలితాలతో 1947 ఆగస్టు 15న స్వతంత్ర భారత మాత స్వేచ్ఛా వాయువులు పీల్చ గలిగింది. స్వయం పాలనాధికారాన్ని దక్కించుకున్న దేశంలోని అన్ని మతాలు, తెగలు, నిమ్న దళితులు, గిరిజనులు, వెనుక బడిన కులాల తదితర వర్గాలకు సైతం న్యాయం జరిగేలా, వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు, సర్వసత్తాక సౌర్వభౌమాధికారాన్ని దక్కించు కొనేందుకు వీలుగా రాజ్యంగాన్ని రూపొందించాల్సిన బాధ్యత అప్పటి ప్రభుత్వంపై పడింది. రాజ్యాంగం అంటే దేశానికి, ప్రజలకు, ప్రభుత్వానికి కరదీపిక లాంటిది. ఆ దీపస్తంభపు వెలుగుల్లో సర్వసత్తాక సౌర్వభౌమాధికార దేశంగా ప్రగతి వైపు అడుగులు వేయాలి. అందుకనే రాజ్యాంగానికి ఆధునిక ప్రజాస్వామ్య చరిత్రలో అంతటి విశిష్టమైన స్థానముంది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మన దేశం కంటే ముందు అనేక దేశాలు రాజ్యాంగాలను రచించాయి. అయితే భారత రాజ్యాంగ రచన ఒక సంక్లిష్టం. దేశంలో అనేక మతాలు, తెగలు, ఆదీవాసీలు, దళితులు, అణగారిన, పీడనకు గురైన వర్గాలు... తదితరులు ఎందరో ఉన్నారు. సదరు వర్గాల ఆకాంక్షలకు అనుగుణంగా రాజ్యాంగ రచన నిస్సందేహంగా ఒక పెద్ద సవాలే. ఇందుకు భారత తొలి రాష్ట్రపతి బాబు రాజేంద్ర ప్రసాద్ నేతృత్వంలో డా.బాబా సాహెబ్ అంబేద్కర్ అధ్యక్షతన (ముసాయిదా) డ్రాఫ్టింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. రాజ్యాంగాన్ని తయారు చేసుకోవడానికి దేశంలోని సుప్రసిద్ధ నాయకులు, న్యాయ కోవిదులు అనుభవజ్ఞులు, విద్యావేత్తలు, వివిధ రంగాల నిపుణులు, ప్రముఖులతో రాజ్యాంగ నిర్మాణ సభను నిర్వహించు కున్నారు. రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ భిన్నత్వ సమ్మేళితమైన దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించడంలో ప్రముఖ పాత్రలో ఎంతగానో శ్రమించారు. ప్రభుత్వ విధి విధానాలు, శాసన సభల రూపకల్పనతో పాటు కోట్లాది మంది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింభించేలా రాజ్యాంగాన్ని లిఖించారు. కులాలు, విభిన్న మతాలు, రకరకాల కట్టూ బొట్టు ఆచార వ్యవహారాల సంఘటిత భారతావనికి స్వపరిపాలనా రూపకల్పనను రాజ్యాంగ బద్ధం చేశారు. రాజ్యాంగ మంటే కేవలం ప్రభుత్వ విధి విధానాలు, శాసన సభల రూపకల్పనే కాదు... కోట్లాది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింభించాలన్నది బాబా సాహెబ్ ప్రధానాశయం. ఆయన కృషి ఫలితంగానే ప్రపంచంలోనే కొత్తదైన రాజ్యాంగం రూపు దిద్దుకుంది. అందుకనే ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాల కంటే భారత రాజ్యాంగం ఉన్నత విలువలు కలిగిందంటూ మన్ననలు పొందింది. అంబేద్కర్ చైర్మన్‌గా, జవహర్‌లాల్ నెహ్రూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్, సర్దార్ పటేల్, ఆచార్య జె.బి.కృపలానీ, డా.రాజేంద్ర ప్రసాద్, సరోజినీ నాయుడు, రాజాజీ, వల్లబ్ పంత్, బి.ఆర్.అంబేద్కర్, టంగుటూరి ప్రకాశం పంతులు, పట్టాభి సీతారామయ్య మొదలైన వారు ఈ సభలో సభ్యులు. 2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజులు కష్టించి, రాజ్యాంగ సభ మొదటి సమావేశం 1946, డిసెంబర్ 9తో ప్రారంభించి 11 సార్లు, 165 రోజుల పాటు సమావేశాలు జరగగా, ఇందులో 114 రోజులు రాజ్యాంగం రాత ప్రతిపై వెచ్చించింది. రాజ్యాంగ రాతప్రతిని తయారుచేసే క్రమంలో రాజ్యాంగ సభ ముందుకు 7,635 సవరణ ప్రతిపాదనలు వచ్చాయి. వీటిలో 2,473 ప్రతిపాదనలను పరిశీలించి, చర్చించి, పరిష్కరించింది. ఏడు దశాబ్దాల కిందట 26నవంబర్ 1949నాడు డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన సర్దార్ వల్లభాయి పటేల్ ప్రతిపాదించి ప్రవేశ పెట్టారు. అందమైన చేతిరాతతో హిందీ, ఇంగ్లీషు ప్రతులను, 24 జనవరి 1950న 284 మంది సభ్యుల సంతకాలతో అమోదించారు. రెండు రోజుల తర్వాత 26 జనవరి 1950నుంచి మన రాజ్యాంగం అమలులోకి వచ్చింది. రాజ్యాంగాన్ని సభలో ప్రవేశపెట్టే ముందు అప్పటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్... మహాత్మాగాంధీకి నివాళులు అర్పించి ప్రసంగించారు. రాజ్యాంగాన్ని ఆమోదించిన తర్వాత జాతీయ గీతం 'జనగణమన'ను స్వాతంత్ర్య సమర యోధురాలు పూర్ణిమా బెనర్జీ ఆలపించారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోని అతి పెద్ద లిఖిత రాజ్యాంగాలలో ఒకటి. భారత రాజ్యంగ రూపకల్పన సమయంలో 8 షెడ్యూళ్ళు ఉండగా ప్రస్తుతం 12 షెడ్యూళ్ళు ఉన్నాయి. అవతారిక, 448 అధికరణాలు, 12 షెడ్యూళ్ళతో కూడిన గ్రంథం ఇది. రాజ్యాంగం భారత ప్రభుత్వ వ్యవస్థ, రాష్ట్రాలు, రాష్ట్రాల నిర్మాణం, కేంద్ర రాష్ట్ర సంబంధాలు, కేంద్ర రాష్ట్రాల విధులు, అధికారాలు, స్థానిక సంస్థలు, ఎన్నికలు మొదలైన విషయాలను నిర్వచించింది. ప్రధానంగా ప్రజలందరికీ స్వేచ్ఛ, పార్ల మెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ, బలమైన కేంద్రంతో కూడిన సమాఖ్య వ్యవస్థ, ప్రాథమిక విధులు, ప్రాథమిక హక్కులు, ఆదేశ సూత్రాలు, ద్వి సభా విధానం, భాషలు, వెనక బడిన సామాజిక వర్గాల సంబంధిత అంశాలన్నీ చేర్చబడినాయి. 1936 భారత ప్రభుత్వ చట్టం ప్రకరణలు , 16 షెడ్యూళ్ళు, 14 విభాగాలు ఉండగా, దానిని రద్దు పరుస్తూ, 315 నిబంధనలు , 8షెడ్యూళబ్బు భారత రాజ్యాంగ రూపకల్పనా సమయంలో ఉండగా, ప్రస్తుతం 12 ఉన్నాయి. 1951లో మొదటి రాజ్యాంగ సవరణ ద్వారా 9వ షెడ్యూల్ ను చేర్చగా , 1985లో 52 వ రాజ్యాంగ సవరణ ద్వారా రాజీవ్ గాంధీ ప్రధాని కాలంలో 10వ షెడ్యూల్, తర్వాత 1992 సంవత్సరంలో 73, 74 రాజ్యాంగ సవరణల ద్వారా 11 మరియు 12 వ షెడ్యూల్స్ ను చేర్చడం జరిగింది. భారత దేశ గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలు లోనికి వచ్చిన రోజు జరుపుకునే సంప్రదాయాచరణ అమలవుతున్నది. 1935 భారత ప్రభుత్వ చట్టానికి బదులు భారత రాజ్యాంగం దేశ పరిపాలనకు మార్చడాన్ని "భారత దేశ గణతంత్ర దినం"అంటారు. భారత రాజ్యాంగ సభలో 1949 నవంబర్ 26న రాజ్యాంగం ఆమోదం పొంది, 1950 జనవరి 26న దీనిని ప్రజాతంత్ర పాలన పద్దతి ' న అమల్లోకి తేవాలని నిర్ణయించారు. జనవరి 26 ను ,"స్వతంత్ర దినం"గా వ్యవహరించగా, దేశ స్వాతంత్ర్య దినం బ్రిటిషర్లు నిర్ణయించినది కావడం వల్ల, నెహ్రూ తదితర జాతీయోద్యమ అగ్రనేతలు జనవరి 26 ను దేశ గణతంత్ర దినంగా చేశారు. రాజ్యాంగ మౌలిక లక్ష్యం... సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందరరికీ అంచించడం. ఈ లక్ష్యము ప్రజల హక్కులకు రూపాన్ని ఇచ్చింది. ప్రజాస్వామ్య సంప్రదాయాలను పరిరక్షించేందుకు స్వతంత్ర ప్రతిపత్తి గల, సమర్ధ వంతమైన న్యాయాన్ని ఇవ్వగల వ్యవస్థ రూప కల్పనే రాజ్యాంగం. రాజ్యాంగ అమలు ద్వారా పౌర హక్కుల అవగాహనను వివిధ దశల్లో విస్తృత పరిచారు. ప్రాథమిక హక్కులకు పెద్దపీట వేశారు. ప్రభుత్వాలు చట్టాలు ప్రజా వ్యతిరేకముగా ఉన్నా రాజ్యాంగాన్ని అతిక్రమించేవిగా ఉన్నా అవి చెల్లవని చెప్పే అధికారము రాజ్యాంగ ధర్మాసనాలకు ఉన్నది .. సుప్రీం కోర్టు ఇచ్చే తీర్పులకు కూడా చట్ట హోదా ఉంటుంది. ఒక్క అమాయకుడికి కూడా అన్యాయము జరగ కూడదన్న సూత్రము న్యాయ వ్యవస్థకు పునాది. భాదితుల హక్కులను కాపాడటం. తీవ్రమైన నేరాలను నివారించడం, శాంతి, భద్రతలకు భంగం వాటిల్లకుండా చేయడానికి ప్రతి ఒక్కరి భాగస్వామ్య యుత కృషి జరగాలి. అప్పుడే రాజ్యాంగ లక్ష్యం, న్యాయ పరిరక్షణ సాకారం కాగలుగుతాయి.

# హక్కులకు దూరంగా అనాథలు

పుట్టుకతో ఎవరూ 'అనాథ' కాదు. పరిస్థితులు తలకిందులై అనాథగా మనుగడ సాగించాల్సిన ఆవశ్యత ఏర్పడుతోంది. కళ్లుతెరవకుండానే పసికందులు మురుగుకాల్వల్లో ప్రత్యక్షమవుతున్నారు. చనుబాలు రుచి చూడకుండానే రక్తపు ముద్దగా ముళ్లపొదలో కనిపిస్తున్నారు. కారణాలు ఏవైతేనేం.. పొత్తిళ్లలో ఉండాల్సిన పసికందులు ఎందరో అనాథలుగా మారుతున్నారు. పేదరికం, ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యం, తెలిసీతెలియని వయసులో వేసిన తప్పటడుగులు, అనైతిక బంధాలు ప్రతిబంధకాలుగా మారటంతో కన్నబిడ్డలను వదిలించు కుంటుండడంతో అనాథలుగా జీవనం గడుపుతు న్నారు. 'అమ్మా' అని పరితపించే పిల్లలు బాలకార్మికులు, భిక్షకులుగా, నేరాల రొంపిలోకి దిగి దుర్భరమైన జీవితాలను వెళ్ళదీస్తున్నారు. ఇంకొంతమంది అనాథాశ్రమాలలో తలదాచుకుంటున్నారు. సాధారణంగా వీరి వయసు ఐదు నుంచి పద్దెనిమిదేళ్ల మధ్య ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా ఇరవై కోట్లకుపైగా అనాథలుంటారని అంచనా. మన దేశంలో దశాబ్దం క్రితమే సుమారు రెండున్నర కోట్ల మంది అనాథలున్నట్లు అధికార గణాంకాలు చెప్పాయి. ప్రపంచవ్యాప్తంగా ప్రతినిత్యం ఆరేడు వేల మంది పిల్లలు వీథుల పాలవుతున్నారు. వీరందరి హక్కులను పరిరక్షించడం ప్రభుత్వాల బాధ్యత. వీరి సంక్షేమం నీటి మీది రాతలా మారింది. కనీస గుర్తింపులేకుండా జీవిస్తున్న అనాథలకు రాజ్యాంగంలో హక్కులు కల్పించాలని, వారి కోసం పార్లమెంట్‌లో ప్రత్యేక చట్టం చేయాలని చాలా ఏళ్లుగా డిమాండ్ ఉంది. తల్లిదండ్రులెవరో, కులమేదో, మతమేదో, ప్రాంతమేదో తెలియక, నా అన్నవారు లేకుండా అభాగ్యులుగా బతుకుతున్న వీరిపట్ల మానవత్వంతో వ్యవహరించడం ప్రతి పౌరుడి విధి. అనాథల ఉద్ధరణ కోసం కొన్ని ప్రజాహిత బృందాలు, స్వచ్ఛంద సంస్థలు పని చేస్తున్నాయి. అయితే వారి సంక్షేమం కోసం వ్యవస్థీకృత మార్పుల దిశగా చట్టసభలలో మాట్లాడే గొంతుక లేకపోవడం బాధాకరం. కుల, ఆదాయ తదితర ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడంలోగానీ, కెజి టూ పిజి వరకు ఉచిత విద్య, గురుకులాల్లో ఇంటిగ్రేటెడ్ క్యాంపస్‌లు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయి. 'పిఎం కేర్ ఫర్ చిల్డ్రన్' పథకం కింది ఆదుకుంటామని కేంద్ర ప్రభుత్వం చెప్పినప్పటికీ, ఆచరణకు నోచుకోలేదు. చిన్నారుల పేరుమీద ఫిక్స్‌డ్ డిపాజిట్ తెరవడం, పదేళ్లలోపు చిన్నారుల విద్యకోసం, ఉన్నత విద్య అవసరాల కోసం స్టయిఫండ్ అందివ్వడం, ఆయుష్మాన్ భారత్ లేదా ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన పథకాన్ని వర్తంపజేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైంది. అనాథలు ఎదుర్కొంటున్న సమస్యలపై వారి హక్కుల సాధన కోసం అందరినీ ఒక వేదిక మీదకు తీసుకువచ్చే ప్రయత్నం నాలుగేళ్ల క్రితం గాదె ఇన్నయ్య నేతృత్వంలోని 'ఫోర్స్ ఫర్ అర్బన్ రైట్స్ కమ్యూనిటీ ఎంపవర్‌మెంట్ (ఫోర్స్)' అంతర్జాతీయ సదస్సును నిర్వహించింది. ఎనిమిది దేశాల ప్రతినిధిలు, దేశంలోని 18 రాష్ట్రాల ఎన్‌జిఒ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. అనాథలకు ప్రాథమిక హక్కులు కల్పిస్తూ పార్లమెంట్‌లో చట్టం చేయాలని ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. అయినప్పటికీ ఆ దిశలో ప్రభుత్వాలు ముందుకు సాగలేదు. అనాథ పిల్లల సంక్షేమం కోసం 'ఇంటిగ్రేటెడ్ చైల్డ్ ప్రొటెక్షన్ స్కీమ్ (ఐసీపీఎస్)'ను ఏర్పాటు చేసినప్పటికీ బడ్జెట్ కేటాయింపులు అరకొరగా ఉండి, వారి అవసరాలను తీర్చడం లేదు. అనాథ బాలలకు పునరావాసం కల్పించడం కోసం రూపొందించిన విధానాలను కాగితాలకు పరిమితం చేయకూడదని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను సుప్రీం కోర్టు రెండేళ్ళ క్రితం ఆదేశించినప్పటికీ నిరాశే ఎదురవుతోంది. అనాథ పిల్లల ఆలనాపాలనా చూసేందుకు వివిధ స్వచ్ఛంద సంస్థలు, ఆశ్రమాలు, బాలసదనాలు మనుగడలో ఉన్నాయి. లక్షల సంఖ్యలో ఉన్న మన దేశంలో వీటి పనితీరు అంతంత మాత్రంగానే సాగుతున్నాయి. కొన్ని అనాథాశ్రమాల్లో పిల్లలతో బిచ్చం ఎత్తించడం, వ్యభిచార కేంద్రాలకు తరలించడం, కనీస వసతులు కల్పించలేక మురికికూపాలుగా మారాయి. ట్రాఫిక్ కూడళ్లు, పర్యాటక ప్రాంతాలు, ప్రార్ధన మందిరాల సమీపంలో బిక్షమెత్తుకుంటూ 10 12 ఏళ్ల వయస్సున్న చిన్నారులు కాసులు కురిపించే వస్తువులుగా మారుతున్నారు. వీరిని గుర్తించి సంరక్షించాల్సిన మహిళా శిశుసంక్షేమ విభాగం చూసీ చూడనట్లు వదిలేస్తోంది. అప్పుడప్పుడు స్వచ్ఛంద సంస్థలు చేపట్టే కార్యక్రమాల్లో బాలకార్మికులను గుర్తించి సంరక్షణ కేంద్రాలకు తరలిస్తున్నారు. అనాథ బాలికలకు గుణాత్మక విద్యను అందించాలన్న ఉద్దేశంతో ఏర్పాటైన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు సమస్యలకు నిలయాలుగా మారాయి. దేశవ్యాప్తంగా అరవై వేల మంది చిన్నారులు సంరక్షణ కేంద్రాల్లో తలదాచుకుంటున్నారు. వీరిలో అత్యధికంగా పది వేల మందికి తమిళనాడులోని కేంద్రాలు ఆశ్రయం కల్పిస్తున్నాయి. మిషన్ వాత్సల్య పథకం కింద సంస్థాగత కేర్ హోమ్‌సులో ఉంటున్న పిల్లల సంఖ్య డిసెంబరు నాటికి తగ్గినప్పటికీ దేశవ్యాప్తంగా చైల్డ్‌కేర్ సంస్థల నెట్‌వర్క్ మరింత విస్తరించింది. తమిళనాడు వరుసగా మూడవ ఏడాది కూడా అత్యధిక సంఖ్యలో అనాథ పిల్లలకు కేర్ హోమ్‌సులో ఆశ్రయం కల్పించింది. దక్షిణాది రాష్ట్రాల్లో 202122లో 13,877 మంది పిల్లలు కేర్ హోమ్‌సులో తలదాచుకోగా, 202223లో ఆ సంఖ్య 7,785కు తగ్గింది. గత ఏడాది తెలంగాణ కేర్ హోమ్‌సులో 2,243 మంది అనాథలు తలదాచుకుంటున్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రభుత్వ గుర్తింపు పొందిన అనాథశ్రమాలు 182 వరకు ఉన్నాయి. అనధికారికంగా సుమారు 500 వరకు ఉన్నట్లు అంచనా. ఇవన్నీ కూడా స్త్రీ, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వమే నిర్వహించాలి. స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేస్తే కేంద్ర ప్రభుత్వ అనుమతి తీసుకోవాలి. అయితే చాలావరకు అనాథశ్రమాలు అక్రమ మార్గాల్లో పయనిస్తున్నాయి. పిల్లలను ఎరవేసి సొమ్ము చేసుకునేందుకు ప్రయత్నిస్తు న్నాయి. నిధులను సొంత అవసరాలకు వాడుకుంటున్నారు. మన రాష్ట్రంలోని బాలసదనాలు (చిల్డ్రన్స్ హోం)కు పక్కాభవనాలు లేకపోవడంతో సమస్యలతో కూనరిల్లుతు న్నాయి. తాత్కాలిక భవనాలు, స్వచ్ఛంద సంస్థల నీడలో కాలం వెళ్లదీయాల్సి వస్తోంది. సకాలంలో నిధులు విడుదల కాకపోవడం, భూకేటాయింపులు లేకపోవడంతో బాలసదనాల ఉనికి ప్రశ్నార్థకంగా మారింది. నాలుగేళ్ల క్రితం అప్పటి ప్రభుత్వం 35 బాలసదనాలు మంజూరు చేసింది. ఇందులో 33 బాలికలు, రెండు బాలురకు ఉన్నాయి. క్షేత్రస్థాయిలో సగానికిపైగా బాలసదనాలకు ఇప్పటికీ పునాదులు పడలేదు. మరికొన్ని నిధుల కొరతతో మధ్యలో ఆగిపోయాయి. రాష్ట్రంలో నాలుగు మాత్రమే సొంత భవనాల్లో కొనసాగుతున్నాయి.

# తాతకు తగ్గ మనవడు, తండ్రికి తగ్గ తనయుడు నారా లోకేష్




**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** గుంతకల్ పట్టణంలోని ధోనిముక్కల రోడ్లో కస్తూరిబా బాలికల విద్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ శాఖ మంత్రివర్యులు మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి,యువ నేత శ్రీ నారా లోకేష్ బాబుపుట్టినరోజు సందర్భంగా విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేయడం జరిగింది ధోనిముక్కల రోడ్డు కస్తూరిబాయ్ స్కూల్ నందు నారా లోకేష్ అభిమాన సంఘం అధ్యక్షుడు జే ఆనంద్ రెడ్డి సమక్షంలో గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, గుంతకల్ మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి ముఖ్య అతిథులుగా పాల్గొని వేడుకను నిర్వహించారు అనంతరం విద్యార్థులకు లిబుక్స్, పెన్స్, స్టీల్ గ్లాసులు, బుక్ ప్యాడ్స్ అందించడం జరిగింది. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ తాతకు తగ్గ మనవడు తండ్రికి తగ్గ తనయుడు మన నారా లోకేష్ తనకంటూ గుర్తింపు తీసుకొని అప్పుడు గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రిగా, ఇప్పుడు విద్యాశాఖ, ఐటీ శాఖ మంత్రిగా చదువుకునే విద్యార్థులకు ఒక ముఖ్యమంత్రి లాగా ఎదిగిన



విధానం ని మీరు స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో మహిళలకు 50% రిజర్వేషన్స్ అవుతుంది అప్పుడు మీరు కూడా రాజకీయంలోనూ రాణించాలని గుమ్మనూరు జయరాం అలాగే విద్యార్థులు మంచి చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్, అనంతపురం డాక్టర్ సెల్ పత్తిహిమబిందు, ఎంపీటీసీ కదిరప్ప, సప్లయర్ హనుమంతు, కసాపురం దేవేంద్ర, రాము, ఎల్లిపోగుల ఆనంద్, అరుణ్ , కదిరప్ప, సర్పంచులు,ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఐదవ వార్షికోత్సవ వేడుకలు




లివిద్యార్థులే రేపటి తరానికి భవిష్యత్తు ......

రూరల్ సీఐ శ్రీ ప్రవీణ్ కుమార్

ఉచితంగా విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ

**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** ఈరోజు స్థానిక గుంతకల్ రూరల్ కసాపురం గ్రామం నందు ప్రభుత్వ జిల్లా పరిషత్ స్కూల్ నందు ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ ఐదవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి రూరల్ సీఐ శ్రీ ప్రవీణ్ కుమార్ పాఠశాల హెచ్ఎం శ్రీ నాగేంద్రప్ప జనసేన పార్టీ యువ నాయకులు రాయల్ రంగ , ఎస్ ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి పి లావణ్య పాల్గొని మొదటగా ఈ కార్యక్రమంలో భారతరత్న సర్వేపల్లి రాధాకృష్ణ, సుభాష్ చంద్రబోస్ జయంతి మరియు కవి డాక్టర్ అమర్ అలీషా వర్ధంతుల సందర్భంగా వారి చిత్ర పటాలకు పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి సిఐ మాట్లాడుతూ ఈరోజు చాలా శుభదినం ఎందుకంటే మన భారతదేశ స్వాతంత్ర సంగ్రామంలో ఎంతోమంది వీరుల త్యాగాల పోరాటాల ఫలితం ఈ స్వతంత్ర భారత దేశం, విద్యార్థులు భావి భవిష్యత్తు యువత ఏ దేశంలో అయితే సమాజంలో జరిగే అనేక ప్రజా సమస్యల పై కలం గళం బలంగా వినిపిస్తే ఆ దేశం బానిస సంకెళ్ల నుంచి విముక్తి చెందుతుంది. ఇదే కోవలో సుభాష్ చంద్రబోస్... అప్పటి యువతలో స్వాతంత్ర కాంక్షను బలమైన యువత గుండెల్లో స్ఫూర్తిని నింపాడు. ఎప్పుడైతే మనం ప్రశ్నించడం ఆపేస్తాము అప్పుడే మనం మరణించినట్లే, స్వతంత్రం కోసం రక్తం చిందించండి అప్పుడు మనకు స్వతంత్రం వస్తుంది అని ఆనాడు చెప్పాడు, లీడర్షిప్ విద్యార్థి దశ నుంచే రావాలని చదువుతోపాటు సమాజసేవ పొరుగువారికి సహాయ పడాలని తమ తల్లిదండ్రులను గురువులను గౌరవించడం, కష్టనష్టాలని ఓర్చుకొని మీరు రాసే పరీక్షల్లో ఇలాగైతే విజయం సాధిస్తారో భవిష్యత్తులో జీవితమనే పరీక్షలో కూడా రాణించి కష్టాలను నష్టాలను ఒడిదుడుకులను ఎదిరించే శక్తి విద్యార్థి దశ నుంచే ఏర్పరచుకొని ఉత్తమ పౌరులు గా రూపొందాలని రాబోయే జరిగే పబ్లిక్ పరీక్షల్లో అందరూ విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా. అలాగే సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా నిర్వహించిన పోటీలలో విద్యార్థులకు బహుమతులను ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేయడం జరిగింది. పాల్గొన్నవారు కసాపురం బలిజ సంఘం అధ్యక్షులు రామాంజనేయులు గుంతకల్ నియోజక వర్గం కాపునాడు అధ్యక్షురాలు ఉమాదేవి జనసేన నాయకులు పాపిరెడ్డి ఉదయ్ వంశీ మోహన్ అశోక్ మరియు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ బోయ సుధ. పాల్గొన్నారు

# క్రిటికల్ ధర్మల్ పవర్ ప్లాంట్‌తో యువతకు ఉపాధి

ఆమదాలవలస లో క్రిటికల్ ధర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రణాలికలు

పర్యటించిన చీఫ్ ఇంజనీర్లు కమిటీ




**ఆమదాలవలస , జనవరి 23 :** క్రిటికల్ ధర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటు తో యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆమదాలవలస నియోజకవర్గం ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. గురువారం నాడు ఆమదాలవలస నియోజకవర్గం లో ఏపి జెన్కో ఆధ్వర్యంలో చీఫ్ ఇంజనీర్ల కమిటీ పర్యటించారు. ఈ మేరకు సరుబుజ్జిలి, బూర్జ మండలాల రెవెన్యూ పరిధిలో క్రిటికల్ ధర్మల్ పవర్ ప్లాంట్ స్థాపనకు గల భూ పరిస్థితులను , వాతావరణ అనుకూలతలను అధ్యయనం చేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ జెన్కో కమిటీ సభ్యులు సి.ఈ ( సివిల్ ) వై సురేష్ బాబు, ఎస్.ఈ జి రామకృష్ణుడు , ఎస్.ఈ డి కృష్ణా రావు , ఈ.ఈ జి వాసుదేవరావు , ఈ ఈ చలపతి రావు,టీడీపి సీనియర్ నాయకులు శివ్వాల సూర్యం , మార్క్ ఫెడ్ స్టేట్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ ,ఎలక్ట్రికల్ ,ఆర్ అండ్ బి ,ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# టిడిపి శ్రీ నారా లోకేష్ గారికి జన్మదిన వేడుకలు




**జనవరి 23 ప్రజా జ్యోతి రిపోర్టర్ గుత్తి కృష్ణ** అనంతపురము జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి ఏపి మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలు నగరంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో శ్రీ నారా లోకేష్ గారికి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి ఈ వేడుకకు జిల్లా పార్టీ అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్ తోపాటు అనంతపురము ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ అనంతపురము అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ హాజరు ఈ కార్యక్రమంలో వెంకటశివుడు యాదవ్ మాట్లాడుతూ లోకేష్ సాగించిన యువగళం పాదయాత్ర ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయింది రాష్ట్రాభివృద్ధికి పాదయాత్ర అనుభవాలు చాలా ఉపయోగపడుతున్నాయి రాబోయే రోజుల్లో లోకేష్ ఆధ్వర్యంలో విభజిత ఆంధ్రప్రదేశ్ ప్రగతిపథంలో ముందుకు వెళుతుందని కార్యకర్తల సంక్షేమం కోసం లోకేష్ గారు చేసిన సేవలు కార్యకర్తలు మరచిపోరని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి ఏపి రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు ఏపి రాష్ట్ర కార్యదర్శులు జి అదెన్న తలారి ఆదినారాయణ మాజీ మేయర్ స్వరూప మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గౌస్ మోద్దీన్ జిల్లా మీడియా ఇంచార్జ్ కూచి హరి పార్టీ నాయకులు సరిపుటి రమణ, కోనంకి గంగారం గంజే నాగరాజు నారాయణస్వామి యాదవ్ పోతుల లక్ష్మీనరసింహులు దళవాయి వెంకటనారాయణ తెలుగు మహిళా రాష్ట్ర నాయకులు స్వప్న సంగా తేజస్విని పార్టీ ముఖ్యులు హాజరైనారు శ్రీ నారా లోకేష్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు... ఇట్లు రామరాజు పల్లి రిపోర్టర్ గుత్తి కృష్ణ ఆచారి

# అంతర్గత సీసీ రోడ్లకు శంకుస్థాపన.



**పోడూరు, జనవరి 23,ప్రజాజ్యోతిన్యూస్.** పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం కొమ్ముచిక్కాలలో గురువారం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు ఆధ్వర్యంలో వేడంగి పాలెం గ్రామంలో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణమునకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెల్లబోయిన పద్మ,మేడిశెట్టి బుజ్జి,గుడాల వెంకట సత్యనారాయణ, కోటి మధుసూదన్,మీసాల సత్యనారాయణ,లంకలపల్లి ప్రసాద్,గుడాల నారాయణరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# వశిష్ట గోదావరి పెరుగులంక భూములు పేదలకు పంచాలి. సిపిఎం



**పోడూరు /పెనుగొండ, జనవరి 23,ప్రజాజ్యోతిన్యూస్.** పశ్చిమగోదావరి జిల్లా సిద్ధాంతం గోదావరి మధ్యలంక వెంబడి పెరిగిన సుమారు 200 ఎకరాలు పేదలకు పంచాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. గురువారం సిపిఎం పార్టీ జిల్లా నాయకత్వం ఆధ్వర్యంలో మండల బృందం గోదావరి పరివాహక ప్రాంతంలోని లంక భూములలో పర్యటించింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా సెక్రటేరియట్ సభ్యులు కే గోపాలన్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా పెరుగు లంక భూములను పంచాలని డిమాండ్ చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకున్న సందర్భం లేదని విమర్శించారు. సిద్ధాంతం గ్రామంలో వందలాది నిరుపేద కుటుంబాలకు కాయ కష్టం తప్ప సెంటు సాగు భూమి లేని దుస్థితి ఉందన్నారు. ఇటీవల తూర్పుగోదావరి జిల్లా నుండి పల్లె పాలెం గ్రామానికి చెందిన కొందరు రైతులు సుమారు 50 ఎకరాలు లంక భూమి ఆక్రమించుకుని సాగు చేస్తున్నారు. ఇప్పటికే సుమారు 400 ఎకరాలు పట్టా సాగుదారులు ఉంటున్న భూముల వెంబడి ఉన్న 200 ఎకరాలను పేదలకు పంచడం ద్వారా వారికి పెద్ద ఎత్తున ఉపాధి కల్పించాలని సిపిఎం డిమాండు చేస్తున్నది. కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్ వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి షేక్ పాదుషా, మండల కమిటీ సభ్యులు కప్పల రత్నరాజు, ఆవుల శ్రీనివాసరావు, గుమ్మడి భాను తదితరులు పాల్గొన్నారు.

# యువనేత శ్రీ నారా లోకేష్ గారికి గుత్తి ఇంచార్జ్ శ్రీ గుమ్మనూరు నారాయణ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు



**జనవరి 23 ప్రజా జ్యోతి రిపోర్టర్ గుత్తి కృష్ణ** గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం సోదరుడు గుత్తి మండలం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ యువగళం పాదయాత్రతో రాష్ట్ర రాజకీయాల్లో ప్రభంజనం సృష్టించి రాష్ట్ర యువత భవిష్యత్తును కాపాడేందుకు కంకణం కట్టుకుని దుర్మార్గుల పాలనను తన కాలి అడుగుల క్రింద అణగదొక్కి అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్ను సస్యశ్యామలం చేసేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న రాష్ట్ర ఐటీ విద్యాశాఖల మంత్రివర్యులు టీటీడీ జాతీయ ప్రధానకార్యదర్శి యువనేత శ్రీ నారా లోకేష్ గారికి గుమ్మనూరు నారాయణ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.. ఇట్లు రామరాజు పల్లి రిపోర్టర్ గుత్తి కృష్ణ ఆచారి

# నేతాజీ స్మారక నాణేల ప్రదర్శన.



**పోడూరు, జనవరి 23,ప్రజాజ్యోతిన్యూస్.** భారతదేశాన్ని దాస్య శృంఖలాలు నుండి విముక్తి చేయడానికి అవిశ్రాంతంగా పోరాడిన భారత స్వతంత్ర సమరయోధుడు ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపకుడు అయిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతిని గురువారం పోడూరు మండలం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చింతల గరువు నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ ముఖచిత్రంతో ముద్రించిన స్మారక నాణెములను పాఠశాలప్రధానోపాధ్యాయులు కొల్లాబత్తుల సూర్య కుమార్ పాఠశాలలో ప్రదర్శించారు. అనంతరం సూర్య కుమార్ మాట్లాడుతూ ఆజాద్ భారత స్వాతంత్ర్య సమరయోధుడు, యువతరంలో స్వాతంత్ర్య కాంక్షను రేకెత్తించిన నిత్య స్ఫూర్తి ప్రదాత,ఆజాద్ హింద్ ఫౌజ్ ని స్థాపించి, సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను హడలెత్తించి అద్వితీయ చరిత్ర సృష్టించిన దేశభక్తుడు, స్వతంత్ర సమరవీరులలో అగ్రగణ్యుడు, అలుపెరుగని ఓటమి లేని పోరాట యోధుడు, మహానేతగా నిలిచారని అన్నారు. ప్రధానోపాధ్యాయుడు, విద్యార్థులు ఆజాద్ కి ఘనంగా నివాళులు అర్పించారు.

# భారతరత్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి.




**పాతపట్నం జనవరి23, ప్రజా జ్యోతి న్యూస్** భారతరత్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి కార్యక్రమం ఒడియా ప్రాథమిక పాఠశాల పాతపట్నంలో ప్రధానోపాధ్యాయులు భీమ సేన పండా అధ్యక్షతన, పాతపట్నం నకు చెందిన రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారశెల్లి రామరాజు ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథులుగా పాతపట్నం మేజర్ పంచాయితీ సర్పంచ్ ప్రతినిధి శిర్ల జాగారావు , రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత విశ్వనాథ బొరడా పాల్గొన్నారు. వీరు మాట్లాడుతూ సాయుధ పోరాటము ద్వారా ఆంగ్లేయులను దేశము నుంచి తరిమి కొట్ట వచ్చునని నమ్మి ఆచరణలో పెట్టినవాడు సుభాష్ చంద్రబోస్ అని , జపాన్ ప్రభుత్వం అందించిన సైనిక, ఆర్థిక, దౌత్య సహకారముతో ఆజాద్ హింద్ ను స్థాపించి బ్రిటిష్ వారిని ఎదిరించారని అన్నారు. రామరాజు మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని, ఒడిస్సా రాష్ట్రానికి చెందిన వాడని ,దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన గొప్ప దేశభక్తుడని అన్నారు. వక్తృత్వ పోటీలు. విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించి, గెలుపొందిని వారికి ట్రస్టు తరుపున విద్యా సామాగ్రి పంపిణీ చేయడం అయినది. ఉపాధ్యాయిణిలు లైన పసుపురెడ్డి ,ప్రీతి పాఢి, స్వధినత పాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఎంజీఆర్ ఆధ్వర్యంలో
# ఘనంగా నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు




**పాతపట్నం జనవరి 23 ప్రజా జ్యోతి న్యూస్.** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఐటి, విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలను పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు వారి కార్యాలయం లో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి, వేడుకలలో భాగంగా ఎమ్మెల్యే కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు,అభిమానుల సమక్షంలో కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం నీలమణి దుర్గ అమ్మవారి గుడి వరకు భారీ బైక్ ర్యాలీగా చేరుకుని లోకేష్ బాబు పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించడం తోపాటు 1001 కొబ్బరికాయలు కొట్టడం జరిగింది. ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం తో పాటు వృద్ధులకు



దుప్పట్లు పంపిణీ చేశారు. అలాగే స్థానిక సి హెచ్ సీ లో రోగులకు బ్రెడ్లు,పండ్లు పంపిణీ చేశారు ఈ జన్మదిన వేడుకలకు ఐదు మండలాలకు ఎన్డీఏ కూటమి నాయకులు,



కార్యకర్తలు,అభిమానులు తదితరులు భారీగా పాల్గొన్నారు.

# లోతగెడ్డ తులసి వరప్రసాద్ రావు ఆధ్వర్యంలో
# ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు




**కొత్తూరు జనవరి23, ప్రజా జ్యోతి న్యూస్** లోతగెడ్డ తులసి వరప్రసాద్ రావు ఆధ్వర్యంలో ఆయన స్వగృహంలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు మాట్లాడుతూ నారా లోకేశ్ 1983 జనవరి 23 న జన్మించాడు. ఆయన నారా చంద్రబాబునాయుడు, భువనేశ్వరిల యొక్క ఏకైక కుమారుడు. ఆయన స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నుండి ఎం.బి.ఎ చేశాడు. కార్నెగీ మెలన్ విశ్వవిద్యాలయం నుండి మేనేజిమెంటు ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ విభాగంలో బి.ఎస్సీ చేసాడు.నారా లోకేష్ 2017 మార్చి 30లో ఆంధ్రప్రదేశ్ శాసనమండలికి ఎన్నికైనాడు. మంత్రి పదవిని చేశారని లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు అన్నారు.. ఎన్.టి.ఆర్ మెమోరియల్ ట్రస్టు లోని హెల్త్ కేర్, విద్య యొక్క ట్రస్టీలలో ఒకరు.లోకేష్ ట్రస్టులో ఆరోగ్యసంరక్షణ కార్యక్రమాన్ని రూపకల్పన చేసాడు. దీనిని పేద ప్రజలు, వారి ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకొనుటకు, వారి అవసరాలకు అనుగుణంగా మంచి ఆరోగ్య సేవలను అందించుటకు ఉపయోగపడే కార్యక్రమంగా రూపొందించారు. ఇది గ్రామీణ, పట్టణ ప్రజలకు చేరువయ్యే కార్యక్రమం. ఆయన రక్త నిధులు (బ్లడ్ బ్యాంకులు), హెల్త్ క్యాంపులు (మొబైల్ క్లినిక్స్, నేత్ర శిబిరాలు) నిర్వహిస్తున్నాడు.యువగళం (వాయిస్ ఆఫ్ ది యూత్'), తెలుగుదేశం పార్టీ . కార్యక్రమం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఆంధ్రప్రదేశ్ యువతను భాగస్వామ్యం చేసేందుకు, రాష్ట్ర రాజకీయ ప్రక్రియలో చురుగ్గా పాల్గొనేలా ప్రోత్సహించేందుకు, నిర్భయంగా తమ గళాన్ని వినిపించేందుకు యువగళం పాదయాత్రను చేపట్టారు. కూటమి ప్రభుత్వం ఏర్పడడంలో ప్రధాన పాత్ర వహించారనీ పాతపట్నం నియోజక వర్గ సీనియర్ నాయకులు లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు అన్నారు. ఈ కార్యక్రమం లో లోతుగెడ్డ లక్ష్మి నారాయణ నాయుడు, రేగేటి కన్నయ్య స్వామి, కోయిలాపు సంజివరావు, ఎంపీటీసీలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు టీడీపీ నాయకులు, కార్యకర్తలు మొదలగు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గుంతకల్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ
## గుంతకల్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా...
## సాయి పోగు వీరేష్ బాబు ఎన్నిక

**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి గుంతకల్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంకు సంబంధించిన 27 విభాగలకు సంబంధించిన ప్రకటన విడుదల చేశారు. ఇందులో గుంతకల్లు నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షుడిగా సాయి పోగు వీరేష్ బాబు ను నియమించటం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వైయస్సార్ సిపి వీరేష్ బాబు మాట్లాడుతూ నా పైన విశ్వాసంతో,నమ్మకంతో ఇచ్చిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని. ఎస్సీ సామాజిక వర్గానికి ఏ సమస్య వచ్చినా ఎదుర్కొంటున్న, పరి ష్కారానికి ప్రభుత్వం పై రాజీలేని పోరాటాలు చేస్తానని. ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గడుతూ..చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వం చేసిన మోసాన్ని వివరిస్తూ.. క్షేత్రస్థాయిలో ఎస్సీ సెల్ విభాగాని బలోపేతం చేసి.. వైఎస్ జగన్ ను సిఎం చేయడమే లక్ష్యంగా పని చేస్తామని. ఈ సందర్భంగా మాజి సీఎం జగన్ మోహన్ రెడ్డి కి అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి కి గుంతకల్లు మాజీ శాసన సభ్యులు వై. వెంకట్రామిరెడ్డి కి జిల్లా ఉపాధ్యక్షులు నైరుతి రెడ్డి కి పార్టీ పెద్దలకు,నాయకులకు,కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను.




## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు
### యువగళం పాదయాత్ర ఏపిలోనే సరికొత్త అధ్యయనం
### ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్



**ఆమదాలవలస , జనవరి 23 :** యువగళం పాదయాత్రతో ఆంధ్ర ప్రదేశ్ మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ఆంధ్ర రాష్ట్రంలోనే సరికొత్త అధ్యాయనాన్ని సృష్టించారని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. నారా లోకేష్ జన్మదినోత్సవం సందర్భంగా ఆమదాలవలస లో ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బర్త్ డే కేక్ ను కట్ చేసి అభిమానులకు , కార్యకర్తలకు పంచి పెట్టి నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి , రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. తెదేపా జాతీయ నాయకులు , విద్యా శాఖ మంత్రిగా నారా లోకేష్ విద్యా ప్రమాణాల మెరుగుకు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు , కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.



## టిడిపి కార్యాలయంలో
## మంత్రి నారా లోకేష్ జన్మదిన సంబరాలు.



**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** ఈరోజు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తన సోదరుడు లిగుమ్మనూరు నారాయణ స్వామి లినారా చంద్రబాబు నాయుడు తనయుడు ఐటి శాఖ మంత్రులు నారా లోకేష్ బాబు 42వ పుట్టినరోజు నీ పురస్కరించుకొని ఈరోజు గుంతకల్లు పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నందు జన్మదిన శుభాకాంక్షలు గుమ్మనూరు నారాయణస్వామి తెలిపారు మరియు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మొట్టమొదటిగా పుట్టినరోజు సందర్భం యువ్వగలం అధినేత నారా లోకేష్ కార్యకర్తల కోసం నాయకుల కోసం ఏ కార్యకర్త కూడా అధైర్య పడకుండా వాళ్లకి భరోసాగా ఉండి ఈరోజు దేశంలోనే ఏ పార్టీకి లేనంతగా సభ్యత లు కూడా కోటిపైగా సభ్యతలు విజయవంతంగా చేసినందుకు కూడా మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతూ అనంతరం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జనసేన నాయకులు బిజెపి నాయకులు కూడా నారా లోకేష్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## సిరిపురం తేజేశ్వరరావు కి అభినందనల వెల్లువ..




**పాతపట్నం జనవరి23, ప్రజా జ్యోతి న్యూస్..** శ్రీకాకుళం జిల్లా భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు కి భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పుష్పగుచ్ఛములు అందించి దుస్సాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీకాకుళం జిల్లా తూర్పు కాపు సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు, బిజెపి నూతన అధ్యక్షులు కు పుష్పగుచ్ఛములు అందించి దుస్సాలువుతో సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సవ్వాన ఉమామహేశ్వరి, సవ్వాన వెంకటేశ్వరరావు, విశ్వనాథం, మాధవరావు, మురళీకృష్ణ, చల్ల వెంకటేశ్వరరావు, గాంధీ, చిట్టి తవుడు, రూప్ప బాలకృష్ణ, గండివలస సోమేశ్వరరావు, ఉమామహేశ్వరరావు, తిరుపతి రావు, చల్లా ఈశ్వరరావు, తూర్పు కాపు సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు ఇజ్జాడ శ్రీనివాసురావు , కెళ్ల సురేష్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## గుంతకల్ రైల్వే డిఆర్ఎం కు పలు సమస్యలపై
## ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం వినతి

**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి :** ఈరోజు గుంతకల్ రైల్వే డి ఆర్ ఎం ఆఫీస్ నందు నూతనంగా వచ్చినటువంటి డిఆర్ఎం ని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరులు గుమ్మనూరు నారాయణస్వామి తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ కలిసి ఆకాంక్షలు తెలిపారు అనంతరం గుంతకల్ పట్టణంలో రైల్వే బ్రిడ్జ్, ధర్మవరం గెట్ కసాపురం బ్రిడ్జ్, హనుమాన్ సర్కిల్ నాయి బ్రాహ్మణ కాలనీ నందు ఉన్న అక్కడ నెలకొన్న సమస్యలను పరిష్కరించి ఫుట్ పాత్ బ్రిడ్జిలను నిర్మించి పట్టణ ప్రజల సమస్యలను తీర్చాలని వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్ , తలారి మస్తానప్ప , రైల్వే కాంట్రాక్టర్లు, టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్రోన్లు ఉన్నాయి జాగ్రత్త





**అసాంఘిక కార్యకలాపాలకు పోలీసుల చెక్**

**అక్రమ రవాణా లపై పోలీసుల ఉక్కుపాదం**

**ఆమదాలవలస ,జనవరి 23:** నేర నియంత్రణకు జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా గురువారం నాడు ఆమదాలవలస ఎస్. ఐ బాలరాజు , సరుబుజ్జిలి ఎస్. ఐ ప్రళయిక బహిరంగ ప్రదేశాల్లో గంజాయి , మద్యం తాగడం , జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలకు డ్రోన్ తో అడ్డుకట్ట వేసేందుకు చర్యలు చేపట్టారు. ఈ మేరకు ఆమదాలవలస లో సంఘమయ్య కొండ పరిసర ప్రాంతాల్లో డ్రోన్ ఎగురవేసి అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి సారించారు. వీటితో పాటు సరుబుజ్జిలి,ఎల్.ఎన్ పేట జంక్షన్ ,తో టాడ, గోపినగరం , మెటక్కి వలస గ్రామాల్లో,ప్రవేట్ ట్రావెల్స్ లలో డాగ్ స్క్వాడ్ తో మాదక ద్రవ్యాల అక్రమ రవాణా పై ఉక్కుపాదం మోపారు. ప్రతీ ఒక్క వాహనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ శివార్లలో పేకాట ఆడటం , గంజాయి సేవించడం , అమ్మాయిలని ఈవ్ టీజింగ్ చేయడం , మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడటం , చోరీలకు పాల్పడటం వంటి నేరాలకు ఎవరైనా పాల్పడేవారికి డ్రోన్లతో చెక్ పెట్టవచ్చునన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

**హెచ్చరిక బోర్డులు ,జంగిల్ క్లియరెన్స్ నిర్వహించిన ఎస్. ఐ సత్యన్నారాయణ**





**పొందూరు , జనవరి 23 :** రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా పొందూరు మండల కేంద్రంలో ప్రమాదాలు తరచుగా సంభవించే ప్రాంతాలను స్థానిక ఎస్. ఐ సత్యన్నారాయణ గుర్తించారు. ఈ మేరకు ప్రమాదాలు సంభవించే మలుపులు వద్ద హెచ్చరిక బోర్డులు, బ్యారిగేట్లు ఏర్పాటు చేశారు. అనంతరం రోడ్డు కు ఇరుప్రక్కల ఉన్న తుప్పు మొక్కలను జెసీబీ సహాయంతో తొలగించి జంగిల్ క్లియరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరగడానికి కారణం రోడ్డు భద్రతా నియమాలను పాటించకపోవ డమే అన్నారు. తరచూ ప్రమాదాలు సంభవించే ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తామని ,డ్రైవర్లు వాహనాలను జాగ్రతగా నడపాలని సూచించారు. అతివేగంగా వాహనాలను నడపరాదని ,ప్రతీ ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తూచా తప్పకుండా పాటించాలని సూచించారు.

## గుంతకల్ రైల్వే డిఆర్ఎం కు పలు సమస్యలపై ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం వినతి



**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి :** ఈరోజు గుంతకల్ రైల్వే డి ఆర్ ఎం ఆఫీస్ నందు నూతనంగా వచ్చినటువంటి డిఆర్ఎం ని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరులు గుమ్మనూరు నారాయణస్వామి తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ కలిసి ఆకాంక్షలు తెలిపారు అనంతరం గుంతకల్ పట్టణంలో రైల్వే బ్రిడ్జ్, ధర్మవరం గెట్ కసాపురం బ్రిడ్జ్, హనుమాన్ సర్కిల్ నాయి బ్రాహ్మణ కాలనీ నందు ఉన్న అక్కడ నెలకొన్న సమస్యలను పరిష్కరించి ఫుట్ పాత్ బ్రిడ్జిలను నిర్మించి పట్టణ ప్రజల సమస్యలను తీర్చాలని వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్ , తలారి మస్తానప్ప , రైల్వే కాంట్రాక్టర్లు, టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుంతకల్ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులుగా అబ్దుల్ భాసిద్ ఎన్నిక



**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి** కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి గుంతకల్లు %వా=% కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంకు సంబంధించిన 27 విభాగలకు సంబంధించిన ప్రకటన విడుదల చేశారు. ఇందులో గుంతకల్లు నుంచి %వా=% కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడిగా అబ్దుల్ భాసిద్ ను నియమించటం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన %వా=జ్రా% యువజన విభాగం అధ్యక్షుడు అబ్దుల్ భాసిద్ మాట్లాడుతూ నా పైన విశ్వాసంతో,నమ్మకంతో ఇచ్చిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని. విద్యార్థులు, యువతి యువకులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పై రాజీలేని పోరాటాలు చేస్తానని.
ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గడుతూ..చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వం విద్యార్థులు, నిరుద్యోగులకు చేసిన మోసాన్ని వివరిస్తూ.. క్షేత్రస్థాయిలో యువజన విభాగాన్ని బలోపేతం చేసి.. వైఎస్ జగన్ ను సిఎం చేయడమే లక్ష్యంగా పని చేస్తామని. ఈ సందర్భంగా మాజి సీఎం జగన్ మోహన్ రెడ్డి కి అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి కి గుంతకల్లు మాజీ శాసన సభ్యులు వై. వెంకట్రామిరెడ్డి కి జిల్లా ఉపాధ్యక్షులు నైరుతి రెడ్డి కి మంజునాథ్ రెడ్డి కి పార్టీ పెద్దలకు,నాయకులకు,కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను.

## కలెక్టర్ ఆదేశాలతో కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రజల సౌకర్యం కోసం షెడ్లు



**బాపట్ల జిల్లా ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్** బాపట్ల జిల్లా కలెక్టరేట్ లో ప్రజల సౌకర్యం కోసం తాత్కాలిక షేడ్స్ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అధికారులకు సూచించారు గురువారం స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా నలుమూలల నుండి సమస్యలపైవచ్చే ప్రజల కోసం టాయిలెట్స్ భోజన సదుపాయాలు చేనేత వస్త్రాల ప్రదర్శన ప్రకృతి వ్యవసాయంతో పండించిన కూరగాయల ప్రదర్శన ఏర్పాటు చేసేందుకు కలెక్టర్ కార్యాలయ ప్రాంగణం లో 4 రకాలు షేడ్స్ నిర్మించడానికి కలెక్టర్ పరిశీలించారు ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## టిడిపి పార్టీ కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు జరిపించిన ఎమ్మెల్యే



**బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ విద్య శాఖల మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ నాయకులు కార్యకర్తలతో కలిసి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు కేక్ కట్ చేసి వచ్చిన నాయకులకు కార్యకర్తలకు పంచిపెట్టారు అనంతరం నూతన సంవత్సరం మరియు సంక్రాంతి ప్రజాజ్యోతి దినపత్రిక సంస్థ జర్నలిస్ట్ డైరీని ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో బాపట్ల బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ బాపట్ల పట్టణ అధ్యక్షులు గొల్లపల శ్రీనివాసరావు మండల పార్టీ అధ్యక్షుడు ముక్కాల సాంబశివరావు ఎమ్మెస్ సాఫ్ట్వేర్ ఇనిస్ట్యూట్ అధినేత శేషు ప్రజా జ్యోతి దినపత్రిక స్టేట్ కోఆర్డినేటర్ ఆనంద్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ పంచాయతీ రాజ్ వింగ్ అధ్యక్షులుగా కావలి తిక్కస్వామి ఎన్నిక



**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి గుంతకల్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంకు సంబంధించిన ప్రకటన విడుదల చేశారు. ఇందులో గుంతకల్లు నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీ వింగ్ విభాగం అధ్యక్షుడిగా తిక్క స్వామి ను నియమించటం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వైయస్సార్ సిపి తిక్క స్వామి మాట్లాడుతూ నా పైన విశ్వాసంతో,నమ్మకంతో ఇచ్చిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని ఏ సమస్య వచ్చినా, పరిష్కారానికి ప్రభుత్వం పై ఒత్తిడి చేస్తానని. ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గడుతూ. పంచాయతీ వింగ్ విభాగాని బలోపేతం చేసి.. లక్ష్యంగా పని చేస్తామని. ఈ సందర్భంగా మాజి సీఎం జగన్ మోహన్ రెడ్డి కి గుంతకల్లు మాజీ శాసన సభ్యులు వై. వెంకట్రామిరెడ్డి కి జిల్లా ఉపాధ్యక్షులు నైరుతి రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు

## పామిడి పట్టణ మరియు మండల కూటమి సభ్యులకు నమస్కారం



**ప్రజా జ్యోతి రిపోర్టర్ సుబ్బు పామిడి** రేపటి రోజున మాజీ మంత్రి వర్యులు, కీర్తిశేషులు పరిటాల రవీంద్ర వర్ధంతి సందర్బంగా గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన తనయుడు యువనాయకుడు . గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు పామిడి పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఉదయం 10 గంటలకు పరిటాల రవీంద్ర కి నివాళులు అర్పించడం జరుగుతుంది,కావున కూటమి నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరడమైనది.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్న ప్రాంతీయ పశువైద్యశాల సిబ్బంది.



**పాతపట్నం జనవరి 23 ప్రజా జ్యోతి న్యూస్** సుభాష్ చంద్రబోస్ మన భారతీయులందరికీ ఆదర్శ పాత్రుడని పాతపట్నం ప్రాంతీ య పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మంచు కరుణాకర్ రావు అభిప్రాయపడ్డారు. స్థానిక పశు వైద్యశాలలో పశువైద్య సిబ్బందితోపాటు ఆయన నేతాజీకి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేతాజీ స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ వారిని అణగ తొక్కడం లో ప్రముఖ పాత్ర పోషించారని చెప్పారు .ఆయన ధైర్యసాహసాలు యువతకు ఆదర్శప్రాయ మని చెప్పారు. హింసను ఎదిరించడంలో మరియు అన్యాయాన్ని ఎదుర్కొనడంలో నేతాజీ చూపిన బాటలు అందరికీ కూడా ఆదర్శమని అన్నారు ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులతో పాటు సిబ్బంది గుణాలమ్మ, కుమారి, విజయ్ కుమార్ , శ్యామ్ సుందర్ ,యశ్వంత్, రామ్మోహన్, మోహన్ కృష్ణ, నారాయణ ,డాక్టర్ కిరణ్ ,సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుల సేవలు సమాజానికి అవసరం

**ప్రజా సమస్యల పరిష్కారంలో పాత్రికేయుల పాత్ర కీలకం**

**ఘనంగా ప్రెస్ క్లబ్ నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన వైకాపా జిల్లా అధికార ప్రతినిధి కోట గోవింద రావు**



**ఆమదాలవలస , జనవరి 23 :** నిజాన్ని నిర్భయంగా ప్రజా సమస్యలను సమాజం ముందుకు తీసుకువస్తున్న పాత్రికేయుల సేవలు నేటి సమాజానికి అత్యంత అవసరమని వైఎస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి కోట గోవింద రావు అన్నారు. గురువారం నాడు ప్రెస్ క్లబ్ ఆమదాలవలస నూతన క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసమస్యలు పరిష్కారందిశగా పయనింప జేయడానికి ముఖ్య భూమిక పోషించడంలో పత్రికలే కీలకమన్నారు. అందుకే నేటికీ,భవిష్యత్ లో కూడా ఈ సమాజానికి పత్రికలు ఎంతో దోహదపడి,మంచి వాతావరణానికి దిక్సూచిలా పనిచేస్తాయన్నారు.సమాజంలో పత్రికారంగంలో పని చేసేవారికి, జర్నలిజంనకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని, ఆ గుర్తింపును కాపాడుకోవడానికి ప్రతి ఒక్క జర్నలిస్ట్ వాస్తవికతను ప్రజలకు చేరవేయాలన్నారు. జిల్లాల్లో ఉన్న మిగతా మండలాల్లో ఉన్న పాత్రికేయులు ప్రెస్ క్లబ్ ఆమదాలవలస వారిని ఆదర్శంగా తీసుకునేలా మరింత ఉన్నతమైన సేవల్ని అందజేయాలని తెలిపారు.

# 20 లక్షల ఉద్యోగాలే లోకేష్ లక్ష్యం







- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- ఘనంగా లోకేశ్ జన్మదిన వేడుకలు
- విద్యార్థినులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ

**పెనుగొండ జనవరి 23** :రాష్ట్రంలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు ఉద్యోగాలు కూడా కల్పించాలన్నదే టీడీపీ యువ నాయకుడు, మంత్రి నారా లోకేశ్ లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళిశాఖ మంత్రి మంత్రి సవిత తెలిపారు. మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలను రాంపురంలో మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల బాలికల పాఠశాల, జిల్లా పరిషత్ హై స్కూల్ లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారన్నారు. అనంతరం నిర్వహించిన సభలో మంత్రి సవిత మాట్లాడారు. గడిచిన అయిదేళ్లలో రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైపోయిందన్నారు. ఈ దశలో మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నారా లోకేశ్ ఏరికోరి విద్యా శాఖను తీసుకున్నారన్నారు. నిర్వీర్యమైపోయిన విద్యా వ్యవస్థను గాడిలో పెట్టేపనిలో పడ్డారన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనందించడానికి రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. ఇందుకోసం ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో భారీ ఎత్తున మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారన్నారు. కేవలం నాణ్యమైన విద్య అందించడమే కాకుండా, ఉద్యోగాలు కూడా కల్పించాలన్న లక్ష్యంతో రాష్ట్రంలోకి పెద్ద ఎత్తున పరిశ్రమలను తీసుకొస్తున్నారన్నారు. మన విద్యార్థుల మేధో శక్తిని ఇక్కడే వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఆయా పరిశ్రమలకు తగ్గట్లు స్కిల్ పెంపుదలకు విద్యార్థులకు శిక్షణ కూడా ఇస్తున్నారన్నారు. గడిచిన అయిదేళ్ల కాలంలో రాష్ట్రంలో అన్ని వ్యవస్థలూ గాడి తప్పాయని, పాలన కుంటుపడిందని మంత్రి సవిత తెలిపారు. ఈ నేపథ్యంలో మంత్రి నారా లోకేశ్ యువ గళం పాదయాత్ర నిర్వహించి ప్రజలకు అండగా నిలిచారన్నారు. అదే సమయంలో వైసీపీని మట్టి కరిపించి, టీడీపీ కూటమి విజయానికి కీలకపాత్ర పోషించారన్నారు. కార్యకర్తలకు, నాయకులకు అండగా ఉంటూ భరోసా నింపుతున్నారని మంత్రి నారా లోకేశ్ ను సవిత కొనియాడారు. దేశంలోనే ఏ రాష్టంలోనూ లేనివిధంగా రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పేరెంట్స్ సమావేశాలు నిర్వహించిన ఘనత లోకేశ్ దేనని మంత్రి సవిత కొనియాడారు. ఏ పాఠశాలలో విద్యార్థుల హాజరు తక్కువయితే వెంటనే సంబంధిత పాఠశాల సిబ్బందికి సమాచార మందిస్తారని, ఇది లోకేశ్ కు విద్యా వ్యవస్థ బలోపేతంపై తనకున్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని మంత్రి తెలిపారు.

**కేజీబీవీ ఏర్పాటుకు కృషి**

రానున్న టెన్త్ పరీక్షల్లో వంద శాతం మేర ఫలితాలు సాధించాలని విద్యార్థినులకు మంత్రి సవిత సూచించారు. ఎంజేపీ స్కూల్ కు శాశ్వతభవనం నిర్మించే బాధ్యత తనదని, వచ్చే పదో తరగతి ఫలితాల్లో వంద శాతంఫలితాలు సాధిస్తే, అదే మీరు తనకు ఇచ్చే బహుమతి అని మంత్రి తెలిపారు. పెనుకొండలో కస్తూర్బా బాలికా విద్యాలయం ఏర్పాటు కు కృషి చేస్తున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు.

**20 లక్షల ఉద్యోగాలే కల్పనే లోకేశ్ లక్ష్యం**

అనంతరం తనను కలిసిన విలేకరులతో మంత్రి సవిత మాట్లాడారు. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటులో కీలకంగా వ్యవహరించిన మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా, పండగ వాతావరణంలో జరుపుకుంటున్నారని తెలిపారు. రాష్ట్రంలో విద్యార్థులకు విద్యతో పాటు ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యంతో లోకేశ్ ప్రణాళికలు రచించుకున్నారన్నారు. ఈ నేపథ్యంలో కేవలం 7 నెలల కాలంలో ఎన్నో పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకొచ్చారన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా 20 లక్షల ఉద్యోగాల కల్పనకు కట్టుబడుతూ, రాష్ట్రానికి మరిన్ని పరిశ్రమలు తీసుకురాడానికి సీఎం చంద్రబాబుతో కలిసి మంత్రి లోకేశ్ దావోస్ లో నిర్వహిస్తున్న వరల్డ్ ఎకానమిక్ ఫోరంలో పాల్గొన్నారన్నారు. లోకేశ్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన రోజు నుంచే పూల బొకేలు, పూల దండలు తీసుకురావొద్దని, విద్యార్థులకు అవసరమయ్యే పుస్తకాలు, పెన్నులు ఇవ్వాలని సూచిస్తున్నారన్నారు. ఆయన బాటలోనే నడుస్తూ, తాను కూడా పూల బొకేలు, పూల దండలకు బదులు పుస్తకాలు, పెన్నులు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇలా సేకరించిన పుస్తకాలు, పెన్నులను విద్యార్థులకు అందజేస్తున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# నారాయణను మంత్రి పదవి నుంచి తొలగించాలి

- రాష్ట్రం నుంచి నారాయణ, చైతన్య విద్యా సంస్థలను తరిమి వేయాలి..
- నారాయణ, చైతన్య విద్యా సంస్థలలో జరిగిన సంఘటనలపై న్యాయ విచారణ జరిపించాలి.
- డా. పోతుల నాగరాజు, వ్యవస్థాపకులు, రిజర్వేషన్ల పరిరక్షణ సమితి. (RPS ) డిమాండ్.

**అనంతపురం జనవరి 23:** రాష్ట్ర మంత్రిగా ఉన్న నారాయణను వెంటనే మంత్రి పదవి నుంచి తొలగించాలని నారాయణ కాలేజీల్లోస్కూల్ లో జరుగుతున్న ఆత్మహత్యలు పై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డాక్టర్ కోతుల నాగరాజు వ్యవస్థాపకులు రిజర్వేషన్లు పరిరక్షణ సమితి డిమాండ్ చేశారు. ప్రతి రోజు విద్యార్థుల ఆత్మహత్యలతో రాష్ట్రంలో నారాయణ, చైతన్య విద్యాసంస్థలు మృత్యువుకు కేంద్రాలుగా ఉన్నాయని.ఇక్కడ చదువు కోసం పిల్లల భవిష్యత్తు కోసం అని తల్లి తండ్రులు తమ కష్టాలను లెక్కచేయకుండా అప్పులు చేసి ఈ విద్యా సంస్థ లలో చేరిపిస్తే, ఇక్కడ పిల్లలకు చదువు కంటే అక్కడ వారు పెట్టే హింస ఎక్కువ అయినట్లు కనిపిస్తుంది. ప్రతి రోజు రాష్ట్రం లో ఎక్కడో ఒక చోట విద్యార్థులు ఆత్మహత్య లకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా తెలుగు రాష్టాలలో ఇది జరుగుతుంది.మరి అధికారులు ఏమి చేస్తున్నారు, ప్రజాప్రతినిధులు ఏమి చేస్తున్నారు, ఈ విధంగా ఎంతో భవిష్యత్తు ఉన్న పిల్లలు ఇలా అర్ధాంత రంగా జీవితాల ను కోల్పోతూ ఉంటే, ఆ పిల్లల భవిష్యత్తు కోసం ఎన్నో కళలు కన్నా తల్లి తండ్రుల పరిస్థితి ఎలా ఉంటుంది, వారి కడుపు కోత ను ఎవరు తీరుస్తారు. సమాధానం చెప్పాలి, ఈ ఆత్మహత్య లకు పూర్తి బాధ్యత ప్రభుత్వం దే ఎందుకంటే వాటిని పర్యవేక్షణ చేయవలసిన బాధ్యత ప్రభుత్వం దే అనుమతులు ఇవ్వడం మాత్రమే కాదు, ఆ యాజమానికి రాష్ట్ర కేబినెట్ లో కూడా అవకాశం ఇచ్చారు. ఇక అక్కడ జరుగుతున్న అక్రమాలకు ఎవరికి చెప్పుకోలేని పరిస్థితి దాపూరించినది. కేవలం వేలకు, వేలు ఫీజులను వసూలు చేయడం, కట్టని వారిని వేదించడం వల్ల పిల్లలు వారి బాధను ఎవరికి చెప్పుకోలేని పరిస్థితి లో ఇలా జీవితాలను ముగిస్తున్నారు. ఇది చాలా బాధ కరమైన విషయం. అందుకే నారాయణ ను వెంటనే మంత్రి పదవి



నుంచి తొలగించి, పిల్లల ఆత్మహత్య లకు కారణం అయినా వారి పై హత్య కేసు ను నమోదు చేయాలని, మరణించిన విద్యార్థుల తల్లి తండ్రులకు ఒక కోటి రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలని, ఆ విద్యా సంస్థ ల అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాము.

## నారా లోకేష్ తో రాష్ట్ర భవిష్యత్ , విద్య ఉపాధి అవకాశాలు సాధ్యం

టిడిపి ముస్లిం శ్రేణులు





**కనిగిరి జనవరి 23** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో గురువారం ఐటి, విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పామూరు మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు కేక్ కట్ చేసి టిడిపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పేద బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి గా నారా లోకేష్ ఉన్నారని, యువగళం పాదయాత్ర ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకున్న లోకేష్ రాష్ట్ర మంత్రిగా ప్రజల సమస్యల పరిష్కారానికి, అలాగే సూపర్ సిక్స్ పథకాలు అమలుకు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు షేక్ ఖాజా రహమతుల్లా, బిజెపి నాయకులు కొండిశెట్టి వెంకటరమణయ్య, మండల తెలుగు యువత అధ్యక్షులు ఉప్పలపాటి హరిబాబు, టిడిపి నాయకులు బొల్లా నరసింహారావు, మాజీ సర్పంచ్ డివి మనోహర్ ప్రసాద్, దేవరపు మాల్యాద్రి,షేక్ గౌస్ బాషా, పాలపర్తి వెంకటేశ్వర్లు, నరసింగు సాంబశివరావు, తడికమళ్ల సుబ్బారావు, షేక్ జిలాని భాష, అడుసుమల్లి ప్రభాకర్, షేక్ షంషూర్, షేక్ హాజీ గౌస్, మొబీనా మౌలాలి, ఫత్తు మస్తాన్, మాచర్ల రహిమాన్, మెంటా నరసింహారావు, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జీవన సాఫల్య పురస్కారాలకు హాజరైన అతిరథ మహారథులు







- "స్వామి వివేకానంద జయంత్యుత్సవము - 2025"
- వివేకానంద విగ్రహానికి నివాళు లర్పించిన ఎమ్మెల్యే నల్లమిల్లి.

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనవరి 23:** అనపర్తి మండలం అనపర్తిలో శ్రీ రామకృష్ణ సేవా సమితి, అనపర్తి ఆధ్వర్యంలో "స్వామి వివేకానంద జయంత్యుత్సవము - 2025" సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి నివాళులర్పించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. స్వామి వివేకానంద జీవన సాఫల్య పురస్కార గ్రహీతలు - 2025 సిబిఐ పూర్వపు జాయింట్ డైరెక్టర్ శ్రీ లక్ష్మినారాయణ. అవనిగడ్డ శాసన సభ్యులు,ఆంధ్రప్రదేశ్ శాసనసభ పూర్వ ఉప సభాపతి శ్రీ మండలి బుద్ధప్రసాద్, చిలుకూరు శ్రీ బాలాజీ దేవస్థానం, ప్రధాన అర్చకులు శ్రీమాన్ సి. యస్. రంగరాజన్, ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖ సలహాదారు,బ్యారేజీల నిపుణులు శ్రీ నాగినేని కన్నయ్య నాయుడు. స్వామి వివేకానంద ఎక్సెన్స్ అవార్డ్ గ్రహీత - 2025 తిరుపతి గౌడీయ సంప్రదాయకులు,ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త శ్రీమాన్ రాధామనోహర్ దాస్ ప్రభూజీలను సత్కరించి,అవార్డ్స్ అందించి శుభాకాంక్షలు తెలిపిన అనపర్తి శాసనసభ్యులు శ్రీ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రాజమహేంద్రవరం, శ్రీరామకృష్ణ మఠం మరియు మిషన్ అధ్యక్షులు శ్రీమత్ స్వామి పరిజ్ఞేయానందజీ మహరాజ్. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,శ్రీ రామకృష్ణ సేవా సమితి సభ్యులు, అభిమానులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్యదక్షత గల ప్రజానాయకుడు లోకేష్ ఎంపి కేశినేని శివనాథ్



**విజయవాడ వెస్ట్ ప్రజా జ్యోతి రిపోర్టర్ చంద్రశేఖర్** విజయవాడ 4వ డివిజన్ లో లోకేష్ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసిన రాష్ట్ర అధ్యక్షుడు పల్లా ఎంపి కేశినేని ఎమ్మెల్యే గద్దె సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన విజయవాడ క్రమశిక్షణ పట్టుదల కార్యదక్షతకు మారుపేరు మంత్రి నారా లోకేష్ అని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ పేర్కొన్నారు విద్య,ఐటీ శాఖల మంత్రిగా ప్రజాభివృద్ధి ధ్యేయంగా సేవలందిస్తూ ప్రజా నాయకుడిగా మన్ననలు అందుకోవటం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు తూర్పు నియోజకవర్గం 4వ డివిజన్ లోని శ్రీనివాస్ నగర్ బ్యాంక్ కాలనీ లో జరిగిన నారా లోకేష్ జన్మదిన వేడుకల్లో టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ యాదవ్ ఎంపి కేశినేని శివనాథ్ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ పాల్గొని కేక్ కట్ చేశారు మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ చేశారు అనంతరం ఆ ప్రాంతంలో రూ 19.92 లక్షలతో నిర్మించనున్న దీప్తి భవన్ సిసి రోడ్డు నిర్మాణ పనులకు టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ యాదవ్ ఎంపి కేశినేని శివనాథ్ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ కలిసి శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్ కార్పొరేటర్ దేవినేని అపర్ణ టిడిపి నాయకులు జాస్తి కృష్ణారావు, గోపాలకృష్ణ యలమంచిలి రాజా యలమంచిలి రాజేంద్రప్రసాద్ కోడూరి ఆంజనేయ వాసు సర్కిల్ 3 ఈఈ స్రామాజ్యం డి.ఈ రామారావు ఎ.ఈ దీక్షిత్ లతో పాటు ఎన్డీయే నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## శ్రీ సత్యనారాయణ స్వామి సన్నిధిలో ముదునూరి



**అన్నవరం టెంపుల్ ప్రజా జ్యోతి రిపోర్టర్ ప్రసాద్** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం అన్నవరం శ్రీ సత్యన్నారాయణ స్వామి వారి సన్నిధిలో సత్యగిరి హరిహర సదన్ లో ఓంశాంతి వారి ఆహ్వానం మేరకు బ్రహ్మకుమారీస్ వారి ఆధ్వర్యంలో సర్వగుణ సంపన్నతా యోగ భట్టి కార్యక్రమానికి పాల్గొన్న ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో అన్నవరం సీనియర్ నాయకులు కొండపల్లి అప్పారావు ఎంపీటీసీ దడల సతీష్ వైస్ సర్పంచ్ బొబ్బిలి వెంకన్న వార్డు నెంబర్ గుళ్ల ఆనంద్ వార్డు నెంబర్ కొండి సూరిబాబు ఎల్ఐసి నాయుడు పోకనాటి వెంకట్వేశ్వరరావు జువ్వల దొరబాబు తదితరులు పాల్గొన్నారు

## గ్రేడ్ -4 పదోన్నతి పొందిన పంచాయతీ కార్యదర్శులుగా పక్కుర్తి శ్రీనివాసరావు లొండ గంగాధర్



**ప్రత్తిపాడు ప్రజా జ్యోతి రిపోర్టర్ శ్రీను** కాకినాడ జిల్లా నియోజకవర్గమైన ప్రత్తిపాడు మండలంలోని గ్రామ సచివాలయ కార్యదర్శులకు గ్రేడ్- 4 పంచాయతీ కార్యదర్శులుగా పదోన్నతి లభించింది ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం గ్రేడ్-5 కార్యదర్శులకు పంచాయతీ గ్రేడ్ -4 కార్యదర్శులుగా పదోన్నతులు కల్పించిన విషయం తెలిసిందే అందులో భాగంగా మండలంలో ఇద్దరు గ్రామ సచివాలయ గ్రేడ్-5 కార్యదర్శులు ఉండగా వారిలో నియోజవర్గ కేంద్రమైన ప్రత్తిపాడు నుండి పక్కుర్తి శ్రీనివాసరావు పోతులూరు నుండి లొ%శీ%డ గంగాధర్ లకు ఈ పదోన్నతి లభించింది ఈ పదోన్నతి పొందిన కార్యదర్శులకు ఎంపీడీవో ఈవోపీఆర్డి, తోటి గ్రామ పంచాయితీ కార్యదర్శులు గ్రామ సచివాలయ సిబ్బంది స్థానిక సర్పంచులు ఎంపీటీసీలు అభినందనలు తెలియజేశారు

## ప్రశాంత ధర్మవరం మే మా లక్ష్యం

- పోలీసుల విధి నిర్వహణలో మా జోక్యం ఎక్కడా ఉండదు
- లినూతన డీఎస్పీ హేమంత్ కుమార్ తో ఎమ్మెల్యే పరిటాల సునీత పరిటాల శ్రీరామ్
- ఎమ్మెల్యే సునీతతో డీఎస్పీ హేమంత్ మర్యాదపూర్వక భేటి



**అనంతపురం జనవరి 23:** సత్యసాయి జిల్లాలోని ధర్మవరం పట్టణం ప్రశాంతంగా ఉండటమే తమ లక్ష్యమని ఎవరు తప్పు చేసినా కఠినంగా శిక్షించాలని రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీత పోలీసు అధికారులకు సూచించారు కూటమి ప్రభుత్వం వచ్చాక.. ధర్మవరం సబ్ డివిజన్ లో శాంతి భద్రతలు బాగున్నాయని.. ఈ ప్రాంతాన్ని ప్రశాంతతకు మారు పేరుగా మార్చాలని ధర్మవరం నూతన డీఎస్పీ హేమంత్ కుమార్ తో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఆయన డీఎస్పీగా బాధ్యతలు తీసుకున్న నేపథ్యంలో గురువారం ఎమ్మెల్యే సునీతను మర్యాదపూర్వకంగా కలిశారు. వెంకటాపురంలోని ఆమె నివాసంలో కలిసి పలు అంశాల పై చర్చించారు. గతంలో ఇక్కడ శాంత్రి భద్రతలు అంత సరిగా ఉండేవి కాదని.. రాజకీయ ఒత్తిళ్లు ఎక్కువగా ఉండేవని.. సామాన్యులకు న్యాయం జరిగేది కాదని ఎమ్మెల్యే సునీత అన్నారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక కాస్త పరిస్థితులు మారాయన్నారు. అయితే ఈ సబ్ డివిజన్ లో సమస్యాత్మక ప్రాంతాలు ఉన్న నేపథ్యంలో డీఎస్పీగా మీరు చాలా కీలకం అన్నారు. మీ విధి నిర్వహణలో మా జోక్యం ఎక్కడా ఉండదన్నారు. పూర్తి స్వేచ్ఛగా, పార్టీలకతీతంగా పని చేయాలని సూచించారు. అదే సమయంలో వెంకటాపురంలో శుక్రవారం జరగనున్న పరిటాల రవి 20వ వర్ధంతికి సంబంధించిన భద్రతా ఏర్పాట్లపై డీఎస్పీ సమీక్షించారు....

# ప్రజల గుండెల్లో అస్తమించని 'రవి'











- రాజకీయ ప్రవేశం ఒక సంచలనం
- వెంకటాపురంలో రేపు పరిటాల వర్ధంతి కార్యక్రమం

ఘనంగా ఏర్పాట్లు చేస్తున్న పరిటాల సునీత పరిటాల శ్రీరామ్

**అనంతపురం, జనవరి 23):** పరిటాల రవి.. ఈ పేరు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలియనివారు ఉండరు. ఆయన జీవితం, రాజకీయ ప్రవేశం ఒక సంచలనం. 1993లో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్న ఆయన తర్వాత ఏడాది అంటే 1994లో వచ్చిన సార్వత్రిక ఎన్నికల్లో పెనుకొండ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఘన విజయం సాధించడమే కాకుండా కార్మిక శాఖకు మంత్రి అయ్యారు. రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు అండగా నిలిచేవారు. ఇలా ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న ఆయన్ను 2005 జనవరి 24న ప్రత్యర్థులు అనంతపురం జిల్లా కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో హత్య చేసిన విషయం తెలిసిందే. ఆయన ప్రజలకు దూరమై రేపటికి సరిగ్గా 20 ఏళ్లు అయినా ప్రజల గుండెల్లో మాత్రం అస్తమించని రవిగానే ఉండిపోయారు. అండర్‌గ్రౌండ్ నుంచి బయటకు రావడం, అదే సమయంలో తెలుగుదేశం పార్టీలో చేరి రాజకీయాల్లోకి వచ్చిన సమయంలో అనంతపురం జిల్లాలో స్వైర విహారం చేస్తున్న అరాచక శక్తుల్ని రకరకాల పద్ధతుల ద్వారా ఎదుర్కొని పరిటాల రవి ప్రజల హృదయాలను దోచారు. అప్పటి నుంచి ఆయన తిరుగులేని రాజకీయ నేతగా ఎదిగారు. అనంతపురం జిల్లాలోనే కాకుండా రాష్ట్రం అంతటా ఆయనకు అభిమానులు పెరిగిపోయారు. ఎక్కడికి వెళ్లినా పరిటాల రవికి బ్రహ్మరథం పట్టారు. రాజకీయాల్లో ఆయన ఒక్కో మెట్టు ఎక్కుతూ జిల్లాకే పరిమితం కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద నాయకుడిగా పేరు ప్రతిష్టలు సంపాదించుకున్నారు. ఆయన భార్య పరిటాల సునీత, ప్రస్తుతం రాప్తాడు శాసనసభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

**పరిటాల రవి గురించి క్లుప్తంగా....**

అండర్ గ్రౌండ్‌లో ఉన్న తనకు నక్సలైట్ల ముద్రవేసి అప్పటి కాంగ్రెస్ నేతల ప్రోద్భలంతో చంపుతారనే సమాచారం పరిటాల రవికి అందడంతో 1992లో అప్పటి అనంతపురం జిల్లా ఎస్పీ కెప్టెన్ కె. వి. రెడ్డి సమక్షంలో లొంగిపోయాడు. లొంగిపోయిన మరుసటి దినం నుంచే పరిటాల రవి క్రియాశీల రాజకీయల్లోకి ప్రవేశిస్తున్నట్లు ప్రచారం ప్రారంభమయింది. యఎన్టీఆర్ మంత్రి వర్గంలో కార్మికశాఖ మంత్రి అయ్యాడు. 2003లో నసనకోట వద్ద శిథిలావస్థలోవున్న రాయల కాలంనాటి దేవాలయాన్ని ఎంతో శ్రమకోర్చి పునరుద్ధరించాడు. దేవాలయ ప్రాంగణంలో దాదాపు రెండున్నర లక్షలమంది జనం సమక్షంలో 550 జంటలకు సామూహిక వివాహాలు జరిపించాడు. 2004 ఫిబ్రవరిలో 1116 జంటలకు పెళ్ళిళ్ళు చేశాడు.

**వెంకటాపురంలో వర్ధంతి కార్యక్రమం..**

మాజీ మంత్రి పరిటాల రవి 20వ వర్ధంతి శుక్రవారం నిర్వహించనున్న సందర్భంగా ఆయన స్వగ్రామం వెంకటాపురంలో కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చే అవకాశం ఉన్నందున ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా పరిటాల రవి సతీమణి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ఆయన కుమారుడు, ధర్మవరం టీడీపీ ఇన్‌చార్జి శ్రీరాములు దగ్గరుండి పనులను పర్యవేక్షిస్తున్నారు.

## పుట్టపర్తిలో ఘనంగా

# మంత్రి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు

ఫోన్ ద్వారా మంత్రి నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

అనంతపురం లో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ కు జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,





**పుట్టపర్తి జనవరి 23 :** శ్రీ సత్య సాయి జిల్లాలోనిపుట్టపర్తి నియోజకవర్గంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి యువ నాయకుడు రాష్ట్ర విద్యాశాఖ ,ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆదేశాల మేరకు గురువారం నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో తెలుగు తమ్ముళ్లు ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం , అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, బ్రెడ్లు ,పండ్లు పంపిణీ చేశారు. ఆమడ గూరు,పుట్టపర్తి తో పాటు అనంతపురం లో పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి ఆదేశాల మేరకు కళాశాల సిబ్బంది, విద్యార్థులు పలు వృద్ధాశ్రమాల్లో వృద్ధులకు పండ్లు , బ్రెడ్లు పంపిణీ చేశారు. యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ బాబు జన్మదినం సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి లు ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతపురం నగరంలోని పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల లో గురువారం టీడీపీ అభిమానుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ ను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కట్ చేసి అందరికి పంచి పెట్టి మంత్రి లోకేష్ బాబు కు బర్త్ డే విషెష్ చెప్పారు. అదే విధంగా పుట్టపర్తి నియోజకవర్గంలోని ఓడి చెరువు ,పుట్టపర్తి మున్సిపాలిటీ, పుట్టపర్తి రూరల్ ,బుక్క పట్నం,కొత్త చెరువు, ఆమడగూరు మండలాల్లో మంత్రి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకల సందర్భంగా పెద్ద ఎత్తున టీడీపీ కార్యకర్తలు పలు సేవ కార్యక్రమాలు చేపట్టారు. టిడిపి కార్యకర్తలు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పలువురికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు,పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్ చొరవతోనే కోటి పైగా సభ్యత్వాలు

మంత్రి లోకేష్ జన్మదిన వేడుకల సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అర్బన్, జిల్లా పార్టీ కార్యాలయాల్లో ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు



**అనంతపురం జనవరి 23:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విద్యా శాఖ మంత్రి నారా లోకే జన్మదిన వేడుకలు అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారుతెలుగుదేశం పార్టీకి మెయిన్ పిల్లర్ నారా లోకేష్ అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలోని అర్బన్ టీడీపీ కార్యాలయంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారీగా తరలివచ్చిన టీడీపీ నాయకులు, కార్యకర్తల మధ్య ఎమ్మెల్యే దగ్గుపాటి కేక్ కట్ చేశారు. జై నారా లోకేష్ అంటూ అభిమానులు చేసిన నినాదాలతో అర్బన్ కార్యాలయం మారు మ్రోగింది. అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, ఎంపి అంబికా లక్ష్మి నారాయణ, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ తో కలసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలన సమయంలో యువగళం పాదయాత్ర చేసి ప్రజల్లోనే కాకుండా పార్టీ కార్యకర్తల్లో ధైర్యం నింపారన్నారు. పార్టీ అధికారంలోకి రావడానికి నారా లోకేష్ చేసిన పాదయాత్రే కీలకమన్నారు. ఆయన ఆ రోజు ధైర్యంగా అడుగులు వేయకుంటే కార్యకర్తలు కూడా దిక్కుతోచని పరిస్థితుల్లో ఉండేవారన్నారు. నారా లోకేష్ కార్యకర్తల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. కోటికి పైగా సభ్యత్వాలు టీడీపీ వచ్చాయంటే.. అది నారా లోకేష్ వలనేనని దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## లయన్ జోనల్ చైర్మన్ ఆధ్వర్యంలో అన్నదానం!



**ధర్మవరం జనవరి 23:** ధర్మవరం లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ ఉట్టి శివ ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం గొట్లూరు అనాధ ఆశ్రమం లో అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తమ కుమారుడు ఉట్టి ధనుంజయ పుట్టినరోజు సందర్భంగా ఈ అన్నదానం చేశామన్నారు. ఈ కార్యక్రమం లో శ్రీ మతి ఉట్టి సువర్ణ,ఉట్టి శ్రీ నివాసులు ,ఓమ్ ప్రకాష్ ,లావణ్య, లక్ష్మి దేవి,ఉట్టి ప్రసాద్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు. సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత నివ్వడం లయన్స్ క్లబ్ ధ్యేయం అన్నారు.

## నారా లోకేష్ జన్మదినం సందర్భంగా దాతృత్వంతో మెటీరియల్స్ బహుకరించిన పోకనాయుడు



**కనిగిరి జనవరి 23** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని కస్తూర్బా పాఠశాలలో లోకేష్ జన్మదినం సందర్భంగా విద్యార్థులకు పరీక్షా మెటీరియల్స్, మిఠాయిలు పంపిణీ, రాష్ట్ర ఐటి విద్యాశాఖ మంత్రివర్యులు యువగళం అధినేత శ్రీ నారా లోకేష్ 41వ జన్మదిన వేడుకలను స్థానిక కేజీబీవీ పాఠశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా పాఠశాలలో పదవ తరగతి, ఇంటర్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు టీఎన్ఎస్ వి మాజీ జిల్లా కార్యదర్శి పోక నాయుడు బాబు ఆర్థిక సహకారంతో పరీక్ష సామాగ్రిని, మిఠాయిలను మరియు పాఠశాల అవసరాల కోసం ఫర్నిచర్ ను బహూకరించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సింగిల్ విండో మాజీ చైర్మన్ బైరెడ్డి జయరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్తూరిబా పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులందరూ రానున్న పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరును తీసుకొని రావాలని సూచించారు క్రమశిక్షణతో విద్య నభ్యసించి తల్లిదండ్రుల కలలను సహకారం చేసుకోవాలని ఆకాంక్షించారు అనంతరం విద్యార్థులకు మిఠాయిలు అందించి లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ కటకం సజన, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ జన్మ దినోత్సవం" సందర్బంగా యువ నాయకులు మనోజ్ ఆధ్వర్యంలో"రక్త దాన" శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి




**తూర్పుగోదావరి జిల్లా రిపోర్టర్ జనవరి 23:** అనపర్తి మండల పొలమూరు శ్రీదేవి ఫంక్షన్ హల్ లో విద్య,మానవ వనరుల శాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ జన్మ దినోత్సవం సందర్భంగా "రక్త దాన శిబిరం" ప్రారంభించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మరియు యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి. విద్య,మానవ వనరుల శాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ జన్మ దినోత్సవం సందర్భంగా "రక్త దానం" చేసిన యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి. విద్య,మానవ వనరుల శాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ జన్మ దినోత్సవం సందర్భంగా అనపర్తి నియోజకవర్గం కూటమి నాయకులు, తెలుగు మహిళలు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి హర్షం వ్యక్తం చేసిన యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి. రక్త దానం చేసిన వారికి NTR మెమొరియల్ ట్రస్ట్ బ్లడ్ సెంటర్ ఆధ్వర్యంలో సర్టిఫికెట్స్ ను అందచేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మరియు యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళలు,అనపర్తి నియోజకవర్గం NDA నాయకులు, అనపర్తి మండలం NDA నాయకులు,పొలమూరు గ్రామ NDA నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనంతవాసులకు ఉమర్ అలీషా రాష్ట్రస్థాయి అవార్డుల ప్రదానం:



**అనంతపురం, జనవరి 23 :** శ్రీ విశ్వవిజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం ఆధ్వర్యంలో డాక్టర్ ఉమర్ అలీషా సాహితీ సమితి, భీమవరం శాఖ వారు రాష్ట్రస్థాయిలో నిర్వహించిన సాహితి వ్యాసరచన పోటీలలో అనంత వాసులకు అవార్డులు దక్కాయి. సీనియర్ రచయిత, విశ్రాంత ప్రిన్సిపల్ డా. పతికి రమేష్ నారాయణ ప్రత్యేక బహుమతిని అందుకున్నారు. సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ మొదటి బహుమతిని నవమ పీఠాధిపతులు డాక్టర్ ఉమర్ అలీషా చేతుల మీదుగా భీమవరం లోని త్యాగరాజ భవన్ లో అందుకున్నారు. ఇదే కార్యక్రమంలో ప్రముఖ రచయిత ,తెలుగు పండిట్ గుంటి మురళీకృష్ణ రచించిన "మురళి తో ముఖాముఖి", డా. పతికి రమేష్ నారాయణ రచించిన "డాక్టర్ ఉమర్ అలీషా – దివ్య భావలహరి, ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు సుంకర రమేష్ సంకలనం చేసిన "ఆచార్యదేవోభవ" పుస్తకాలు సద్గురువుల చేతులమీదుగా ఆవిష్కరమయ్యాయి. అలాగే డాక్టర్ ఉమర్ అలీషా సాహితీ సమితి అనంతపురం శాఖ సభ్యులను పీఠాధిపతులు ప్రత్యేకంగా అభినందించారు. వారు చేస్తున్న సాహిత్య, సామాజిక సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. అలాగే డాక్టర్ ఉమర్ సాహిత్య సమితి అనంతపురం శాఖ వారు ఫిబ్రవరి 28 తేది ఆరవ పీఠాధిపతి జయంతి ఉత్సవాలను అనంతపూర్ నగరంలో చేయుటకు నిర్ణయించామని తెలిపారు. జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉమర్ అలీషా సాహితీ సమితి అనంతపురం శాఖ సభ్యులు శ్రీకాంత్ , నాగ శివ, సుంకర రమేష్ తదితరులు పాల్గొన్నారు. కాగా అనంత వాసులకు ప్రతిష్టాత్మక అవార్డులు దక్కడం పట్ల ఎస్.ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు సుంకర రమేష్, ఉమర్ అలీషా సాహితి సమితి ప్రతినిధులు గుంటి మురళీకృష్ణ భరద్వాజ్, షేక్ రియాజుద్దీన్, జూటూరి షరీఫ్, శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర అధ్యక్షులు గుత్తా హరి సర్వోత్తమ నాయుడు, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# బ్రకోలీ తింటే ఈ సమస్యలన్నీ దూరం..



శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. ఇందుకోసం పోషక విలువలను ఆహారంలో చేర్చుకోవాలి. అలాంటి ఆహారాల్లో బ్రోకలీ కూడా ఒకటి. బ్రోకలీ ఆరోగ్యానికి దివ్యౌషధం. దీనిని తినడం వల్ల అద్భుతమైన ప్రయోజనాలు ఉన్నాయి. దీన్ని తినడం వల్ల శరీరంలో చాలా మార్పులు మొదలవుతాయి. బ్రకోలీ తీసుకోవడం వల్ల ఎలాంటి లాభాలు కలుగుతాయో ఇక్కడ తెలుసుకుందాం. బ్రకోలీలో తగినంత మొత్తంలో ప్రోటీన్, జింక్, ఫైబర్, విటమిన్ ఎ, విటమిన్ సి లభిస్తాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అంతేకాదు, దీంతో అధిక రక్తపోటును నియంత్రిస్తుంది. పొటాషియం, కాల్షియం మరియు మెగ్నీషియం బ్రకోలీలో తగినంత పరిమాణంలో ఉంటాయి. ఇవి రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. బ్రకోలీలో కొవ్వు, కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇందులో తగిన మోతాదులో ఫైబర్ ఉంటుంది. దీన్ని తినడం వల్ల కడుపు నిండుగా ఉంటుంది. దీనివల్ల బరువు తగ్గుతారు. పైగా, కళ్లను కూడా ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. బ్రకోలీలో విటమిన్ ఎ ఉంటుంది. ఇది కళ్లను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. కంటి సంబంధిత సమస్యలను అధిగమించడానికి బ్రకోలీని తీసుకోవడం మంచిది. క్రియ, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అదనంగా, ఇది రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తాయి. బ్రోకలీలో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలకు ప్రసిద్ధి చెందాయి. ఆర్థరైటిస్ ఉన్నవారిలో కీళ్ల నొప్పులకు కారణమయ్యే ఎంజైమ్‌లను అడ్డుకుంటుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. బ్రకోలీలో పొటాషియం, విటమిన్ సి, యాంటీ-ఆక్సిడెంట్ లక్షణాలు ఉన్నాయి. ఇవి గుండె ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. దీన్ని తినడం వల్ల గుండె సంబంధిత వ్యాధులు తగ్గుతాయి. ఇమ్యూనిటీని పెంచడంలో కూడా బ్రకోలీ చాలా మంచిది. రెగ్యులర్‌గా డైట్‌లో చేర్చుకుంటే చాలా మంచిది. అయితే, థైరాయిడ్ ఉన్నవారు తినకపోవడమే మంచిది. బ్రకోలీని ఆహారంలో భాగంగా తీసుకోవటం వల్ల చర్మానికి చాలా మంచిది. చర్మాన్ని ఆరోగ్యంగా, కాంతివంతంగా ఉంచుతుంది. దీనికి కారణం బ్రకోలీ కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచి వృద్ధాప్య ఛాయల్ని దూరం చేస్తుంది. బ్రకోలీలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. దీని వల్ల శరీరం హైడ్రేట్ అవుతుంది. వేడి వాతావరణంలో డీహైడ్రేషన్ నుంచి బయటపడేందుకు ఇది చాలా మంచిది.

# వంటింటి మసాలాలతో డయాబెటిస్‌కు బైబై



డయాబెటిస్ అనేది ఒక దీర్ఘకాలిక వ్యాధి. ఒకసారి వచ్చిన తర్వాత జీవితాంతం రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచేందుకు మన జీవన విధానంలో సరైన ఫుడ్ డైట్ పాటించడం చాలా ముఖ్యం. ప్రస్తుత కాలంలో డయాబెటిస్ చాలా వేగంగా పెరుగుతోంది. చిన్నా పెద్దా తేడా లేకుండా చాలా మంది ఈ సమస్యతో బాధపడుతున్నారు. అయితే సరైన ఫుడ్ డైట్ తో డయాబెటిస్ ప్రభావాన్ని తగ్గించుకోవచ్చు. మధుమేహం వచ్చినవారు రెగ్యులర్‌గా కొన్ని వంటింటి మసాలాలను తీసుకుంటే రక్తంలో షుగర్ స్థాయిలు నియంత్రించవచ్చని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.  ఈ మెంతులలో ఉన్న ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఇది ఇన్సులిన్ ఉత్పత్తిని కూడా పెంచుతుంది. వీటిని ఎలా తీసుకోవాలంటే..? 1 టీ స్పూన్ మెంతులను నీటిలో మరిగించి ఉదయాన్నే గోరు వెచ్చగా తాగాలి. మెంతులను రాత్రంతా నీటిలో నానబెట్టి, ఆ నీటిని ఉదయాన్నే ఖాళీ కడుపుతో తాగడం వల్ల మంచి ఫలితాలు కనిపిస్తాయి. వెల్లుల్లిలో ఉండే అల్లిసిన్ రసాయనం రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది ఇన్సులిన్ ఉత్పత్తిని మెరుగుపరుస్తుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో 1-2 వెల్లుల్లి రెబ్బలను తినాలి. లేదంటే వెల్లుల్లి టీ తయారు చేసుకుని తాగవచ్చు. అందుకోసం 2 వెల్లుల్లి రెబ్బల్ని నీటిలో వేసి బాగా మరిగించి వడకట్టి గోరువెచ్చగా తాగండి. దాల్చిన చెక్కను కూరల్లో, సూప్‌లలో, స్మూతీలలో ఉపయోగించవచ్చు. దీనిలో ఉన్న రసాయనాలు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. దాల్చిన చెక్క పొడిని టీగా తయారు చేసుకుని ఉదయాన్నే ఖాళీ కడుపుతో తాగండి. 1 గ్లాస్ నీటిని మరిగించి అందులో దాల్చిన చెక్క పొడిని వేసి వడకట్టుకొని తాగితే మంచి ఫలితాలు కనిపిస్తాయి. డయాబెటిస్ నియంత్రణకు వంటింటి మసాలాలు చాలా సహాయపడతాయి. మెంతులు, వెల్లుల్లి, దాల్చిన చెక్క రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించి, ఇన్సులిన్ ఉత్పత్తిని మెరుగుపరుస్తాయి.

# చికెన్, మటన్ విషయంలో జాగ్రత్త!



చికెన్ అనేది చాలా మంది ఇష్టపడే ఆహారం, కానీ తరచుగా తీసుకోవడం ఆరోగ్యానికి ప్రమాదకరంగా మారవచ్చు. ప్రతి బ్లడ్ గ్రూపుకు అనుగుణంగా ఆహారాన్ని ఎంచుకోవడం ముఖ్యం. ూా బ్లడ్ గ్రూప్ వారికి మాంసం జీర్ణించడం కష్టమవుతుంది కాబట్టి వారు చికెన్ తినడాన్ని తగ్గించాలి. ూాదీ, ూా బ్లడ్ గ్రూప్‌ల వారు చికెన్, మటన్‌ను సమతుల్యంగా తినాలి. తరచూ చికెన్ తినడం వల్ల జీర్ణ సమస్యలు, కొలెస్ట్రాల్ వంటి ఆరోగ్య సమస్యలు వస్తాయి. అందుకే మీ బ్లడ్ గ్రూప్‌ను బట్టి ఆహార నియమాలను పాటించడం మంచిది. చికెన్ అంటే ఇష్టపడని వాళ్లు ఉండరు. అసలు చికెన్ వండుతుంటే వచ్చే స్మెల్ కి నోరూరిపోతుంది అంతే. దీనితో చేసే రకరకాల వంటకాలకి తినకుండ అస్సలు ఉండలేము. అయితే మనం తెలుసుకోవాల్సిన ఒక విషయం ఉంది. తరచుగా చికెన్ తినడం ఆరోగ్యానికి హాని కలిగించే అవకాశాలు కూడా ఉన్నాయట. కొన్ని బ్లడ్ గ్రూప్‌ల వారికి చికెన్ తరచుగా తినడం తగ్గించడం అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. మిగతా వివరాలు తెలుసుకునే ముందు మీ బ్లడ్ గ్రూప్‌కు సరిపోయే ఆహారం ఎలా నిర్ణయించుకోవాలో కూడా తెలుసుకుందాం. బ్లడ్ గ్రూప్ ప్రకారం ఆహారం మీ బ్లడ్ గ్రూప్ ఆధారంగా ఆహారం తినడం ద్వారా శరీరానికి సరైన పోషకాలు అందుతాయి. బ్లడ్ గ్రూప్‌ను అనుసరించి తినే ఆహారం శరీరానికి వేగంగా జీర్ణం అవుతుంది. చికెన్‌కి కూడా ఇది వర్తిస్తుంది. అందరూ చికెన్, మటన్‌ను సులభంగా జీర్ణించుకోలేరు. కొన్ని బ్లెడ్ గ్రూప్‌ల వారు మాంసాహారాన్ని తగ్గించాలని నిపుణులు చెబుతున్నారు. ూా బ్లడ్ గ్రూప్ ఉన్నవారికి రోగనిరోధక వ్యవస్థ చాలా సున్నితంగా ఉంటుంది. అందువల్ల వారు తమ ఆహారంపై ఎక్కువ శ్రద్ధ పెట్టాలి. వీరి శరీరాలు మాంసాన్ని సులభంగా జీర్ణించలేవు. చికెన్, మటన్ వంటి ఆహారాలను వీరు తక్కువగా తినడం మంచిది. వీరి ఆహారంలో పచ్చి కూరగాయలు, వివిధ రకాల పప్పులు వంటివి ఉండాలి. చికెన్ తరచుగా తినడం వల్ల కొందరికి జీర్ణ సమస్యలు, అధిక కొలెస్ట్రాల్, ఇతర ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయి. అందుకే మీ బ్లడ్ గ్రూప్‌ను బట్టి ఆహార నియమాలను పాటించడం అవసరం. మీ బ్లడ్ గ్రూప్‌కు సరిపడే ఆహారాన్ని ఎంచుకోవడం మీ ఆరోగ్యానికి మంచిది. బ్లడ్ గ్రూప్‌ను బట్టి ఆహార నియమాలను పాటించడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనాన్ని పొందవచ్చు.

# త్రిఫల నీటిని తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు



త్రిఫల.. ఆయుర్వేదంలో ఆరోగ్యానికి ఇది ప్రభావవంతమైన దివ్యౌషధం. దీంతో శరీరంలోని అనేక రకాల అనారోగ్య సమస్యలను దూరం చేసుకోవచ్చు. పూర్వకాలం నుంచి త్రిఫలను అనేక రోగాలకు ఔషధంగా వాడుతున్నారు. కానీ, త్రిఫల సహాయంతో ఆరోగ్య ప్రయోజనాలు మాత్రమే కాదు..మీ బరువును సహజంగా తగ్గించుకోవచ్చు అంటున్నారు ఆరోగ్య నిపుణులు. మూడు రకాల ఔషధాలు ఇందులో ఉండటం వల్ల దీనికి త్రిఫల అనే పేరు వచ్చింది. ఉసిరి, కరక్కాయ, తానికాయ ఇందులో ఉంటాయి. ఈ మూడింటి మిశ్రమంతో త్రిఫల తయారుచేస్తారు. దీనిని తీసుకోవడం ద్వారా అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ముఖ్యంగా త్రిఫల ఫ్యాట్ బర్నర్ డ్రింక్ తాగడం వల్ల బరువు తగ్గుతారు. అలాగే జీర్ణవ్యవస్థ కూడా బలపడుతుంది. అటువంటి పరిస్థితిలో మలబద్ధకం వంటి సమస్యల నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవచ్చు. అంతేకాదు.. త్రిఫలను ఆహారంలో భాగంగా తీసుకుంటే కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. కంటి చూపు మెరుగు పడుతుంది. కళ్ల మసక రాకుండా ఉంటుంది. త్రిఫలను తీసుకోవడం వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ పేరుకుపోకుండా ఉంటుంది. బరువు తగ్గడానికి కూడా అవుతుంది. త్రిఫల నీటిని తయారు చేసుకుని తాగడం వల్ల శరీరంలోని విష పదార్థాలు తొలగిపోతాయి. దీంతో శరీరాన్ని అనేక సమస్యల నుంచి కాపాడుకోవచ్చు. త్రిఫల నీటిని తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. దీంతో అనేక సీజనల్ సమస్యల నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవచ్చు. వేగవంతమైన జీవక్రియ కారణంగా, శరీరంలో కొవ్వు వేగంగా తగ్గుతుంది. బరువు నియంత్రణలో ఉంటుంది. త్రిఫల పానియాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా, జీర్ణవ్యవస్థ మెరుగ్గా పనిచేస్తుంది, ఇది మలబద్ధకం వంటి సమస్యల నుండి ఉపశమనం పొందుతుంది. అలాగే శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్ ను బయటకు పంపి, తద్వారా పొట్టను శుభ్రంగా ఉంచి, శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. త్రిఫలను తీసుకోవడం వల్ల ఇందులో యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. దంతాల ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయి. త్రిఫలను తీసుకుంటే పీరియడ్స్ సమస్యలు కూడా తగ్గుతాయి. త్రిఫలను తీసుకోవడం వల్ల చర్మంలో మెరుపు పెరుగుతుంది. యవ్వనంగా కనపడతారు. ముడతలు, మచ్చలు వంటి సమస్యలు కూడా ఉండవు. త్రిఫల మలబద్ధకం సమస్యను పోగొడుతుంది. అజీర్తి వంటి సమస్యల్ని దూరం చేస్తుంది. వాత, పిత్త, కఫ దోషాలని నయం చేయగలదు కూడా.

# మొక్కజొన్న పీచు ఆరోగ్య ప్రయోజనాలు



చలికాలంలో కాల్చిన లేదంటే, వేయించిన మొక్కజొన్నలో నిమ్మరసం, మసాలాలు కలిపి తింటే ఆ ఆనందమే వేరు. మొక్కజొన్న పిండితో రొట్టెలు తయారు చేసుకుని కూడా తింటుంటారు. ఎలా తిన్నా కూడా మొక్కజొన్న ఆరోగ్యానికి అనేక రకాల ప్రయోజనాలను అందిస్తుంది. అయితే, మొక్కజొన్నలాగే దీని మొదట్లో ఉండే జుట్టు మొక్కజొన్న పీచు కూడా ఆరోగ్యానికి మేలు చేస్తుందని మీకు తెలుసా..? మొక్కజొన్న అంటే దాదాపు అందరికీ ఇష్టం. వీటిని కాల్చుకుని, ఉడికించుకుని తింటుంటారు..మొక్కజొన్న గింజలతో పాప్‌కార్న్ తయారు చేస్తారు. ఇది కూడా చాలా మంది ఇష్టంగా తింటారు. చలికాలంలో కాల్చిన లేదంటే, వేయించిన మొక్కజొన్నలో నిమ్మరసం, మసాలాలు కలిపి తింటే ఆ ఆనందమే వేరు. మొక్కజొన్న పిండితో రొట్టెలు తయారు చేసుకుని కూడా తింటుంటారు. ఎలా తిన్నా కూడా మొక్కజొన్న ఆరోగ్యానికి అనేక రకాల ప్రయోజనాలను అందిస్తుంది. అయితే, మొక్కజొన్నలాగే దీని మొదట్లో ఉండే జుట్టు మొక్కజొన్న పీచు కూడా ఆరోగ్యానికి మేలు చేస్తుందని మీకు తెలుసా..? . ఇది చదవడానికి మీకు వింతగా అనిపించవచ్చు, కానీ మొక్కజొన్నలా, దాని జుట్టు కూడా తింటారు. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, మొక్కజొన్నలో మనకు అవసరమైన పొటాషియం, విటమిన్ బి2, విటమిన్ సి, విటమిన్ కె, కార్బోహైడ్రేట్లు, ఫైబర్, అనేక ఖనిజాలు ఉన్నాయి. మొక్కజొన్న వెంట్రుకలను ఉడికించి దాని నీటిని తీసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఇది అనేక ఆరోగ్య సమస్యలను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. మొక్కజొన్న వెంట్రుకలు ఉడికించి తయారు చేసిన నీరు తాగడం వల్ల మూత్రపిండాల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. దీన్ని తీసుకోవడం వల్ల కిడ్నీలో ఉండే నైట్రేట్లు, టాక్సిన్స్ తొలగిపోతాయి. ఇది కిడ్నీలో రాళ్ల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఎవరికైనా కిడ్నీలో రాళ్లు ఇబ్బందిపెడుతూ ఉంటే, మొక్కజొన్న పీచు మరిగించి ఆ నీటిని తీసుకోవడం ద్వారా రాళ్ల సమస్య కూడా తొలగిపోతుంది.మొక్కజొన్న పీచు నుండి తయారు చేసిన నీరు రక్తపోటును నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. దీని వినియోగం ద్వారా రక్తపోటు అదుపులో ఉంటుంది. ఇందులో ఉండే మినరల్స్ రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడతాయి. మొక్కజొన్న జుట్టు నుండి వచ్చే నీరు మధుమేహంలో కూడా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. దీని వినియోగం రక్తంలో చక్కెరను అదుపులో ఉంచుతుంది. ఇది ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తుంది. మధుమేహాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది.మొక్కజొన్న జుట్టులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. అందువల్ల దీని వినియోగం శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడుతుంది. శరీరంలో మంట కారణంగా, మీరు ఏకకాలంలో అనేక ఆరోగ్య సమస్యలను కలిగి ఉండవచ్చు. కానీ రోజూ మొక్కజొన్న పీచు నీటిని తాగితే శరీరంలో వాపు తగ్గుతుంది. మీరు బరువు తగ్గాలనుకుంటే మొక్కజొన్న జుట్టుతో తయారు చేసిన నీరు మీకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. దీని వినియోగం శరీరంలో ఇన్ఫ్లమేషన్, వాటర్ రిటెన్షన్ సమస్యను నయం చేస్తుంది. ఇది శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్, అదనపు కొవ్వును తగ్గిస్తుంది. ఇది కొవ్వు తగ్గడానికి సహాయపడుతుంది.

## బిజినెస్

### రియాల్టీలో మందగమనం!



దేశ వ్యాప్తంగా రియాల్టీ మందగమనంలో ఉంది. గతేడాది 2024 లో దేశంలోని తొమ్మిది ప్రధాన నగరాల్లో నివాస అమ్మకాలు 9 శాతం పడిపోయి 4.71 లక్షల యూనిట్లకు పరిమితమయ్యాయని ప్రాప్‌ఈక్విటీ ఓ రిపోర్ట్‌లో తెలిపింది. బెంగళూరు, చెన్నరు, హైదరాబాద్, కోల్‌కతా, ఢిల్లీ-ఎన్‌సిఆర్, ముంబయి, నవీ ముంబయి, పూణె, థానే నగరాల్లో 2023లో ఏకంగా 5.14 లక్షల యూనిట్ల అమ్మకాలు జరిగాయి. దీంతో పోల్చితే గతేడాది విక్రయాలు తగ్గాయి. నూతన నివాస అమ్మకాలు 15 శాతం క్షీణించి 4.11 లక్షల యూనిట్లుగా చోటు చేసుకున్నాయి. సాధారణ ఎన్నికల వల్ల అమ్మకాల్లో స్తబ్దత చోటు చేసుకుందని ప్రాప్‌ఈక్విటీ సిఇఒ సమిర్ జసుజా పేర్కొన్నారు. గతేడాది హైదరాబాద్‌లో నివాస అమ్మకాలు 25 తగ్గి 61,722 యూనిట్లకు పరిమితమయ్యాయి. ఇంతక్రితం 2023లో 82,350 యూనిట్ల అమ్మకాలు జరిగాయి. కోల్‌కత్తాలో విక్రయాలు 1 శాతం, పూణెలో 13 శాతం, థానేలో 5 శాతం, చెన్నరులో 11 శాతం చొప్పున తగ్గాయి. ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లో మాత్రం 5 శాతం విక్రయాలు పెరిగి 49,932 యూనిట్లుగా నమోదయ్యాయి.

### హెచ్‌యూఎల్ లాభం రూ.2989 కోట్లు

Hindustan Unilever Limited

హిందుస్తాన్ యునీలీవర్ కంపెనీ డిసెంబరు 31వ తేదీతో ముగిసిన మూడో త్రైమాసికంలో 19.18 శాతం వృద్ధితో రూ.2989 కోట్ల కన్సాలిడేటెడ్ లాభం ఆర్జించింది. ప్యూరిట్ వ్యాపార విభాగం విక్రయం లాభాల వృద్ధికి దోహదపడిందని కంపెనీ వెల్లడించింది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో కంపెనీ రూ.2508 కోట్ల లాభం ఆర్జించింది. ఇదే కాలంలో కన్సాలిడేటెడ్ ఆదాయం రూ.15,781 కోట్ల నుంచి రూ.16,050 కోట్లకు పెరిగింది. త్రైమాసికంలో మొత్తం వ్యయాలు రూ.12,576 కోట్లుగా నమోదయ్యాయి. అప్‌రైజింగ్ సైన్స్ కొనుగోలు: ప్రీమియం బ్యూటీ బ్రాండ్ మినిమలిస్ట్ యాజమాన్య సంస్థ అప్‌రైజిం గ్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో 90.5 శాతం వాటాలు కొనుగోలు చేయనున్నట్టు కంపెనీ సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ రోహిత్ జావా తెలిపారు. రూ.2,955 కోట్ల అంచనా విలువతో రూ.2,670 కోట్ల నగదు చెల్లింపు ప్రాతిపదికన కంపెనీని కొనుగోలు చేస్తున్నట్టు ఆయన చెప్పారు. ఇందుకోసం ఆ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నట్టు చెప్పారు. మరో రెండు సంవత్సరాల కాలంలో మిగతా వాటాలు కూడా కొనుగోలు చేస్తామన్నారు. కాగా ఐస్‌క్రీమ్ వ్యాపారం క్వాలిటీ వాల్స్ (ఇండియా) లిమిటెడ్ డీ మెర్జర్‌కు డైరెక్టర్ల బోర్డు అనుమతించిందని ఆయన తెలిపారు.

# ఎయిర్‌టెల్ ప్లాన్లలో 'డేటా'కు ఎసరు

# పాపులర్ ప్లాన్ల నుంచి తొలగింపు




ప్రయివేటు టెల్కోలు ప్రజల నడ్డివిరచడానికి ఉన్న అన్ని మార్గాలను అన్వేషిస్తున్నాయి. ఇంతకాలం డేటానే ప్రాణం.. అది అందరి హక్కు అంటూ.. అత్యంత చౌకగా ఇస్తున్నామని ఊదరగొట్టిన టెల్కోలు ఇప్పుడు అడ్డగోలుగా తమ ప్లాన్ల నుంచి డేటాను తొలగించే పనిలో పడ్డాయి. ఈ క్రమంలోనే భారతీ ఎయిర్‌టెల్ అనుహ్యంగా తన రెండు పాపులర్ ప్లాన్ల నుంచి డేటాను తొలగించింది. ఇది గురువారం నుంచి అమల్లోకి రానుంది. వాయిస్, ఎస్‌ఎంఎస్‌ల కోసం ప్రత్యేకంగా రీఛార్జి ప్లాన్లు తీసుకురావాలని టెలికాం కంపెనీలకు ట్రాయ్ ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆ కంపెనీ తెలిపింది. గతేడాది జులైలో భారీగా పెంచిన టారిఫ్ ఛార్జీలతో ఇప్పటికే సతమతం అవుతోన్న వినియోగదారులు.. డేటా తొలగింపునతో ప్రత్యేకంగా కొనుగోలు చేయాల్సిన పరిస్థితితో అదనపు భారం పడనుంది. ఎయిర్‌టెల్ రూ.509 ప్లాన్ 84 రోజుల కాలపరిమితో వస్తోందని.. ఈ రీఛార్జితో అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్, 900 ఎస్సెమ్మెస్‌లు లభిస్తాయని పేర్కొంది. 365 రోజుల గడువుతో రూ.1,999 రీఛార్జి ప్లాన్ అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్, 3600 ఎస్‌ఎంఎస్‌లు అందించనుంది. ఈ రెండు రీఛార్జి ప్లాన్లపై ఇంతకు ముందు 6జిబి డేటా కూడా అందించేది. తాజాగా ఈ డేటాకు ఎసరు పెట్టింది. త్వరలోనే రిలయన్స్ జియో కూడా అదే బాటలో పయనించే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. జియో అందిస్తున్న రూ.479, రూ.1999 ప్లాన్లపై డేటా తొలగించే అవకాశం ఉందని రిపోర్టులు వస్తోన్నాయి. ప్రస్తుతం అన్ని టెలికాం కంపెనీలు వాయిస్, ఎస్‌ఎంఎస్‌లతో పాటు డేటా కలగలిపిన ప్లాన్లు అందిస్తున్నాయి. గతేడాది జులైలో రిలయన్స్ జియో తొలుత టారీఫ్‌లను 25 శాతం వరకు పెంచగా... ఆ బాటలో ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా కూడా ఛార్జీల మోత మోగించాయి. ఈ దఫా ఎయిర్‌టెల్ తొలుత డేటాకు ఎసరు పెట్టగా.. మిగితా రెండు ప్రయివేటు టెల్కోలు కూడా అదే బాటను ఎంచుకోన్నాయని తెలుస్తోంది. ఇప్పటికే పెంచిన టారీఫ్‌లు భారంగా ఉన్నాయి. దీనికి తోడు ఎయిర్‌టెల్ ఇచ్చే డేటాను మాయం చేయడం పట్ల వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆయా ప్లాన్లలో డేటాను తొలగించడంతో సాధారణంగా ధరలు కూడా తగ్గించాలి.. కానీ పాత టారీఫ్‌లనే వసూలు చేయడం గమనార్హం. ముఖ్యంగా కొద్దిపాటి డేటా వాడుకునే వినియోగదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాట్సాప్ లాంటి మెసేజింగ్ ఫీచర్లను చెక్ చేసుకోవడానికి కూడా డేటా లేకపోతే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. ఇకపై చిన్న అవసరాల కోసం కూడా డేటా కోసం అదనంగా నగదు చెల్లించాల్సి రావడం ద్వారా తమపై భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డేటా లేకుండా ప్లాన్లు ఎలా ఉపయోగపడతాయని ప్రశ్నిస్తున్నారు. ట్రారు, వాయిస్ కాల్స్, ఎస్ఎంఎస్ మాత్రమే ఉపయోగించే వారి కోసం డేటా లేని ప్లాన్‌లను అందించాలని, అలాగే డేటా తొలగించినందుకు ధరలను తగ్గించాలని టెలికాం కంపెనీలను ఆదేశించింది. ఈ నేపథ్యంలో కొత్త ప్లాన్లను తక్కువ ధరలో ప్రవేశపెట్టాల్సింది పోయి.. ఉన్న ప్లాన్లను అదే ధరలకు అందిస్తూ.. అందులోని డేటాకు ఎసరు పెట్టడం అన్యాయని వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# హైదరాబాద్ కేంద్రంపై మరింత దృష్టి

CREDERA

గ్లోబల్ డిజిటల్ కన్సల్టింగ్ సంస్థ ఓమ్నికామ్స్‌కు చెందిన క్రెడెర భారత్‌లో తనకు ఆరు సెంటర్లు ఉన్నట్లు తెలిపింది. బుధవారం ఇక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో క్రెడెర సీఈఓ కెవిన్ మెక్‌డొనాల్డ్స్, ఇండియా సీఈఓ గౌరవ్ మథూర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం దేశంలో తమకు హైదరాబాద్, కోల్‌కత్తా, బెంగళూరు, చెన్నయ్, భువనేశ్వర్, గూర్‌గావ్‌లో జిసిసి కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. జమ్మూ కాశ్మీర్‌లోనూ ఓ శాటిలైట్ సెంటర్‌ను నడుపుతున్నామన్నారు. కాగా.. అమెరికా బయట హైదరాబాద్‌లో 80వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో అతిపెద్ద జీసీసీ సెంటర్‌ను కలిగి ఉన్నామన్నారు. ఇందులో 1000 మంది పైగా ఉద్యోగులు పని చేస్తున్నారని తెలిపారు. ఈ సెంటర్‌పై మరింత దృష్టి కేంద్రీకరిస్తున్నామన్నారు. భవిష్యత్తులో మరింత మంది ఉద్యోగులను తీసుకోనున్నామని చెప్పారు. 21 దేశాల్లో తాము కార్యకలాపాలను కలిగి ఉన్నామని.. 3,000 పైగా ఉద్యోగులు ఉండగా.. ఇందులో 1300 మంది ఇండియాలో పని చేస్తున్నారని చెప్పారు. ఇక్కడి అన్ని సెంటర్లు విదేశాల్లోని తమ క్లయింట్లకు సర్వీసును అందిస్తున్నాయన్నారు. తమ సంస్థల్లో ఫ్రెషర్స్ టెకీలకు కనీస వార్షిక వేతనం రూ.5 లక్షల నుంచి ఇస్తున్నామన్నారు. బిఎఫ్ఎస్, ఫార్మా, ఎనర్జీ తదితర రంగాల్లోని కంపెనీలకు టెక్ సేవలను అందిస్తున్నామన్నారు.

# రంజీలో తుస్సుమన్న టీమిండియా దిగ్గజాలు

## 10 పరుగులు చేయలేక చేతులెత్తేసిన స్టార్ ప్లేయర్లు



రోహిత్ శర్మ, రిషబ్ పంత్, యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్.. వీళ్లంతా టీమిండియాలో స్టార్ ప్లేయర్లు. భారత జట్టులో అందరూ బ్యాటింగ్‌లో సూపర్‌స్టార్లే. కానీ, భారత క్రికెట్‌లోని ఈ స్టార్లందరూ రంజీ ట్రోఫీలో ఘోరంగా విఫలమయ్యారు. చాలా కాలం తర్వాత రంజీ ట్రోఫీలో ఆడేందుకు వచ్చిన ఈ ఆటగాళ్లందరూ తమ తమ సొంత జట్లకు ప్రదర్శన చేయడంలో విఫలమయ్యారు. జనవరి 23 నుంచి రంజీ ట్రోఫీ రెండో అర్ధభాగం ప్రారంభం కాగా, దానితో పాటు దేశవాళీ క్రికెట్‌లో కూడా ఈ ఆటగాళ్ల ప్రదర్శన కనిపించింది. అయితే, వీళ్ల తొలి ఇన్నింగ్స్ ఆశించిన స్థాయిలో లేదు.

**10 పరుగులు కూడా చేయలేక విఫలం..**

ముంబై తరపున రంజీ ట్రోఫీ మ్యాచ్ ఆడేందుకు రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్ వచ్చారు. రిషబ్ పంత్ ఢిల్లీ జట్టులో సభ్యుడు. కాగా, శుభ్‌మన్ గిల్ పంజాబ్ జట్టుతో రంజీ మ్యాచ్ ఆడుతున్నారు. అయితే, వీరంతా మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో 10 పరుగులు కూడా చేయలేకపోయారు. అంటే వీరంతా రెండంకెల స్కోరును కూడా తాకలేక పెవిలియన్ బాట పట్టారు.

**శుభమన్ గిల్ 4 పరుగులు..**

పంజాబ్ తరపున రంజీ ఆడేందుకు వచ్చిన శుభ్‌మన్ గిల్ ఈ జట్టుకు కెప్టెన్‌గా కూడా వ్యవహరించాడు. కర్ణాటకపై జట్టుకు శుభారంభం అందించాల్సిన బాధ్యత అతనిపై ఉంది. కానీ, అలా చేయడంలో విఫలమయ్యాడు. 10 పరుగులు కూడా రాలేదు. 8 బంతులు ఎదుర్కొన్న అతను 4 పరుగులు మాత్రమే చేయగలిగాడు.

**1 పరుగు కంటే ఎక్కువ స్కోరు చేయలేకపోయిర పంత్..**

రిషబ్ పంత్ పరిస్థితి గిల్ కంటే దారుణంగా ఉంది. ఢిల్లీ తరపున వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్‌గా ఆడిన పంత్ సౌరాష్ట్రపై ఘోరంగా విఫలమయ్యాడు. మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో అతను 10 బంతులు ఎదుర్కొన్నాడు. కానీ ఇందులో 10 పరుగులు చేయలేకపోయాడు. ఎడమచేతి వాటం బ్యాట్స్‌మెన్ పంత్ 1 పరుగు మాత్రమే చేసి పెవిలియన్‌కు చేరుకున్నాడు.

**రోహిత్ - యశస్విల జోడీ విఫలం..**

రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్ కలిసి టెస్టు క్రికెట్‌లో టీమిండియాకు ఓపెనింగ్ ఇచ్చారు. కానీ, ప్రస్తుతం వీరిద్దరూ టెస్టు క్రికెట్‌లో భారత్‌కు పెద్ద భాగస్వామ్యాలు నెలకొల్పడంలో విఫలమయ్యారు. అదే విధంగా జమ్మూకశ్మీర్‌తో జరిగిన రంజీ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో విఫలమయ్యాడు. వీరిద్దరూ కలిసి ముంబైకి కేవలం 6 పరుగుల ఓపెనింగ్ భాగస్వామ్యాన్ని అందించారు. ఏ ఒక్క బ్యాట్స్‌మెన్ కూడా భారీ ఇన్నింగ్స్ ఆడ లేదు. యశస్వి జైస్వాల్ 8 బంతులు ఎదుర్కొని 4 పరుగులు చేశాడు. రోహిత్ శర్మ 19 బంతులు ఎదుర్కొన్నాడు. కానీ, అతను కూడా 10 పరుగుల మార్కును దాటలేకపోయాడు. రోహిత్ కేవలం 3 పరుగులు మాత్రమే చేశాడు.

**శ్రేయాస్ అయ్యర్ కూడా 11 పరుగులకు మించి ముందుకు సాగలే..**

టీమిండియా మరో స్టార్ ఆటగాడు శ్రేయాస్ అయ్యర్ కూడా ముంబై నుంచి ఆడుతున్నాడు. అయితే, తొలి ఇన్నింగ్స్‌లో అతను ప్రత్యేక ప్రదర్శన ఏమీ చేయలేదు. 10 పరుగుల పరిమితిని దాటినందున శ్రేయాస్ మిగతా వారి కంటే భిన్నంగా ఉన్నాడు. 11 పరుగుల వద్ద శ్రేయాస్ అయ్యర్ ఔటయ్యాడు.

## అంపైర్ నిర్ణయంపై నిరసన.. కట్‌చేస్తే.. ఒక మ్యాచ్ నుంచి నిషేధం



రంజీ ట్రోఫీ ఆరో రౌండ్ ప్రారంభమైంది. ఈసారి ఈ టోర్నీలో చాలా మంది స్టార్ ప్లేయర్లు ఆడుతున్నారు. అయితే బరోడాతో మ్యాచ్‌కు ముందు మహారాష్ట్రకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. వారి స్టార్ బ్యాట్స్‌మెన్ అంకిత్ బావ్నే ఈ మ్యాచ్‌లో ఆడలేకపోతున్నాడు. వాస్తవానికి, బావ్నే ఒక మ్యాచ్ నుంచి నిషేధానికి గురయ్యాడు. ఈ మ్యాచ్‌లో అతను పాల్గొనలేకపోవడానికి ఇదే కారణం. అంపైర్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, ఔట్ ఇచ్చినా మైదానం వీడకపోవడంతో అతడిపై నిషేధం విధించారు. ఈ సంఘటన మహారాష్ట్ర జట్టు సర్వీసెస్‌తో ఆడుతున్న ఐదో రౌండ్ మ్యాచ్‌కు సంబంధించినది.

నవంబర్ ప్రారంభంలో సర్వీసెస్‌తో జరిగిన మ్యాచ్‌లో మహారాష్ట్రకు బావ్నే కెప్టెన్‌గా కూడా ఉన్నాడు. ప్రకారం, ఫీల్డర్‌కి క్యాచ్‌కి ముందు బంతి నేలపై పడినప్పటికీ, అతను స్లిప్‌లో క్యాచ్ అవుట్‌గా ప్రకటించబడ్డాడు . ఈ మ్యాచ్ ప్రత్యక్ష ప్రసారం కాదు. అందువల్ల సమీక్ష వ్యవస్థ కూడా అందుబాటులో లేదు. బావ్నే అతను కోరుకున్నప్పటికీ సమీక్ష చేయలేదు. అయితే, మైదానం వీడేందుకు మాత్రం ఇష్టపడలేదు. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా అతను 15 నిమిషాల పాటు తన నిరసనను కొనసాగించాడు. దీని కారణంగా ఆట నిలిచిపోయింది. తర్వాత, మ్యాచ్ రిఫరీ, మహారాష్ట్ర కోచ్ జోక్యంతో, బావ్నే మైదానం విడిచిపెట్టాడు. మ్యాచ్ పునఃప్రారంభించారు. ఆ సమయంలో ఇండియా ఎ తరపున ఆస్ట్రేలియా టూర్‌లో ఆడుతున్న రుతురాజ్ గైక్వాడ్ కూడా తన సోషల్ మీడియాలో రీప్లేలను పంచుకోవడం ద్వారా నిర్ణయానికి వ్యతిరేకంగా నిరసన తెలిపాడు. ఈ మ్యాచ్ తర్వాత సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ, విజయ్ హజారే ట్రోఫీలు నిర్వహించారు. బావ్నే ఈ రెండు టోర్నీల్లోనూ మహారాష్ట్ర తరపున ఆడుతున్నట్లు కనిపించింది. ఇప్పుడు రంజీ ట్రోఫీ తిరిగి వచ్చిన వెంటనే అతనిపై చర్యలు తీసుకున్నారు. బావ్నే నిషేధించడం మహారాష్ట్రకు పెద్ద దెబ్బ. ఎందుకంటే, అతను ఈ సీజన్‌లో తన జట్టు కోసం అత్యధిక పరుగులు చేశాడు. బావ్నే ఈ సీజన్‌లో ఒక సెంచరీ, రెండు అర్ధ సెంచరీలతో కలిపి 361 పరుగులు చేశాడు.

## స్పోర్ట్స్

### 18 ఏళ్ల తర్వాత గురువు రికార్డ్ బ్రేక్ చేసిన శిష్యుడు..

# కోల్‌కత్తాలో అరుదైన సీన్




సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో టీమిండియా 2025ను విజయంతో ప్రారంభించింది. ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో టీమిండియా 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఇంగ్లండ్ ఇచ్చిన 133 పరుగుల సవాలును టీమిండియా 12.5 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి పూర్తి చేసింది. టీమిండియా విజయకేతనం ఎగురవేసింది. ఈ మ్యాచ్‌లో అభిషేక్ 79 పరుగులతో మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. దీంతో పాటు ఈ మ్యాచ్‌లో 250 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్‌తో హాఫ్ సెంచరీ చేసిన అభిషేక్ శర్మ.. టీమిండియా మాజీ ఆటగాడు, అతని మెంటార్ యువరాజ్ సింగ్ రికార్డును సమం చేశాడు.

**యువరాజ్ సింగ్ రికార్డును బద్దలు కొట్టిన అభిషేక్ శర్మ**

ఈ మ్యాచ్‌లో అభిషేక్ శర్మ కేవలం 20 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. 255 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసిన అభిషేక్ 3 ఫోర్లు, 6 సిక్సర్లతో హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. భారత్‌లో భారత ఆటగాడు సాధించిన మూడో వేగవంతమైన అర్ధ సెంచరీ ఇది. ఇది కాకుండా, అభి కేవలం 20 బంతుల్లో తన అర్ధ సెంచరీని పూర్తి చేయడం ద్వారా తన క్రికెట్ గురువు యువరాజ్ సింగ్ రికార్డును కూడా సమం చేశాడు. నిజానికి 2009లో శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో యువరాజ్ సింగ్ 20 బంతుల్లో ఫిఫ్టీ సాధించాడు.




# రూపాయి ఖర్చు లేకుండా ఫ్రీగా థియేటర్‌లో అక్షయ్ కుమార్ సినిమా

బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ నటించిన తాజా చిత్రం స్కై ఫోర్స్' ఈ సినిమాతో వీర్ పహరియా బాలీవుడ్‌లో ఎంట్రీ ఇస్తుండగా.. సందీప్ కెవ్లానీ, అభిషేక్ కపూర్ సంయుక్తంగా దర్శకత్వం వహించారు. ఈ సినిమాను రిపబ్లిక్ డే కానుకగా జనవరి 24న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు మేకర్స్. భారత దేశ మొదటి వైమానిక దాడి ఆధారంగా ఈ సినిమా రూపొందగా.. ఇందులో సారా అలీ ఖాన్, నిమ్రత్ కౌర్ కీలక పాత్రలు పోషించారు. జియో స్టూడియోస్, మడాక్ ఫిల్మ్స్ బ్యానర్‌లపై దినేశ్ విజన్ ఈ సినిమాను నిర్మించాడు. అయితే ఈ సినిమా విడుదలకు ముందే బంపరాఫర్ ప్రకటించింది చిత్రబృందం. ఈ సినిమాకు బుక్ మై షోలో రూ.250 విలువైన కూపన్ కోడ్ ఇవ్వనున్నట్లు ప్రకటించింది. 250 అనే కూపన్ కోడ్‌ని ఎంటర్ చేస్తే ఫ్రీగా సినిమా చూడవచ్చని తెలిపింది. ఈ ఆఫర్ విడుదల రోజైన 24 నుంచి రిపబ్లిక్ డే వరకు కొనసాగుతుందని తెలిపింది. ఈ ఆఫర్‌ను పొందడానికి యూజర్లు మొబైల్ నెంబర్‌తో లేదా ఈమెయిల్‌తో లాగిన్ అవ్వవలసి ఉంటుందని ప్రకటించింది.

# నేను రిటైర్ కావడం సంతోషంగా ఉంది

## ఛావా మూవీ ఈవెంట్‌లో రష్మిక మందన్నా షాకింగ్ కామెంట్స్

బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్ టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం ఛావా లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహిస్తుండగా.. మ్యాడ్‌డాక్ ఫిల్మ్స్ పతాకంపై దినేశ్ విజన్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఈ మూవీ ట్రైలర్‌కు మంచి స్పందన వస్తోంది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో రష్మిక తనకు ఇంత ముఖ్యమైన పాత్ర పోషించే అవకాశం ఇచ్చిన దర్శకనిర్మాతలకు కృతజ్ఞతలు తెలియజేసింది. అంతేకాదు తన పాత్ర ప్రాధాన్యత గురించి తెలియజేస్తూ.. ఫన్నీగా కామెంట్ చేసింది. ఈ అవకాశం ఒక గౌరవంగా భావిస్తున్నా. దక్షిణాది నుండి వచ్చిన ఓ అమ్మాయికి మహారాణిగా యేసుబాయి పాత్ర పోషించే అవకాశం రావడం నా జీవితంలో నేను కోరుకునే అత్యంత గౌరవప్రదమైన.. గొప్ప ప్రత్యేకత కలిగిన విషయం. తర్వాత నేను రిటైర్ కావడం సంతోషంగా ఉందని లక్ష్మణ్ సర్‌కు చెబుతున్నానంది రష్మిక మందన్నా అన్నారు. 'నేను ఏడ్చే వ్యక్తిని కాదు, కానీ ఈ ట్రైలర్ నన్ను ఏడిపించేసింది. విక్కీ కౌశల్ దేవుడిలా కనిపిస్తున్నాడు.. అతను ఛావా.' అంటూ చెప్పుకొచ్చింది రష్మిక మందన్నా. ఇంతకీ రష్మిక మందన్నా కేవలం తన పాత్రనుద్దేశించి మాత్రమే ఇలా మాట్లాడిందా..? లేదంటే నిజంగా రిటైర్‌మెంట్ తీసుకుంటుందా..? అంటూ నెట్టింట తెగ చర్చ నడుస్తోంది. ఛావా ఫిబ్రవరి 14న విడుదలవుతోంది.



# విలన్‌గా వరుణ్ తేజ్?

అగ్ర కథానాయకుడు ప్రభాస్, అర్జున్ రెడ్డి, యానిమల్ చిత్రాల దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా కాంబోలో రాబోతున్న చిత్రం 'స్పిరిట్' దాదాపు రూ. 300 కోట్ల బడ్జెట్‌తో రానున్న ఈ మూవీని టీ సిరీస్, భద్రకాళి పిక్చర్స్ నిర్మించనున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి అప్‌డేట్స్ కోసం ప్రభాస్ అభిమానులంతా కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ చిత్రం ఈ ఏడాది సమ్మర్‌లో సెట్స్ మీదకి వెళ్లనున్నట్లు టాక్ నడుస్తుంది. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీలో విలన్ పాత్రకు సంబంధించి ఒక క్రేజీ అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ చిత్రంలో విలన్ పాత్రలో మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ నటించనున్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే సందీప్ స్క్రిప్ట్ కూడా రెడీ చేశారని, వరుణ్‌కు తన క్యారెక్టర్ గురించి వివరించారని అంటున్నారు. కాగా దీనిపై చిత్రబృందం అధికారిక ప్రకటన ఇవ్వవలసి ఉంది. మరోవైపు ఈ సినిమాలో ప్రభాస్ మూడు కొత్త లుక్స్‌లో కనిపించనున్నట్లు తెలుస్తుంది. అర్జున్ రెడ్డి, యానిమల్ సినిమా తరహాలో 'స్పిరిట్'లో కూడా ప్రభాస్‌ను డిఫరెంట్‌గా చూపించబోతున్నట్లు సమాచారం. ఆరునెలల్లోనే ఈ సినిమా షూటింగ్‌ను కంప్లీట్ చేయబోతున్నట్లు సమాచారం.





# సల్మాన్‌ఖాన్‌తో పోటీకి సై అంటున్న విక్రమ్

**వీర ధీర సూరన్, సికిందర్ క్రేజీ ఫైట్ ఎలా ఉండబోతుందో మరి!**

కోలీవుడ్ స్టార్ యాక్టర్ చియాన్ విక్రమ్ కాంపౌండ్ నుంచి వస్తున్న ప్రాజెక్టుల్లో ఒకటి వీర ధీర సూరన్ చిత్త (చిన్నా) ఫేం ఎస్‌యూ అరుణ్ కుమార్ దర్శకత్వంలో ఛియాన్ 62 ప్రాజెక్టుగా తెరకెక్కుతోంది. అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న విడుదల అప్‌డేట్ రానే వచ్చింది. ఫైనల్‌గా బాలీవుడ్ స్టార్ యాక్టర్ సల్మాన్ ఖాన్‌తో పోటీ పడేందుకు రెడీ అయ్యాడు విక్రమ్. మన కాళి మార్చి 27న మిమ్మల్ని థియేటర్లలో కలిసేందుకు వస్తున్నాడు. డేట్‌ను గుర్తు పెట్టుకోండి. చియాన్ ఎపిక్ యాక్షన్ థ్రిల్లర్ చూసేందుకు రెడీగా ఉండండి.. అంటూ మేకర్స్ కొత్త పోస్టర్ విడుదల చేశారు. ఏఆర్ మురుగదాస్ డైరెక్షన్‌లో సల్లూభాయ్ టైటిల్ రోల్ పోషిస్తున్న సికిందర్ మార్చి 28న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మరి విక్రమ్, సల్మాన్ ఖాన్ సినిమాల మధ్య బాక్సాఫీస్ పోరు ఎలా ఉండబోతుందన్నది ఆసక్తికరంగా మారింది. మోహన్ లాల్ లూసిఫర్ 2, మ్యాడ్ 2, నితిన్ రాబిన్ హుడ్ కూడా మార్చిలోనే రాబోతున్నాయి. ఈ నేపథ్యంలో బాక్సాఫీస్ వద్ద ఆయా సినిమాలకు ఎలాంటి రెస్పాన్స్ ఉండబోతుందనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది. వీర ధీర సూరన్‌లో కోలీవుడ్ భామ దుషారా విజయన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ ఎస్‌జే సూర్య, పాపులర్ మలయాళ నటుడు సూరజ్ వెంజరమూడు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com